30-04-2024
మంగళవారం
ఖమ్మం

సంపుటి 07, సంచిక: 149
పేజీలు: 8+8
వెల రూ. 5.00

Published from:
**Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar**

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★






# లోక్‌సభ బరిలో 525 మంది

### రాష్ట్రంలో ముగిసిన నామినేషన్‌ల ఉపసంహరణ

### అత్యధికంగా సికింద్రాబాద్‌లో 45 మంది

### అత్యల్పంగా ఆదిలాబాద్‌లో 12 మంది అభ్యర్థులు

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల నామినేషన్‌ల ఉపసంహరణకు తుది గడువు ముగిసింది. మొత్తం 17 నియోజకవర్గాల్లో 525 మంది బరిలో నిలిచారు. సోమవారం చివరిరోజు వందమంది అభ్యర్థులు తమ నామినేషన్‌లను ఉపసంహరించుకున్నారు. వీరిలో అత్యధికంగా మల్కాజిగిరి స్థానం నుంచి 15 మంది ఉపసంహరించుకోగా, అత్యల్పంగా ఆదిలాబాద్, సికింద్రాబాద్ నుంచి ఒక్కరు చొప్పున ఎన్నికల బరి నుంచి తప్పుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా వంద మంది నామినేషన్‌లు తరువాయి 2లో



# రాజ్యాంగానికి అత్యంత ప్రమాదకారి మోదీ

### దేశాన్ని కాపాడుకునేందుకు కాంగ్రెస్‌కు మద్దతు

### సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ

### బిజెపికి ఓటు వేస్తే ఆత్మహత్యా సదృశ్యమే : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి

రాజ్యాంగానికి అత్యంత ప్రమాదకారి ప్రధాని మోదీ అని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ విమర్శించారు. వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోరుతూ సోమవారం హంటర్ రోడ్‌లోని డి. కన్వెన్షన్ హాల్‌లో సిపిఐ ముఖ్య కార్యకర్తలు, నాయకుల సమావేశం జరిగింది. సుమారు రెండు వేల మందికి పైగా పాల్గొన్న ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ మాట్లాడుతూ ఇడి, సిబిఐ, ఐటి, జ్యుడిషియల్ లాంటి వ్యవస్థలను తన గుప్పిట్లో పెట్టుకుని తన మాట వినని ప్రతిపక్ష పార్టీల నాయకులను మోదీ జైలుకు పంపిస్తున్నాడని అన్నారు. మరోవైపు మోదీ అధికరంలోకి వచ్చాక ఆర్థిక నేరగాళ్లు పెరిగిపోయారని, 2014 నుండి పదేళ్ల కాలంలో 29 మంది ఆర్థిక నేరగాళ్లు రూ.పది లక్షల కోట్లు బ్యాంకులకు ఎగ్గొట్టారని అన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను మోదీ హోల్ సేల్‌గా తరువాయి 2లో

### అమిత్‌షా మార్ఫింగ్ వీడియో

# కాంగ్రెస్ నేతలకు నోటీసులు



### రేవంత్‌రెడ్డితో సహా పలువురు కాంగ్రెస్ నాయకులకు ఢిల్లీ పోలీసులు తాఖీదులు

### భయపడేదేలేదు : ముఖ్యమంత్రి

ప్రజాపక్షం/హైదరాబాద్

కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా వీడియోను మార్ఫింగ్ చేశారంటూ టిపిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులకు ఢిల్లీ పోలీసులు నోటీసులను జారీ చేశారు. విచారణ నిమిత్తం మే 1న ఉదయం 10:30 గంటలలకు ఢిల్లీలోని ఐఎఫ్‌ఎస్‌ఒ ఆఫీస్, ద్వారకా సెక్టర్‌లోని ఢిల్లీ పోలీసుల స్పెషల్‌సెల్ ఎదుట హాజరుకావాలని ఆ నోటీసుల్లో తెలిపారు. ఈ మేరకు ఢిల్లీ పోలీసులు హైదరాబాద్‌లోని గాంధీభవన్‌కు వచ్చి, టిపిసిసి అధికార ప్రతినిధి అస్లాం తస్మీన్, తరువాయి 2లో



## రిజర్వేషన్ల రద్దుపై అమిత్ షా నకిలీ వీడియో..

### ఢిల్లీలో కేసు నమోదు

**న్యూఢిల్లీ :** కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేరిట వైరలవుతున్న కొన్ని నకిలీ వీడియోలపై ఢిల్లీ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ (ఎంహెచ్‌ఎ) ఫిర్యాదు మేరకు ఎఫ్‌ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కేసు విషయంలో త్వరలో దేశవ్యాప్తంగా అరెస్టులు ఉండే అవకాశం ఉందని పోలీసు వర్గాలు వెల్లడించాయి. సదరు వీడియోలను షేర్ చేసిన వారిని అదుపులోకి తీసుకోవచ్చని తెలిపాయి. ఎడిట్ చేసి తరువాయి 2లో

# ఎన్నికలు వచ్చినప్పుడల్లా దర్యాప్తు ఏజెన్సీలతో దాడులు

### బిజెపికి వ్యతిరేకంగా పోరాటం చేస్తే నోటీసులు

### కర్నాటకకు మోదీ ఇచ్చింది ఖాళీ చెంబు

### సిఎం రేవంత్‌రెడ్డి



ప్రజాపక్షం/హైదరాబాద్

ఎన్నికలు వచ్చినప్పుడల్లా మోదీ ప్రభుత్వం ఈడి, సిబిఐ, ఐటి అధికారులను పంపిస్తున్నారని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. బిజెపిపైన పోరాటం చేసే వారికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నోటీసులు జారీ చేస్తారని,సోషల్ మీడియాలో బిజెపిని ప్రశ్నించినందుకు తనతో(సిఎం) పాటు కాంగ్రెస్ ఇతర నేతలకు ఢిల్లీ పోలీసులు నోటీసులు జారీ చేశారన్నారు. ప్రధాని మోదీ కర్నాటకు ఇచ్చింది ఏమీ లేదని, కేవలం ఖాళీ చెంబు మాత్రమేనని విమర్శించారు. కర్నాటకలోని గుర్మిట్కల్,సేడంలో సోమవారం వేర్వేరుగా జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గేతో పాటు రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు వస్తే కనీసం బెంగుళూరుకు నీళ్లు కూడా ఇవ్వలేదని,ప్రజలను నమ్మించి మోసం చేసిన మోదీని ఓడించాల్సిన అవసరం ఉన్నదని పిలుపునిచ్చారు. ఇక్కడి నుంచి తొమ్మిదిసార్లు ఎంఎల్ఎగా, రెండు సార్లు ఎంపిగా మల్లిఖార్జున్ ఖర్గే కొనసాగుతున్నారని, ఆయనను మొదటి సారి 1972లో ఎన్నుకున్నారని,ప్రస్తుతం ఖర్గే ఎఐసిసి అధ్యక్షునిగా దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. గుర్మిట్కల్ ప్రజల ఆశీర్వాదం వల్లనే ఖర్గే ఈ స్థాయికి చేరుకున్నారన్నారు. ప్రజల స్ఫూర్తితో కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని, కర్నాటక ప్రభుత్వం ఐదు గ్యారంటీలను అమలు చేసిందని, తెలంగాణ రాష్ట్రంలోనూ ఆరు గ్యారంటీలలో ఐదు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేసుకున్నామని వివరించారు. పదేళ్లలో ప్రధాని మోదీ ప్రజలకిచ్చిన హామీలలో ఏ ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు. నల్లధనాన్ని తెచ్చి ప్రజల ఖాతాల్లో వేస్తామని మోదీ మోసం చేశారని, 40 కోట్ల బ్యాంక్ ఖాతాలను తరువాయి 2లో



దాడి దృశ్యం

# కఠిన చర్యలు తీసుకోవాలి

### 'సమూహ' సదస్సుపై దాడికి అరసం ఖండన

ప్రజాపక్షం / హైదరాబాద్

వరంగల్‌లో లౌకిక రచయితల ఫోరమ్(సమూహ)రాష్ట్ర సదస్సుపై దాడి చేసి బ్యానర్లు చింపివేసి రచయితలను దుర్భాషలాడుతూ భౌతిక దాడికి దిగిన మతోన్మాద ఎబివిపి చర్యలను అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘం(అరసం) జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీ నారాయణ, జాతీయ కార్యదర్శి వేల్పుల నారాయణ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.రాష్ట్ర ప్రభుత్వం వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దేశంలో మతోన్మాద ఫాసిస్టు శక్తులు మతాల పేరిట లౌకిక వ్యవస్థను, ప్రజాస్వామ్య భావస్వేచ్ఛను కాలరాస్తూ కలిసిబతికే మనుషుల మధ్య చీలికలు తీసుకువస్తున్నాయని, వీటిని ప్రజలందరూ తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మరో వైపు ప్రజాస్వామ్య లౌకిక విలువలకోసం కృషిచేస్తున్న రచయితలపై పరోక్ష, ప్రత్యక్ష బెదిరింపులకు,దాడులకు పాల్పడుతూ కేసులు కూడా పెడుతూ ప్రశ్నించే గొంతుకలను తరువాయి 2లో

# బిజెపికి ఓటేయకుండా గోదాట్లో కలిపేద్దాం

### రాష్ట్రంలో సమస్యల పరిష్కారానికి సహకరించని కాంగ్రెస్, బిజెపి

### ఖమ్మం సభలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్

ప్రజాపక్షం/ఖమ్మం



బిజెపికి ఓటేస్తే గోదావరి జలాలను ఇతర రాష్ట్రాలకు తరలించే ప్రమాదం ఉందని అందుకే బిజెపికి ఓటేయకుండా గోదాట్లో కలపాలని మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధ్యక్షులు కె. చంద్రశేఖర్‌రావు పిలుపునిచ్చారు. బిజెపికి చెందిన మంత్రి ఉన్నా రాష్ట్రానికి ఉపయోగం లేదని, ఇప్పటికే దేశాన్ని బిజెపి ఆగం చేసిందని ఆయన తెలిపారు. ఇచ్చంపల్లి నుంచి నీటిని తీసుకెళ్తామని మోడీ అంటుంటే కాంగ్రెస్ మౌనం వహిస్తుందని ఆయన ఆరోపించారు. బిజెపి 400 స్థానాలంటూ బాకా ఊదుతుందని కానీ 200లకు మించి రావని సంకీర్ణం తప్పదన్నారు. సోమవారం ఖమ్మం నగరంలోని జెడ్పి సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభలో కేసిఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి రాష్ట్రంలోని సమస్యల పరిష్కారానికి ఏమాత్రం సహకరించ లేదన్నారు. ఖమ్మంజిల్లాలోని భూములకు నీరు అందించేందుకు 75 ఏళ్లలో కాంగ్రెస్ ఏమి చేయలేదని కానీ బిఆర్ఎస్ పాలనలో 37 టిఎంసిలతో సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను సాగునీరుగా అందించాలని ప్రాజెక్టు ప్రారంభించామన్నారు. అలవి కాని హామీలతో చేతకాని, చేవలేని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఇచ్చిన ఏ హామీని నెరవేర్చే పరిస్థితిలో లేదన్నారు. బిఆర్ఎస్ పాలనలో వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేశామని కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. బిఆర్ఎస్ పాలనలో వరి కోతలు ఉంటే ఇప్పుడు కరెంటు కోతలు ఉన్నాయని కెసిఆర్ ఎద్దేవా చేశారు. ఎన్‌టి రామారావు రాక ముందు కాంగ్రెస్ పాలన ప్రజలను ఇబ్బందులు పెట్టిందని కానీ ఎన్‌టిఆర్ సంక్షేమం ఒక చరిత్ర అని అది మరువలేనిదని కెసిఆర్ తెలిపారు. పక్క గృహాలు, జనతా వస్త్రాలు, శిస్తు రద్దు, పింఛన్ అన్నింటికి మించి కిలో రెండు రూపాయల బియ్యం పంపిణీని ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరా చేసి రైతు బంధు, రైతు బీమా, కళ్యాణలక్ష్మి ద్వారా లక్ష రూపాయల నగదు ఇచ్చిన ఘనత తరువాయి 2లో



# నేడు టెన్త్ ఫలితాలు

ప్రజాపక్షం/హైదరాబాద్

పదో తరగతి ఫలితాలు మంగళవారం ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నట్టు విద్యాశాఖ వెల్లడించింది. పరీక్ష ఫలితాలను https://results.cgg.gov.in వెబ్‌సైట్‌లో క్లిక్ చేసి తెలుసుకోవచ్చు. పదో తరగతి పరీక్షలు మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,8,385 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. ఇందులో బాలురు 2,57,952 మంది, బాలికలు 2,50, 433 మంది ఉన్నారు. ఏప్రిల్ 20లోపు మూల్యాంకనం పూర్తి చేశారు.

# గాడి తప్పుతున్న యువత

### మత్తు పదార్థాలకు యువత బానిస

### ఆందోళనలో దేశ భవిష్యత్తు

ప్రజాపక్షం/ఖమ్మం



దేశ జనాభాలో సగ భాగానికి పైగా ఉన్న యువత గాడి తప్పుతున్నదన్న ఆందోళన జనం మదిలో మెదులుతున్నది. యువత ప్రయాణం వారి ఉజ్వల భవిష్యత్ లక్ష్యం దిశగా సాగక పోగా అపసవ్య దిశలో సాగుతున్న ప్రయాణం యువతనే కాదు దేశాన్ని ప్రమాదంలో నెట్టే అవకాశం ఉందన్న ఆందోళన ప్రజలలో వ్యక్తమౌతున్నది. ఇందుకు పాలకుల వైఖరి ఒక కారణమైతే సమాజంలో వస్తున్న మార్పులు మరోక కారణం. ఒక అధ్యయనం ప్రకారం ఇప్పటి యువతలో కుల వ్యవస్థ పెరగడంతో పాటు మత్తు పదార్థాల వాడకం కూడా గణనీయంగా పెరిగింది. మత్తు పదార్థాలకు బానిసలుగా మారిన వారిలో 40 సంవత్సరాలకు లోబడిన యువతే ఎక్కువగా ఉంది. ఇందులో చదువుకున్నవారు, చదువులేని వారు అనే బేధం లేదు. అన్ని రంగాల్లో ఉన్న యువతలో శ్రమించాలన్న పట్టుదల వదిలి ఊహా జనిత ప్రపంచంలో పయనిస్తున్నారు. చదువుకు తగిన ఉపాధి కల్పించడంలో పాలకవర్గాలు విఫలమౌతుండడంతో కష్టపడి పనిచేయాలనే ఆలోచన యువతలో లోపించడం కూడా ఈ దుస్థితికి కారణమవుతున్నది. అన్నింటికి మించి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో సుమారు 70 కోట్ల మందికిపైగా యువతలో రాజకీయాల పట్ల చులకన భావం ఏర్పడుతుంది. రాజకీయ నాయకుల పట్ల ఆరాధన భావన స్థానంలోనే హేయ భావం కలగడానికి రాజకీయ నాయకులే కారణమైనా రాజకీయాల పట్ల ఆసక్తి లేకపోవడం భవిష్యత్తులో ప్రజాస్వామ్య మనుగడకే ఇబ్బందులు ఏర్పడవచ్చు. ఒక రాజకీయ పార్టీ పక్షాన పనిచేసే యువత మిగతా సమయాల్లో కానీ, ఎన్నికల సమయంలో తప్ప మరెప్పుడూ కనిపించడంలేదు. ఎవరైతేనే పిలిస్తే ప్రచారానికి పోదాం... ఇస్తే పుచ్చుకుందాం అనే ధోరణి పెరిగిపోతున్నది. రాజకీయ పార్టీలు ఏమి చెబుతున్నాయి. వాటి వల్ల దేశానికి లేదా యువతకు వచ్చే తరువాయి 2లో

# లైంగిక కుంభకోణంపై మోదీ మౌనమెందుకు?

### దేవేగౌడ మనవడి ఘటనపై ప్రధానిని నిలదీసిన ప్రియాంకగాంధీ



**న్యూఢిల్లీ :** జనతాదళ్ (ఎస్) అధినేత హెచ్.డి.దేవేగౌడ మనవడు ప్రజ్వల్ రేవణ్ణ లైంగిక కుంభకోణంలో ఇరుక్కుపోయిన ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ మౌనంగానే ఉంటారా? అని బిజెపిని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ప్రశించారు. ఈ కుంభకోణంపై బిజెపి కర్నాటక రాష్ట్ర అధ్యక్షుడికి అదే పార్టీ నాయకుడు ఒకరు లేఖ రాసినప్పటికీ కూడా ఎందుకు జెడి(ఎస్)తో పొత్తు పెట్టుకున్నారని ప్రశ్నించారు. మహిళలకు సంబంధించి ఎప్పుడు నేరాలు జరిగినా, ప్రధాని, ఆయన ప్రభుత్వం, బిజెపి, దాని యంత్రాంగం నేరారోపణలు ఎదుర్కొంటున్న వారినే రక్షిస్తుందని ఆరోపించారు. మాజీ ప్రధాని దేవేగౌడ మనవడు , హస్సన్ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణపై లైంగిక వేధింపులు, మహిళలను వెంటాడిన ఆరోపణలపై కేసు నమోదైంది. దేవేగౌడ తరువాయి 8లో

# స్త్రీలపై దాడులను నేషనల్ ఎమర్జెన్సీగా ప్రకటించాలి

## ఆస్ట్రేలియాలో వేలాదిమంది ప్రదర్శనలు




**సిడ్నీ :** ఆస్ట్రేలియాలో దేశవ్యాప్తంగా వేలాదిమంది మహిళలు ప్రతిచోటా నిరసన ప్రదర్శనలు జరిపారు. స్త్రీలపై దాడులు, హింస అరికట్టేందుకు కఠిన చట్టాలు తీసుకురావాలని మహిళలు దేశవ్యాప్తంగా డిమాండ్ చేశారు. స్త్రీలపై జరుగుతున్న దాడులను ''నేషనల్ ఎమర్జెన్సీ''గా ప్రకటించాలని వారు నినాదాలు చేశారు. స్త్రీలపై హింస అడ్డుకునేందుకు కఠిన చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. స్త్రీలపై ఇటీవలికాలంలో దాడులు అనూహ్యంగా పెరిగిపోయాయి. ఈ ఏడాది నాలుగు నెలల్లో సగటున దేశంలో ప్రతి నాలుగు రోజులకూ ఒక మహిళపై దాడి చేసి హతమారుస్తూ ఉండటంతో మహిళల్లో ఆగ్రహం పెల్లుబికింది. దేశవ్యాప్తంగా అడిలైడ్,బ్రిస్‌బేన్, మెల్‌బోర్న్, గోల్డ్ కోస్, న్యూ క్యాజిల్ సహా అనేకచోట్ల ప్రదర్శనలు జరిగాయి. గడచిన శనివారం అడిలైడ్‌లో పార్లమెంటు భవనం ఎదుట నిరసన ప్రదర్శన జరిపారు. ఇటీవల సిడ్నీ షాపింగ్ మాల్‌లో ఒక వ్యక్తి ఆరుగురిని కత్తితో పొడిచి చంపాడు. వీరిలో ఐదుగురు మహిళలే. పోలీస్ కమీషనర్ కథనం ప్రకారం నిందితుడు కేవలం మహిళలనే లక్ష్యంగా చేసుకున్నాడు. కానీ 2021లో కూడా ఆస్ట్రేలియాలో మహిళలు నిరసన ప్రదర్శనలు జరిపారు. పార్లమెంటులోపలా వెలుపల సమాజంలో కూడా మహిళలపై అసభ్యంగా ప్రవర్తించారని ఆనాడు అనేక ఆరోపణలు వచ్చాయి. పనిగట్టుకుని మహిళపై మాత్రమే విచ్చలవిడిగా హింస, దాడులు పెరిగిపోవడం, వారికి ఎక్కడా కూడా భద్రత లేకపోవడంతో మహిళలు సామూహికంగా వీధుల్లోకి వచ్చారు. ఆస్ట్రేలియా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలూ మహిళల నిరసనలు, డిమాండ్లతో మారుమోగిపోయింది. ఈ నిరసన ప్రదర్శనలకు న్యాయకత్వం వహించిన నాయకురాలు మార్టినీ ఫెర్రారీ మాట్లాడుతూ, హింసకు, దాడులకు గురైన మహిళలు తిరిగి కోలుకుని గర్వంగా బ్రతికేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు ఉండాలనీ, వారు తమ బాధలనుండి కోలుకుని తలెత్తుకుని బ్రతకగలగాలనీ, తమ అనుభవాలను జాగ్రత్తలుగా ఇతరులకు పంచాలనీ అన్నారు. ఈ సందర్భంగా దేశ రాజధాని కాన్‌బెర్రాలో వేలాదిమంది మహిళలు జరిపిన ప్రదర్శనను ఉద్దేశించి ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోనీ అల్బెనీస్ అనివార్యంగా నోరుతెరిచి వ్యాఖ్యానం చేశారు. ఎహిళలపై హింస, దాడులను ఒక జాతీయ సంక్షోభంగా ఆయన అభివర్ణించారు. తమ ప్రభుత్వం చేయగలిగినదంతా చేస్తోందన్నారు ''దేశంలో సంస్కృతిని మార్చవలసిన అవసరం ఉంది, న్యాయపరమైన విధానాలను, వైఖరులను మార్చవలసిన అవసరం ఉంది, మనుషుల సాటి మనుషులు అనుసరించే వైఖరుల్లో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉంది, అంతకు సమానంగా ప్రభుత్వాలు కూడా అనుసరిస్తు న్న విధానాలలో మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉంది, ఇంకా ఇంకా చెప్పాలంటే ఇది ఆడవాళ్ళకు సంబంధించిన విషయం కాదు, మగవాళ్ళకు సంబంధించిన విషయం, మగవారిలో మార్పు రావాలి'' అని ఆంథోనీ అల్బెనీస్ అన్నారు.



# హమాస్‌కు 40 రోజులు యుద్ధ విరమణ ఆఫర్

## డేవిడ్ కామెరూన్ వెల్లడి

## రఫాలో 27 మంది మృతి

**రియాద్ :** ఒకవైపు పాలస్తినా రఫా ప్రాంతంలో ఉద్ధృతంగా దాడులు, మానవ హననం జరుగుతుంటే మరోవైపు అగ్రదేశాల చొరవతో ఇజ్రాయిల్–హమాస్ ప్రతినిధులమధ్య కైరోలో యుద్ధ విరమణకు శాంతి ప్రతిపాదనలపై చర్చలు జోరుగా జరుగుతున్నాయి. ఈ దశలో హమాస్‌కు 40 రోజులపాటు యుద్ధ విమరణకు భారీ ప్రతిపాదన జరిగిందని రియాద్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమావేశం సందర్భంగా బ్రిటన్ విదేశాంగమంత్రి డేవిడ్ కామెరూన్ సోమవారం చెప్పారు. ఈజిప్ట్, అమెరికా, ఖతార్ దేశాలు కొద్ది నెలలుగా హమాస్, ఇజ్రాయిల్ మధ్య సంధి చేసేందుకు ప్రయత్నంచేస్తున్నాయి. బందీలను విడుదల చేసినందుకు ప్రతిగా, ఇజ్రాయిల్ కూడా ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో బందీగాఉన్న వేలాదిమంది పాలస్తీనియన్లను విడుదల చేసేందుకు సుముఖత వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ఈ ఒప్పందం కుదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇజ్రాయిల్ జైళ్ళలో 8,495 మంది పాస్తీనియన్లు మగ్గిపోతున్నారు. గత అక్టోబరు నుండి ఇప్పటివరకూ ఇజ్రాయిల్ దాడుల్లో 34,488 మంది పాలస్తీనీయన్లు మరణించగా,వీరిలో 14,779 మంది పిల్లలుఉన్నారు. 77,575 మంది గాయపడ్డారు. 142 మంది జర్నస్టులు మరణించారు. 180 మంది ఐక్యరాజ్యసమితి సిబ్బంది మరణించారు. వందలాదిమంది ఆరోగ్య కార్యకర్తలు మరణించారు. 260 మంది ఇజ్రాయిల్ సైనికులు కూడదా మరణించారు. కాగా సోమవారంనాడు రఫాలో, గాజాసిలో జరిగిన దాడుల్లో 27 మంది మరణించారు వీరిలో పిల్లలు, మహిళలు






ఎక్కువమంది ఉన్నారు. మృతదేహాలను రఫాలోని నజ్జార్ ఆసుపత్రిలో సోమవారం బంధువులకు అప్పగించారు. దీంతో ఆ ప్రాంతం రోదనలతో నిండిపోయింది. సోమవారం జరిగిన దాడుల్లో అనేకమంది గాయపడ్డారు.

### అమెరికా యూనివర్సిటీల్లో 900 మంది అరెస్టు

అమెరికా విశ్వవిద్యాలయాల్లో పాలస్తీనాకు అనుకూలంగా విద్యార్థుల ప్రదర్శనలు ఉద్ధృతరూపం దాల్చాయి. ఇప్పటివరకూ 900 మంది విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు. విద్యార్థులు సంయమనం పాటించాలని వైట్ హౌస్ అధికారులు విజ్ఞప్తి చేశారు. మరోవైపు విద్యార్థులుపలు విశ్వవిద్యాలయాలలో టెంట్లు వేసుకుని నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. పాలస్తినా, ఇజ్రాయిల్ అనుకూల విద్యార్థి గ్రూపుల మధ్య సోమవారం జార్జి వాషింగ్టన్ యూనివర్సిలో ఘర్షణలు జరిగాయి. నార్త్ కరోలినాలోని ఛాపెల్ హిల్ యూనివర్సిటీలో విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. పాలస్తినాకు సంఘీభావం ప్రకటించారు. యుద్ధం విరమించాలని ఇజ్రాయిల్‌ను కోరారు. విద్యార్థులను సస్పెండ్ చేస్తామని జార్జి వాషింగ్టన్ యూనివర్సిటీ అధికారులు మరోవైపు హెచ్చరిక చేశారు. మిస్సోరిలోకూడా అరెస్టులు జరిగాయి.

# గాజా పునర్నిర్మాణానికి 14 ఏళ్ళు పడుతుంది

## ఐక్యరాజ్యసమితి వెల్లడి

**న్యూయార్క్ :** ఇజ్రాయిల్ దాడులవల్ల ధ్వంసమైపోయిన గాజా ప్రాంతా న్ని తిరిగి ఓ కొలిక్కి తీసుకురావడానికి 14 సంవత్సరాలు పడుతుందని ఐక్యరాజ్యసమితి స్పష్టం చేసింది. గాజాలో 3.80 లక్షలకు పైగా ఇళ్ళు ధ్వంసమయ్యాయి. ఇరవైలక్షలమంది ఇళ్ళు కోల్పోయారు. గాజా అంతా ఇప్పుడు శిథిలాల దిబ్బగా మారింది. దీన్ని శుభ్రం చేసి పేలని బాంబులను అన్నింటినీ తొలగించి మానవ ఆవాసాలకు వీలుగా ఈ ప్రాంతాన్ని సిద్ధం చేయడానికి కనీసం 14ఏళ్ళు పడుతుందని ఐక్యరాజ్యసమితి నివేదిక అంచనా వేసింది. ఇదిలా ఉండగా, మరోవైపు అమెరికా విదేశాంగమంత్రి ఆంటోనీ బ్లింకెన్ చైనా పర్యటన తర్వాత పశ్చిమ ఆసియాలో పర్యటిస్తున్నారు. గాజా పునర్నిర్మాణ విషయంలో ఫండింగ్ సేకరణపై చర్చించేందుకు బ్లింకెన్ ప్రస్తుతం సౌదీ అరేబియాలో ఉన్నారు తర్వాత ఆయన ఇజ్రాయిల్, జోర్డాన్‌లలో పర్యటిస్తారు. ఆయన ప్రధానంగా హమాస్, ఇజ్రాయిల్ ప్రతినిధులమధ్య శాంతి చర్చలకు ప్రయత్నాలు చేస్తున్నట్లు అధికార వర్గాల సమాచారం.

### రఫాకు ఎక్కువ నష్టం కలిగించొద్దు... నేతన్యాహూకు బైడెన్ సూచన

అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఇజ్రాయిల్ ప్రధానమంత్రి నేతన్యాహూ ఇద్దరూ సోమవారం ఫోన్ సంభాషణ చేశారు. గాజాలో పాలస్తినా ప్రజలకు ఎక్కువ హాని తలపెట్టవదని, మానవ నష్టం తక్కువగా ఉండేట్లు చూడాలని బైడెన్ కోరారు. వారిద్దరూ గాజాలో శాంతి సాధన, యుద్ధ విరమణపై చర్చించిట్లు వైట్‌హౌస్ వర్గాలు తెలిపాయి. రఫాలో శాంతి సాధనతోపాటు బందీల విషయాన్ని కూడా బైడెన్ చర్చించారు. హమాస్‌కు రఫా చిట్ట చివరి ఆత్మరక్షణ కేంద్రం ఐనందువల్ల ఆ ప్రాంతాన్ని నాశనం చేస్తామని నేతన్యాహూ శపథం చేశారు. ఐతే నష్టం తక్కువగా ఉండాలని బైడెన్ కోరారు. మరింత మానవ సహాయానికి సహకరించాలని బైడెన్ కోరారు. ఇరాన్ దాడులనుండి గట్టి రక్షణ సమకూర్చుకోవాలని కూడా నేతన్యాహూకు బైడెన్ సూచన చేశారు.

# నేతన్యాహూకు అంతర్జాతీయ కోర్టు అరెస్టు వారెంట్?

**టెల్అవీవ్ :** పశ్చిమ ఆసియాను పూర్తిగా యుద్ధంలోకి నెట్టేందుకు ప్రయత్నిస్తున్న ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజిమన్ నేతన్యాహూ సహా ఆ దేశ అగ్రనాయకత్వానికి ద హేగ్‌లో ఉన్న అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసిసి) అరెస్టు వారెంట్లు జారీ చేసే అవకాశం ఉందా? ఇజ్రాయిల్ రాజధానిలోని ఉన్నతస్థాయి అధికారులు చెబుతున్న సమాచారం అలాగే ఉంది. హమాస్ అగ్ర నాయకత్వానికి కూడా అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు అరెస్టు వారెస్టు జారీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు వారి సమాచారం. ఈ భయాలు టెల్‌అవీవ్‌లోని ఉన్నతస్థాయి అధికార వర్గాల్లో వ్యాపించడంతో అందుకు అనుగుణంగా వారు చర్యలు తీసుకుంటున్నారు. న్యూయార్క్ టైమ్స్‌కు ఇజ్రాయిల్ ఉన్నతస్థాయి అధికారులు ఐదుగురు ఇచ్చిన ఇంటర్వ్యూలో నేతన్యాహూ సారథ్యంలోని అగ్రనయకత్వం సహా హమాస్ నాయకత్వం కోసం కూడా ఈ వారెంట్లు ఎదురుచూస్తు ఉండవచ్చునని వారు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఐతే ఈ సమాచారం ఎలా వచ్చిందన్న విషయం వారు వెల్లడించలేదు. గత ఏడాది అక్టోబరు 7వ తేదీ నుండి పాలస్తానా ప్రజలకు మానవతా సహాయం అందించకుండా ఇజ్రాయిల్ అడ్డం పడుతున్నదనే ప్రధాన కారణంతోపాటు సహాయ బృందాల






పైన, వారి వాహనాలపైన దాడులు, వారి మరణాలు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు వారెంట్ల జారీకి ఎదురుచూసేట్టు చేస్తునానయన్నది సమాచారం. ఈ నేపథ్యంలో గాజా ప్రజలకు సత్వరం మానవతా సహాయాన్ని యుద్ధప్రాతిపదికపై సరఫరాచేసేందుకు వీలుగా గాజా తీరంలో ఒక తాత్కాలిక జెట్టీన అమెరికా పెంటగాన్ వర్గాల చొరవతో శరవేగంగా పూర్తవుతున్నది. మే నెల మొదటివారంనాటికే ఈ తాత్కాలిక జెట్టీని సిద్ధం చేసి రోజుకు లక్ష భోజనాలు సరఫరాచేసే విధంగాచర్యలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మరోవైపు వరల్డ్ కిచెన్ సెంటర్ కూడా గాజాలో ప్రజలకు ఆహార సరఫరా సహాయం అందించేందుకు తన కార్యకలాపాలను పునఃప్రారంభించింది.

### ఐసిసికి ఆ అవకాశం ఇవ్వను ఎక్స్‌లో నేతన్యాహూ పోస్టింగ్

తాను అధికారంలో ఉండగా ఎట్టి పరిస్థితుల్లోనూ ఇజ్రాయిల్ రక్షణకు నష్టం జరగనివ్వననీ, అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు నుండి ఎలాంటి సమస్యలూ రాబోవనీ, అలాంటి అవకాశం ఐసిసికి ఇవ్వబోననీ ఇజ్రాయిల్ ప్రధానమంత్రి నేతన్యాహూ ఎక్స్ వేదికగా పోస్టింగ్ పెట్టారు. ''దేశానికి ఉన్న వారసత్వ ఆత్మరక్షణ హక్కును హీనంగా చూసేందుకు ఐసిసి చేసే ఎలాంటి ప్రయత్నాలనైనా నా నాయకత్వంలో ఇజ్రాయిల్ సమ్మతించదు,పశ్చిమ ఆసియాలో ఏకైక ప్రజాస్వామ్య దేశం, ఏకైన యూదు దేశం ఇజ్రాయిల్, దేశ అధికారులను ,సైన్యాన్ని అడ్డుకునే ప్రయత్నాలకు తలవంచం, ఉగ్రవాదులు చేసే సామూహిక ఊచకోతపై గెలిచేవరకూ యుద్ధం కొనసాగిస్తాం, ఇజ్రాయిల్ వల్ల ఐసిసికి ఎలాంటి నష్టం వాటిల్లదు'' అని నేతన్యాహూ ఎక్స్ వేదికపై తీవ్రంగా స్పందించారు.

# ఆసియా అంతటా వడగాలులు

## 13 మంది మృతి



**థాయ్:** ఆసియా అంతటా వడగాలులు ఉద్ధృతి పెరిగింది ఆసియా, ఆగ్నేయ ఆసియా ప్రాంతంలో వేడిగాలులు సోమవారంనాడు మరింత తీవ్రరూపం దాల్చాయి ఉష్ణోగ్రతలు 45 గ్రి సెంటీగ్రేడ్లు నమోదయ్యాయి. థాయ్‌లాండ్‌లో వడగాలులకు13 మంది మరణించారు. కాంబోడియా, మయన్మార్, బంగ్లాదేశ్ తదితర దేశాలలో వడగాలులు ఉగ్ర తాండవం చేస్తున్నాయి. రాబోయే రోజుల్లో ఈ గాలులు మరింత పెరుగుతాయని ఆసియా వాతావరణశాఖ ప్రకటించింది. ఆగ్నేయ ఆసియా దేశాలలో చాలా వరకూ స్కూళ్ళకు సెలవులు ఇచ్చేశారు. ప్రత్యేక ఆదేశాలు ప్రభుత్వాలు జారీ చేశాయి. ఐదు రోజులపాటు పలు దేశాలలో సెలవులు ప్రకటించారు. బంగ్లాదేశ్, ఫిలిప్పైన్స్, మయన్మార్, భారత్, థాయ్‌లాండ్ దేశాలలో ప్రధానంగావడగాలులు ఉగ్రతాండవం చేస్తున్నాయి. నిర్మాణ కార్మికుల పనులకు తీవ్ర ఆటంకాలు కలిగాయి.

# నోటీసులు (మొదటి పేజీ తరువాయి)

సోషల్ మీడియా ఇన్‌చార్జ్ మన్నె సతీష్, నాయకులు నవీన్, శివకుమార్‌లకు నోటీసులు జారీ చేశారు. అమిత్ షాకు చెందిన మార్ఫింగ్ వీడియోను 'ఎక్స్'లో పోస్టు చేశారని ఢిల్లీ పోలీసులు ఆరోపించారు. ఈ నోటీసులపైన వివరణ ఇస్తామని రాష్ట్ర కాంగ్రెస్ నేతలు తెలిపారు.కేంద్ర హోం మంత్రి అమిత్ షాపేరుతో వైరల్ అవుతున్న కొన్ని వీడియోలపై ఢిల్లీ పోలీసులకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఫిర్యాదు చేశారు. దీంతో ఢిల్లీ పోలీసులు కేసును నమోదు చేసి దర్యాప్తు మొదులు పెట్టారు. విచారణలో భాగంగానే ఢిల్లీ పోలీసులు హైదరాబాద్‌లోని గాంధీభవన్‌కు చేరుకుని కాంగ్రెస్ నాయకులకు నోటీసులను అందజేశారు.

### ఢిల్లీ పోలీసులకు భయపడేదే లేదు: సిఎం రేవంత్ రెడ్డి

ఢిల్లీ పోలీసులకు భయదేదే లేదని టిపిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బిజెపిపైన పోరాటం చేసే వారికే కేంద్ర మంత్రి అమిత్‌షా నోటీసులు జారీ చేస్తున్నారన్నారు. బిజెపిని ప్రశ్నించినందుకే నోటీసులు ఇచ్చారని, ఎన్నికలు వచ్చినప్పుడల్లా ఈడి, సిబిఐ, ఐటి అధికారులను పంపిస్తారని విమర్శించారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోనికి రావడం ఖాయమని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

### ఇది తెలంగాణ ప్రజలపై దాడి

సిఎం రేవంత్ రెడ్డికి నోటీసులు జారీ చేయడాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత మాణిక్కం ఠాకూర్ ఖండించారు. ఇది తెలంగాణ ప్రజలపై దాడిగా అభివర్ణించారు. ఆర్ఎస్ఎస్ విధానాలకు వ్యతిరేకంగా మాట్లాడిన నాయకులను బెదిరించకూడాదన్నారు.

### సిఎం రేవంత్ రెడ్డిని అరెస్టు చేయాలి: హరీశ్‌రావు

తప్పుడు, గోబెల్స్ ప్రచారం చేసిన కేసులో సిఎంరేవంత్ రెడ్డిని అరెస్ట్ చేయాలని బిఆర్ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు డిమాండ్ చేశారు. అస్సాంలో ఒకరిని అరెస్టు చేశారని, రేవంత్ రెడ్డిని అరెస్టు చేయాలని, లేదంటే మోదీ, రేవంత్ ఇద్దరు కలిసినట్టేనని అన్నారు.

### కాంగ్రెస్‌కు మెజార్టీ సీట్లు తగ్గించే కుట్ర: రామచంద్రారెడ్డి

కాంగ్రెస్‌కు ఓటింగ్,మెజార్టీ సీట్లు రాకుండా తగ్గించేందుకు బిజెపి కుట్ర చేస్తోందని కాంగ్రెస్ లీగల్ సెల్ ఇన్‌చార్జ్ రామ చంద్రా రెడ్డి ఆరోపించారు.ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఢిల్లీ పోలీసులు నోటీసులు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్స్ తప్పు చేయబోరని, నిబద్ధతతో ఉంటారని తెలిపారు. నోటీసులకు 15 రోజుల గడువు అడిగామని, ఎఫ్ఐఆర్ పత్రాన్ని పూర్తిగా చదివిన తర్వాత ముందు కెళ్తామని ఆయన తెలిపారు.

# అమిత్ షా నకిలీ వీడియో..

(మొదటి పేజీ తరువాయి)

దుష్ప్రచారం చేస్తున్న ఇలాంటి వీడియోల వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలిగే ప్రమాదం ఉందని ఫిర్యాదులో ఎంహెచ్ఏ పేర్కొంది. వీడియోలను ఎక్కడి నుంచి షేర్ చేశారో తెలియజేసే కొన్ని లింకులను కూడా జత చేయడం గమనార్హం. అమిత్ షా ఈ నెల 23న తెలంగాణలో జరిగిన విజయ సంకల్ప సభలో పాల్గొన్నారు. అక్కడ మాట్లాడుతూ 'బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగ విరుద్ధమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తాం. ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలకు చెందిన ఆ హక్కులను తిరిగి వారికే ఇచ్చేస్తాం' అని వ్యాఖ్యానించారు. దీన్ని కొంతమంది వక్రీకరించి ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిల రిజర్వేషన్‌ను రద్దు చేస్తామని షా చెబుతున్నట్లుగా ఎడిట్ చేశారని బిజెపి ఆరోపిస్తోంది. దీన్ని తీవ్రంగా ఖండించిన పార్టీ అధికార ప్రతినిధి అమిత్ మాలవీయ చట్టపరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలని ఇటీవల హెచ్చరించారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావటంతో కేంద్ర హోంశాఖ తీవ్రంగా పరిగణించింది. ఇది సమాజంలో ఉద్రిక్తతలకు దారితీసే ప్రమాదం ఉందంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ వీడియోను కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఉన్న పలు సోషల్ మీడియా ఖాతాలు షేర్ చేసినట్లు బిజెపి ఆరోపిస్తోంది.

# గోదాట్లో కలిపేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

బిఆర్‌ఎస్‌ది అన్నారు. లక్ష కాదు లక్షతో పాటు తులం బంగారం అన్నారు. ఎంత మందికి ఇచ్చారో చెప్పాలన్నారు. ఒక మంత్రిని రైతు బంధు గురించి ప్రశ్నిస్తే చెప్పుతో కొడతామంటున్నారని కానీ రైతుల చెప్పులు మరింత బలంగా ఉంటాయన్నా వాస్తవాన్ని తెలుసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరా పై మాట్లాడితే విద్యుత్ మంత్రి భట్టివిక్రమార్క నన్ను అబద్దాలకోరు అంటున్నారని కానీ ఆయన భట్టి విక్రమార్క కాదని వట్టి విక్రమార్క అన్నారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో నీళ్ల కొరతతో హాస్టళ్లు మూసేస్తుంటే నీరు, విద్యుత్ సరఫరా చేయాల్సింది పోయి అధికారికి నోటీసు ఇచ్చారని ఇది కాంగ్రెస్ తీరు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెసిఆర్ లక్ష మాఫీ చేస్తే నేను రెండు లక్షలు చేస్తానంటూ హామీ ఇచ్చారని డిసెంబరు తొమ్మిదిన రద్దు చేస్తానన్న ఇప్పటి వరకు చేయలేదని కెసిఆర్ తెలిపారు. సాగర్‌లో కనిష్ట నీటి మట్టం ఉన్నా నీళ్లు ఇచ్చి పంటలను కాపాడానాని కానీ ఇప్పుడు 510 అడుగులు ఉన్నా పంటలు ఎండబెట్టారన్నారు. రాష్ట్రంలో రాజకీయ అనిశ్చితి నెలకొందని యువత దీనిపై దృష్టి సారించాలని దేశం, రాష్ట్రం మీదేనని మీ భవిష్యత్తు కోసం ఆలోచన చేయాలని కెసిఆర్ పిలుపునిచ్చారు. ఉమ్మడి ఖమ్మంజిల్లాకు రెండు మెడికల్ కళాశాలలను ఇచ్చానని ఖమ్మం నగరాన్ని అజయ్ నేతృత్వంలో అభివృద్ధి చేశామని దీనిని ప్రజలు మరవవద్దన్నారు. తెలంగాణలో 12 స్థానాలు గెలవబోతున్నామని సంకీర్ణం ఏర్పడితే నామ నాగేశ్వరరావు మంత్రి అవుతారని ఈ జిల్లాకు మేలు జరుగుతుందని దీనిని దృష్టిలో ఉంచుకుని కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఖమ్మంలో కేసిఆర్ నిర్వహించిన బస్సు యాత్రకు అపూర్వ స్పందన లభించింది. కేసిఆర్ వెంట రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఖమ్మం అభ్యర్థి నామ నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు, ఎంఎల్‌సి తాతా మధుసూదన్, శాసన సభ్యులు పల్లా రాజేశ్వరరెడ్డి, మాజీ శాసన సభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి, సండ్ర వెంకటవీరయ్య, మదన్‌లాల్, మెచ్చా నాగేశ్వరరావు, జెడ్పి ఛైర్మన్ లింగాల కమల్‌రాజు, మేయర్ నీరజ తదితరులు పాల్గొన్నారు.

# 525 మంది (మొదటి పేజీ తరువాయి)

ఉపసంహరించుకున్నారు. నామినేషన్‌ల ఉపసంహరణ తర్వాత 17 పార్లమెంటు స్థానాల్లో 525 మంది పోటీలో నిలిచారు. మల్కాజిగిరిలో అత్యధికంగా 15 మంది, భువనగిరిలో 12, మెదక్, నల్లగొండలో తొమ్మిది మంది, హైదరాబాద్‌లో ఎనిమిది మంది, పెద్దపల్లి, జహీరాబాద్‌లో ఏడుగురు, వరంగల్, ఖమ్మంలో ఆరుగురు, కరీంనగర్‌లో ఐదుగురు, మహబూబ్‌నగర్‌లో నలుగురు, నిజామాబాద్, చేవెళ్లలో ముగ్గురు, నాగర్‌కర్నూలు, మహబూబాబాద్‌లో ఇద్దరు, ఆదిలాబాద్, సికింద్రాబాద్‌లో ఒక్కొక్కరు చొప్పున నామినేషన్‌లను వెనక్కి తీసుకున్నారు.

నామినేషన్‌ల ఉపసంహరణ తర్వాత అత్యధికంగా సికింద్రాబాద్‌లో 45 మంది, అతితక్కువగా ఆదిలాబాద్‌లో 12 మంది పోటీలో ఉన్నారు. పెద్దపల్లిలో 42, కరీంనగర్‌లో 28, నిజామాబాద్‌లో 29, జహీరాబాద్‌లో 19, మెదక్‌లో 44, మల్కాజిగిరిలో 22, హైదరాబాద్‌లో 30, చేవెళ్లలో 43, మహబూబ్‌నగర్‌లో 31, నాగర్‌కర్నూలులో 19, నల్లగొండలో 22, భువనగిరిలో 39, వరంగల్ లో 42, మహబూబాబాద్‌లో 23, ఖమ్మంలో 35 మంది లోక్‌సభ బరిలో ఉన్నారు.

# దాడులు (మొదటి పేజీ తరువాయి)

తెరిపించిన మోదీ, ఆ ఖాతాలలో ఒక్క పైసా కూడా వేయలేదని మండిపడ్డారు. కర్నాటక ప్రజలు బిజెపికి 26 ఎంపీలను గెలిపిస్తే,ప్రధాని మోదీ మాత్రం కర్ణాటకకు కేవలం ఒక్క మంత్రిపదవి ఇచ్చారని ఎద్దేవా చేశారు.ప్రజలకు అండగా ఉండే కాంగ్రెస్ ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్‌కు ఒక్క ఓటు వేస్తే, ఇక్కడున్న ముగ్గురు నాయకులు ప్రజలకు సేవ చేస్తారన్నారు. ఎస్‌సి,ఎస్‌టి, ఒబిసి రిజర్వేషన్లను రద్దు చేసేందుకే మోదీకి 400ల ఎంపి సీట్లు కావాలంటున్నారని, రిజర్వేషన్లు కావాలనుకుంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు.

### ఖర్గేకు కర్నాటక అండగా నిలువాలె

గుజరాత్ మోదీకి అండగా ఉన్నట్లే, కర్నాటక ఖర్గేకు అండగా నిలువాలని సిఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ ఎన్నికలు కర్నాటక వర్సెస్ గుజరాత్ అన్నారు. కర్నాటక నుంచి 25 ఎంపి సీట్లలో కాంగ్రెస్‌ను గెలిపించాలనానరు. మొన్న జరిగిన ఎన్నికల్లో కర్నాటక,నిన్న తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఇక దేశంలో కూడాకాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మోదీ విధానాలకు వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ పోరాటం చేస్తున్నారని, ఈ పోరాటంలో కర్నాటక నుంచి 25 ఎంపిలను గెలిపించి, మోదీని గద్దెదించేందుకు సహకరించాలని రేవంత్ రెడ్డి కోరారు.

# గాడి తప్పుతున్న యువత

(మొదటి పేజీ తరువాయి)

లాభమేమిటి అన్న ఆలోచన ఎవరూ చేయడంలేదు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రధాని మోదీ ఇప్పుడు జై శ్రీరామ్ అంటే జై శ్రీరామ్ అంటున్నారు తప్ప ఉద్యోగాల సంగతేమిటని ప్రశ్నించే తత్వం యువతలో చచ్చిపోయింది. మతానికో, మత్తుకో బానిసలను చేస్తే ఇక తమ వైపు చూడరన్న భావన ప్రస్తుత పాలకుల్లో నెలకొనడమే యువత పెడ ధోరణుల వైపు పయనించడానికి కారణమవుతుంది. రాజకీయాలంటే హేయభావం కలిగించడమే ప్రస్తుత పాలకుల లక్ష్యంగా మారుతుంది. దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు దొరకక పోవడానికి పాలకులు కారణం కాదు తలరాత అని నమ్మించే ప్రయత్నం జరుగుతుండడంతో యువత కూడా ఈ వైపునకే కొట్టుకుపోతుంది. ఖమ్మం జిల్లాలో ఇటీవల అకారణంగా జరుగుతున్న దాడుల్లో యువత పాత్ర ఎక్కువగా ఉంటుంది. ఈ దాడులన్నీ మద్యం మత్తులోనే జరగడం గమనార్హం. దేశంపై ప్రేమ ఉన్న వారు ఈ సమాజ మార్పును కోరుకునే వారు యువత పోకడపై దృష్టి సారించి సన్మార్గం వైపు నడిపించాల్సిన అవసరం ఉంది. పెద్ద పెద్ద బొట్లు పెట్టి ఒక రకమైన ఆహార్యాన్ని ప్రదర్శించడం కూడా ఇప్పుడు ట్రెండ్‌గా మారుతున్నది. ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పన సమాజం పట్ల అవగాహన మత్తు పదార్థాలకు యువతను దూరం చేయకపోతే భవిష్యత్తు ఇబ్బందికరంగా మారుతుంది. అన్నింటికి మించి యువతలో పెరుగుతున్న కుల వివక్ష భవిష్యత్తులో సమాజ ఐక్యతను దెబ్బతిస్తుందనే ఆవేదనను మేధావులు, ప్రగతిశీల వ్యక్తులు వ్యక్తం చేస్తున్నారు. దేశాభివృద్ధి కోసం, సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం ఏ పాటి దృష్టి సారిస్తున్నారో అంతకు కొన్ని రెట్లు మించి యువత మార్పునకు కృషి చేయాలి. లేదంటే దేశ భవిష్యత్తు ప్రమాదకరమే.

# చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

అణచివేయాలని చూస్తున్నారని, ఈ నేపథ్యంలో వివిధ ప్రజాస్వామ్య లౌకిక రచయితల సంఘాలు, రచయితలు తెలంగాణ రాష్ట్రంలో సదస్సులు నిర్వహిస్తున్నారని తెలిపారు.వీటిని అడ్డుకోవడమే లక్ష్యంగా ఇలాంటి దాడులు జరుపుతున్నారని దీన్ని సహించేదిలేదని వారు పేర్కొన్నారు. ఇలాంటి మతోన్మాద ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులను రాష్ట్రప్రభుత్వం కట్టడి చేయాలని వారు కోరారు. అలాగే ఈ దాడిలో కేంద్ర సాహిత్య అకాడెమీ యువ పురస్కార గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్, కవి నరేశ్‌కుమార్ సూఫీలపై దాడిచి అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపోలు సుదర్శన మరో ప్రకటనలో ఖండించారు.

### కవులు, భావ ప్రకటన స్వేచ్ఛకు భంగంఃతెలంగాణ సాహితి

'లౌకిక విలువలు సాహిత్యం' అనే అంశం మీద సదస్సు నిర్వహిస్తుండగా అప్రజాస్వామికంగా ఎబివిపి, ఆర్ఎస్ఎస్ మూకలు సదస్సులోకి వచ్చి కవులు, రచయితలను దుర్భాషలాడుతూ దాడికి పూనుకోవడాన్ని వతెలంగాణ సాహితి ఒక ప్రకటనలో ఖండించింది. ఇది అత్యంత హేయమైన చర్య అని, కవుల స్వేచ్ఛకు, భావ ప్రకటనా స్వేచ్ఛకు విఘాతం కలిగించే మతతత్వ శక్తుల చర్యను పౌరులు, ప్రజాస్వామికవాదులందరూ ఖండించాలని కోరారు. పోలీసుల సమక్షంలోనే కేంద్ర సాహిత్య అకాడమీ గ్రహీతలు పసునూరి రవీందర్, మెర్సీ మార్గరెట్, కవి నరేష్‌కుమార్ సూఫీ, టీపీఎస్కే నాయకుడు భూపతి వెంకటేశ్వర్లుపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి, తెలంగాణ సాహితి రాష్ట్ర అధ్యక్షులు వల్లభాపురం జనార్ధన, రాష్ట్ర సహాయ కార్యదర్శి సలీమా ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.

### పలు ప్రజాసంఘాల ఖండన

సమూహ సదస్సుపై దాడి చేసిన బిజెపి ఫాసిస్ట్ మూకలను తరిమికొట్టాలని ప్రగతిశీల మహిళా సంఘం (పిఒడబ్ల్యు) రాష్ట్ర అధ్యక్షులు జి.ఝాన్సీ, ప్రధాన కార్యదర్శి అందె మంగమ్మ అందే మంగ ఒక ప్రకటనలో అన్నారు. దేశంలో లౌకిక ప్రజాస్వామ్య విలువలను ధ్వంసం చేస్తూ మతోన్మాదంతో ఫాసిస్టు పాలనకు పాల్పడుతున్న బిజెపి కాషాయమూకలను తరిమికొట్టకుండా, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోలేమన్నారు. దాడి చేసిన ఫాసిస్టు మూకలను తక్షణమే అరెస్ట్ చేసి శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

'సమూహ' కు చెందిన కవులు, రచయితలపై దాడి చేసిన ఏబీవీపీ మతోన్మాద గుండాలను అరెస్ట్ చేయాలని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ప్రధాన కార్యదర్శి సాధినేని వెంకటేశ్వర్ రావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇది పూర్తిగా భావ ప్రకటన స్వేచ్ఛపై, ప్రజాస్వామ్య హక్కుల పై జరిగిన దాడిగా పేర్కొన్నారు.

# ప్రమాదకారి మోదీ

(మొదటి పేజీ తరువాయి)

అమ్మకానికి పెట్టారని, మోదీ హయాంలో అంబానీ, ఆధానీలు ప్రపంచ కుబేరులుగ మారారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మంగళసూత్రాలు కూడా మిగలవని మాట్లాడే మోదీకి లేదని, తన భార్య మంగళసూత్రాలనే గౌరవించని మోదీకి ఇతరుల గురించి ఎందుకని ప్రశ్నించారు. మోదీతో చీకటి దోస్తానా వల్లనే రాష్ట్రంలో కేసిఆర్ ఓడిపోయారని, కమ్యూనిస్టులను దూరం పెట్టి కేసిఆర్ ప్రజలకు దూరం అయ్యారని అన్నారు. తాము దేశ ప్రయోజనాల కోసమే కంగ్రెస్‌కు మద్దతు ఇచ్చి తీసుకుంటామన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో బీజేపికి ఓటు వేస్తే ఆత్మహత్యా సదృశ్యమే అవుతుందన్నారు. మోదీకి అధికార దాహం ఎక్కువగా ఉందని, ఎంతో మందిని తొక్కుకుంటూ ఎదిగాడని అన్నారు. దేశాన్ని తన పదవి కోసం కార్పోరేట్ శక్తులకు తాకట్టు పెట్టేందుకు కూడా వెనకాడడం లేదని అన్నారు. కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి పదవి అవకాశం వచ్చినా దేశం కోసం పదవిని వదులుకున్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో కేసిఆర్ విశ్వాస ఘాతుకానికి నిదర్శనం అని, కమ్యూనిస్టులను మోసం చేసిన కేసిఆర్ ఇక లేవలేడని, తాము లేవనీయమని అన్నారు. ప్రజల తరుపున నిజంగా నిలబడి నికరంగా పోరాడేది ఒక్క కమ్యూనిస్టు లేనని అన్నారు. తము పోటీ చేయకున్నా దేశాన్ని నడిపించేందుకు కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు.

**పేదలకు పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు..** ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న పేదలందరికి ఇండ్ల పట్టాలు ఇచ్చి, ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించే బాధ్యత తను తీసుకుంటానని మజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఇండ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల విషయంలో సీఎం రేవంత్ రెడ్డితో తాను మాట్లాడుతానని చెప్పారు. సీపీఐ ఎన్నికల సభలో ఆయన ప్రసంగిస్తూ కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే ప్రజాస్వామ్య పదిలంగా ఉంటుందని, ఎరుపుకు మరణం లేదని అన్నారు. తను కూడా వామపక్ష భావజాలంతోనే పెరిగానని, సీపీఐ, సీపీఎంలే తనను రాజకీయంగా నిలబెట్టాయని చెప్పారు. నేడు దేశానికి నరేంద్ర మోదీ రూపంలో పెను ప్రమాదం పొంచి ఉందని, తప్పుదారిన బీజేపికి ఓటు వేస్తే పేదల బతుకులు ఆగం అవుతాయని అన్నారు.

**ఎర్రజెండ ఎర్రజెండెన్నియలో పాట పాడిన కడియం కావ్య..** ఎర్రజెండ ఎర్రజెండెన్నియలో అంటూ వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య ఈ సమావేశంలో పాట పాడి కార్యకర్తలను ఉత్తేజ పరిచారు. ఈ సందర్భంగా కావ్య మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే తాను వరంగల్ ఎంపీగా పోటీ చేస్తున్నానని, అలాంటి రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపి కుట్ర పన్నుతున్నదని,దానిని అడ్డుకోవాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు.హన్మకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేదునూరి జ్యోతి, బి.విజయ సారథి, టి, వెంకట్రాములు, జిల్లాల కర్యదర్శులు సీహెచ్ రాజారెడ్డి, కొరిమి రాజ్‌కుమార్, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వర రావు, పంజాల రమేష్, ఆదరి శ్రీనివాస్, మంద సదాలక్ష్మి ,ఎన్. అశోక్ స్టాలిన్, పి.సుగుణమ్మ, బీఆర్ లెనిన్, షేక్ బాస్ మియా,మద్దెల ఎల్లేష్, పనాస ప్రసాద్,బుస్సారవిందర్, దండు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు




| పోలింగ్ | ఏప్రిల్ 19 | ఏప్రిల్ 26 | మే 7 | మే 13 | మే 20 | మే 25 | జూన్ 1 | ఓట్ల లెక్కింపు |
|---|---|---|---|---|---|---|---|---|
| సీట్లు | 102 | 89 | 94 | 96 | 49 | 57 | 57 | జూన్ 4 |

# కళంకిత కంపెనీలతో బిజెపికి సంబంధం ఏమిటో?

ఎలక్టోరల్ బాండ్ల పథకం (ఇబిఎస్) వల్ల బిజెపి ఎంత లబ్ధిపొందిందో, వాస్తవాలు వెలుగు చూస్తున్న క్రమంలో అంతగా నష్టపోతున్నదనేది నిజం. వివిధ కేసుల్లో ఇరుక్కొని, దర్యాప్తులను ఎదుర్కొంటున్న కళంకిత కంపెనీలతో బిజెపికి ఉన్న సంబంధం ఏమిటి? అనే ప్రశ్న ఇప్పుడు తెరపైకి వచ్చింది. దేశ ప్రజలను ఆలోచింప చేస్తున్నది. ఇబిఎస్ పథకం అమలు అబద్ధం కాదు. అత్యధిక మొత్తాలు బిజెపికే వెళ్లాయనడం కూడా అబద్ధం కాదు. ఈ పథకం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ, సుప్రీం కోర్టు రద్దు చేసిన తర్వాత చోటు చేసుకున్న పరిణామాలు, ఆ తర్వాత వెలుగు చూసిన వివరాలు బిజెపిని దోషిగా నిలబెడుతున్నాయి. ఎలక్టోరల్ బాండ్లను ఎవరు, ఎప్పుడు తీసుకున్నారు? వాటిని ఎవరు రీడీమ్ చేసుకున్నారు? అనే వివరాలను భారత ఎన్నికల కమిషన్ (ఇసిఐ)కి ఇవ్వాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ)ని ఆదేశించిన సుప్రీం కోర్టు, ఆ వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచాలని ఇసిఐకి సూచించింది. వివరాలు ఇవ్వడానికి తాత్సారం చేసి, అరకొర సమాచారాన్ని ఇచ్చి సరిపుచ్చుకునే ప్రయత్నం చేసిన ఎస్‌బిఐకి సుప్రీం కోర్టు నుంచి హెచ్చరికలు తప్పలేదు. చివరికి ప్రత్యేక కోడ్ నంబర్లుసహా ఎలక్టోరల్ బాండ్ల వివరాలు బయటకు వచ్చాయి. ఏఏ కంపెనీలు, ఏఏ పార్టీలకు విరాళాలు అందించానే విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్న కొద్దీ పరస్పర ప్రయోజనాలు, 'క్విడ్ ప్రోకో' అనుమానాలు పెరుగుతున్నాయి. ఇసిఐ వెబ్‌సైట్‌లో కనిపిస్తున్న వివరాల ప్రకారం, వివిధ కేసుల్లో ఇరుక్కొని, ఇడి లేదా సిబిఐ లేదా ఆదాయ పన్ను వంటి సంస్థల విచారణను ఎదుర్కొంటున్న 41 కంపెనీలు కూడా బిజెపికి భారీగానే ఎలక్టోరల్ బాండ్లు అందచేశాయి. పబ్లిక్ డొమైన్‌లో, ప్రభుత్వ ఏజెన్సీల దోపిడీకి కార్పొరేట్ రంగం ఏకంగా, రూ. 2471 కోట్లు ఇచ్చింది. అందులో రూ. 1,698 కోట్లు, ఆయా కంపెనీలపై ఆ ఏజెన్సీల దాడుల తర్వాత వచ్చినవే. మౌలిక సదుపాయాలు, సామాజిక, ఆర్థిక సంక్షేమ పథకాలు వంటి అంశాల్లో సాధించిన విజయాల ప్రాతిపదికపై మోదీ సర్కారు ఓట్లు అడగుడం లేదు. రామమందిరాన్ని ప్రభుత్వమే స్వయంగా ప్రజల డబ్బుతో చేయించడం వల్ల లౌకిక వాదానికి, రాజ్యాంగ స్ఫూర్తికి కలిగిన విఘాతంపై వెల్లువెత్తిన విమర్శలకు సమాధానం చెప్పడం లేదు. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా అప్పటికే సంపాదించుకున్న మొత్తాలను ఎన్నికల్లో వెదజల్లి, మత వాదాన్ని రెచ్చగొట్టి, ఓట్లు సంపాదించాలని కోరుకుంటున్నది. కానీ, కళంకిత కంపెనీలేకాదు... భారీ నష్టాలను ఎదుర్కొంటున్న కంపెనీలు కూడా కోట్లాది రూపాయలు ఎందుకిచ్చాయన్నది ప్రశ్న. పరస్పర ప్రయోజనాల అంశం (క్విడ్‌ప్రోకో) లేకపోతే, ఈ కంపెనీలు ఎలక్టోరల్ బాండ్లు ఇచ్చిన వెంటనే, దర్యాప్తు సంస్థల విచారణ ఎందుకు నిలిచిపోయింది? ఇప్పటికే పలు కార్పొరేట్ కంపెనీలు బ్యాంకుల నుంచి రుణాలుగా తీసుకొని ఎగ్గొట్టిన లక్షల కోట్ల రూపాయలను మాఫీ చేసిన మోదీ ప్రభుత్వం, మరోసారి అలాంటి నిర్ణయమే తీసుకొని, తమకు లాభం చేస్తుందనే నమ్మకం ఈ కంపెనీలకు లేదని అనుకోగలమా? పరస్పర ప్రయోజనాల అంశాన్ని బిజెపి నాయకులు కాదనగలరా?




# 'యోధ' సంఘాలు ఎవరివైపు?

ఉత్తర భారతదేశంలో 'యోధ' సంఘాలు ఎవరివైపు అనే ప్రశ్న ఇప్పుడు కీలకంగా మారింది. ఈ సంఘాలు క్రమంగా ప్రధాని నరేంద్ర మోదీకి దూరమవుతున్నాయి. రాజ్‌పుత్‌లు, సిక్కులు, జాట్లు, భిల్లులు, పార్సీలు మూకుమ్మడిగా పెద్ద సంఖ్యలో బిజెపిని వీడుతున్నారు. కాగా, ఇటీవల ఘజియాబాద్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో బహుజన సమాజ్ పార్టీ (బిఎస్‌పి) అధినేత్రి, ఉత్తరప్రదేశ్ (యుపి) మాజీ ముఖ్యమంత్రి మాయావతి క్షతరియా వర్గానికి బహిరంగంగా మద్దతు పలికారు. చాలా సంవత్సరాలుగా ఆమె ఠాకూర్ వ్యతిరేక ఇమేజ్‌ను పెంచుకున్నారు. ఆమె తన పార్టీలో బ్రాహ్మణులకు మరిన్ని అవకాశాలు కల్పించారు. ప్రతిపక్ష 'ఇండియా' కూటమితో కలవకుండా, యుపిలో ఒంటరి పోరాటానికి దిగిన బిఎస్‌పి ఇప్పుడు ఠాకూర్ లేదా రాజ్‌పుత్ వర్గానికి ఐదు టికెట్లు కేటాయించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఒకవైపు క్షతరియా, బ్రాహ్మణ వర్గాలకు మద్దతు పలుకుతూ, మరోవైపు ఠాకూర్‌లను కూడా ప్రసన్నం చేసుకోవడానికి ఆమె ప్రయత్నించడం గమనార్హం. ముస్లింలు, దళితుల తర్వాత పశ్చిమ యుపిలో రాజ్‌పుత్‌లు మూడో అతిపెద్ద ఓటు బ్యాంక్‌ను కలిగి ఉండడమే ఆమె తన పంథా ను మార్చుకోవడానికి కారణం. ఘజియాబాద్, సహరాన్‌పూర్, మీరట్, కైరానా, గౌతమ్ బుద్ధ్ నగర్, ముజఫర్‌నగర్, బాగ్‌మత్. అలీఘఢ్‌లో గణనీయ సంఖ్యలో రాజ్‌పుత్‌లు ఉన్నప్పటికీ, ఆ వర్గానికి చెందిన వారికి బిజెపి టికెట్ ఇవ్వలేదు. ఈ తప్పుడు లెక్కలు ఆ పార్టీ ఎన్నికల ఫార్ములాను దెబ్బ తీసే ప్రమాదం ఉంది. ఠాకూర్‌లు బిజెపికి వ్యతిరేకంగా మారితే, గుజరాత్ నుండి బీహార్, బెంగాల్ సరిహద్దు వరకు ఉన్న ప్రాంతాలు బిజెపి సుమారు 3 శాతం ఓట్లను కోల్పోవచ్చు. గుజరాత్, రాజస్థాన్, పశ్చిమ ఉత్తరప్రదేశ్ నుండి ఠాకూర్‌లు మోదీ అమ్ముల పొదినుంచి ముందుగా బయటపడడం ఖాయంగా కనిపిస్తున్నది. ఠాకూర్‌లు మాత్రమేగాక, రెండు ఇతర ప్రముఖ 'యోధ' తరగతులు, సిక్కులు జాట్లు కూడా బిజెపిని వ్యతిరేకించడం ప్రారంభమైంది. 'యోధ' సంఘాల్లో మొదటిగా సిక్కులను పేర్కోవాలి.




పంజాబ్ నుంచి యుపిలోని నేపాల్ సరిహద్దు వరకూ సిక్కు జనా భా విస్తరించి ఉంది. ఎన్నికలపై వీరి ప్రభావాన్ని తక్కువ అంచనా వేయడం తగదు. లఖింపూర్ ఖేరీ సంఘటన పెద్ద సంఖ్యలో సిక్కులను మోదీకి దూరంచేసింది. అప్పట్లో మూడు వివాదాస్పదమైన సాగు చట్టాలకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న రైతుల పైకి కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రా ఉద్దేశపూర్వకంగా వాహనాన్ని నడిపించి, ఐదుగురి మృతికి కారణమయ్యాడన్న కేసు కోర్టులో నడుస్తున్న విషయం తెలిసిందే. ఈ ఘటన యుపిలోని సిక్కుల ఆగ్రహానికి కారణమైంది.

అజయ్ మిశ్రాకు మరోసారి బిజెపి టికెట్ ఇవ్వడాన్ని సిక్కులు వ్యతిరేకిస్తున్నారు. జాట్ వర్గం కూడా బిజెపికి దూరమవుతున్నది. భారత మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్‌కు 'భారత రత్న'ను ప్రకటించినంత మాత్రాన జాట్‌లు మోదీకి అనుకూలంగా ఓటు వేస్తారన్న గ్యారంటీ లేదు. భిల్లులు, పార్సీలు సైతం మోదీపై వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. ముస్లింల నుంచి ఓటును బిజెపి ఆశించడం దురాశే అవుతుంది. ఏదిఏమైనా 'యోధ' సంఘాలన్నీ మోదీకి, బిజెపికి వ్యతిరేకంగానే ఓటు వేసే అవకాశాలే ఎక్కువ.



# స్మార్ట్ సిటీలు మనకు సాధ్యమా?

దేశవ్యాప్తంగా 25స్మార్ట్ సిటీలను నిర్మిస్తామని కేంద్రంలోని మోదీ సర్కారు పదేపదే చెప్తున్నది. ఇంతకీ మన దేశంలో స్మార్ట్ సిటీల నిర్మాణం సాధ్యమా? అసాధ్యం కాకపోవచ్చుగానీ, సులభ సాధ్యం మాత్రం కాదు. ఒకప్పుడు ప్లాన్డ్ సిటీగా పేరుపొందిన బెంగుళూరు పరిస్థితి ఇప్పుడు ఎలా ఉందో చూస్తునే ఉన్నాం. గుక్కెడు నీళ్లకు అల్లాడిపోయే పరిస్థితి అక్కడ నెలకొంది. అవినీతి, లంచగొండితనం ఉన్నంతకాలం అక్రమ నిర్మాణాలు జరుగుతునే ఉంటాయి. కనీస సౌకర్యాలు లేక ప్రజలు అల్లాడుతు నే ఉంటారు. మన దేశంలో ఏ ఒక్క నగరానికో, పట్టణానికో ఈ పరిస్థితి పరిమితం కాదు. అంతటా అదే దుస్థితి. స్మార్ట్ సిటీల అభివృద్ధి ఎలా సాధ్యం? స్మార్ట్ సిటీ అంటే భూతల స్వర్గంలా ఉండాలి. కాలుష్యం ఉండకూడదు లేదా చాలా తక్కువగా ఉండాలి. రవాణా సౌకర్యాల నుంచి వైద్యసేవల వరకూ అందుబాటులో ఉండాలి. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటి వరకూ 141 స్మార్ట్ సిటీలు ఉన్నాయి. మోదీ సర్కారు మాత్రం కేవలం మన దేశంలోనే పాతిక స్మార్ట్ సిటీల నిర్మాణం అంటూ హామీలు ఇచ్చేస్తున్నది.

# పిచ్చి ముదిరితే ఇంతే...

పిచ్చి ముదిరింది.. తలకు రోకలి చుట్టమన్నాడట వెనుకటి ఒకడు. హిమాచల్ ప్రదేశ్‌లోని మండీ నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సినీ నటి కంగనా రనౌత్ వాఖ్యలు ఇలానే ఉన్నాయి. భారత దేశ మొదటి ప్రధాని సుభాష్ చంద్ర బోస్ అంటూ తన 'ఎక్స్' ఖాతాలో పోస్టు పెట్టి, కొత్త వాదనకు తెరలేపింది. బోస్ దేశభక్తిని శంకించడానికి వీల్లేకపోయినా, చరిత్రను వక్రీకరించే విధంగా కంగన చేసిన వ్యాఖ్యల ను ఖండించి తీరాలి. ఎందుకంటే, బోస్ తనను తాను భారత ప్రధానిగా ప్రకటించుకున్న సమయం, సందర్భం వేరు. వాస్తవంగా బ్రిటిషర్లు స్వాతంత్ర్యాన్ని ప్రకటించి, అధికారాన్ని అప్పగించడం వేరు. బ్రిటిష్ వలస పాలకు చరమగీతం పాడాలన్న ఉద్దేశంతో బోస్ నిరంతరం శ్రమించారు. హింసకు హింసే సమాధానమని, యుద్ధం చేస్తే తప్ప బ్రిటిషర్లను ఓడించలేమని బోస్ గట్టిగా నమ్మాడు. 1943, అక్టోబర్ 21న 'అజాద్ హింద్' పేరుతో స్వతంత్ర భారత దేశాన్ని ప్రకటించాడు. ఆ ప్రకటన సింగపూర్‌లో చేశాడు. స్వయంప్రకటిత దేశానికి తనను తాను ప్రధాన మంత్రిగా, దేశాధినేతగా, యుద్ధ మంత్రిగా ప్రకటించుకున్నాడు. అనుబంధ మహిళా సంస్థ నాయకత్వ బాధ్యతలను కెప్టెన్ డాక్టర్ లక్ష్మీ స్వామినాథన్‌కు అప్పగించాడు. 'ఆజాద్ హింద్ ఫౌజ్' పేరుతో సైన్యాన్ని కూడా సమకూర్చుకొని, జర్మనీ నియంత హిట్లర్ సాయం కోసం ప్రయత్నించాడు. 1945లో జరిగిన ఒక విమాన ప్రమాదం లో బోస్ మృతి చెందడంతో, 'ఆజాద్ హింద్' ఉద్యమానికి తెరపడింది. బోస్ ఆలోచనలను గమనిస్తే, భారత దేశం బ్రిటిషర్లది కాదని, మన దేశాన్ని మనమే పాలించుకోవాలని ఆయన అభిమతంగా కనిపిస్తుంది. అంతేగాక, బ్రిటిష్ పాలనను అంగీకరించేది తెగేసి చెప్పే ప్రయత్నం. అంతేగానీ, 'ఆజాద్ హింద్' ఎప్పుడూ ఏర్పడలేదు.

బోస్ ప్రధాని కాలేదు. కానీ, కంగన మాత్రం గుడ్డిగా తన వాదనను వినిపిస్తున్నది. బోస్ పేరును ఎన్నికల్లో వాడుకోవడానికి ప్రయత్నించడాన్ని కంగన ఏ విధంగా సమర్థించుకుంటారో?

ఇలాంటి మాటలు ఓటర్లపై ఎంత వరకు పని చేస్తాయన్నది జూన్ ఒకటో తేదీన జరిగే పోలింగ్‌లో నిర్ధారణ అవుతుంది.

# ఒక్కక్కొరుగా 'కారు' దిగుతున్న నేతలు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** బిఆర్‌ఎస్ లోక్‌సభ అభ్యర్థులకు 'చేరికల' టెన్షన్ పట్టుకున్నది. ఒకవైపు లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ దూసుకుపోతుంటే, మరోవైపు బిఆర్‌ఎస్ నేతలు ఒక్కొక్కరుగా పార్టీని వీడడం ఆ పార్టీ అభ్యర్థులకు ఆందోళనను కలిగిస్తోంది.

క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని ఉధృతం చేయాల్సిన సమయంలో ఎవరు పార్టీలో ఉంటారో.?,, ఎవరు ఉండరో ఆ పార్టీ ముఖ్యనేతలకు,అభ్యర్థులకుఅంతుపట్టడం లేదు. అప్పటి వరకు తమ వెంట ఉన్న నేతలు ఒక్కసారిగా పార్టీని వీడడంతో సదరు నేతలకు,అప్పటికే అప్పగించిన 'ఎన్నికల బాధ్యత'లను చివరి సమయంలో ఇతరులకు అప్పగించడం కష్టతరంగా మారుతుందని బిఆర్‌ఎస్ వర్గాలు వాపోతున్నాయి.

లోక్‌సభ పరిధిలోని ఆయా నియోజక వర్గానికి చెందిన ముఖ్యనేతలు, వారి అనుచరులు, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న నాయకుల కదలికలు, వారి పనితీరును సమన్వయం చేసుకోవడం పోటీచేస్తున్న అభ్యర్థులకు పెద్ద తలనొప్పిగా మారుతోంది. గతంలో జరిగిన ప్రతి ఎన్నికల్లో పార్టీ ఏది చెబితే, అదే క్షేత్రస్థాయిలో జరిగేదని, బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆయా నియోజకవర్గ ముఖ్యనేతలకు, ఎంఎల్ఎలు, ఇన్‌చార్జ్‌లకు బాధ్యతలను అప్పగిస్తే క్షేత్రస్థాయిలో 'ఎన్నికల ప్రచారం' వ్యూహాలపై పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం ఉండేది కాదని పలువురు బిఆర్‌ఎస్ నాయకులు పేర్కొంటున్నారు. అధికారం కోల్పోయిన తర్వాత క్షేత్రస్థాయిలో రాజకీయ పరిస్థితులు మారిపోయాయని, పార్టీ శ్రేణులు తీవ్ర నిరాశలో ఉన్నారని, ఇందులో కొందరు 'ఎన్నికల బాధ్యత'లను తీసుకునేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదని వాపోతున్నారు.

ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదు. సిట్టింగ్ ఎంపిలు బిఆర్‌ఎస్‌ను వీడిన నియోజక వర్గాలలో కొందరు స్థానిక నాయకులు ఎన్నికల్లో పనిచేసేందుకు అనాసక్తి చూపుతున్నారని, మరి కొందరు సిట్టింగ్ ఎంపిలతో పాటే పార్టీని వీడే యోచనలో ఉన్నట్టు బిఆర్‌ఎస్ వర్గాల్లో ప్రచారం జుగుతోంది. మరోవైపు బిఆర్‌ఎస్‌కు చెందిన కొందరు ముఖ్యనాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశాలు ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. పైగా ఎన్నికల ప్రచారానికి వచ్చిన మంత్రులతో కొందరు గులాబీకి చెందిన ముఖ్య నాయకులు సమావేశం కావడం బిఆర్‌ఎస్ అభ్యర్థులను మరింత కలవరపెడుతోంది.

ఇటీవల వరంగల్ మేయర్ గుండు సుధారాణితో పాటు పలువురు బిఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే.

ఇలా స్థానిక సంస్థల ఛైర్‌పర్సన్లు కూడా బిఆర్‌ఎస్‌ను వీడుతుండడంతో పోలింగ్ సమయం నాటికి ఎవరు ఉంటారో?, ఎవరు ఉండరో బిఆర్‌ఎస్ వర్గాల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. ఈ నేపథ్యంలో ఎంపి అభ్యర్థులు కూడా ఎన్నికల ప్రచారం కంటే పార్టీ చేరికల అంశమే పెద్ద సమస్యగా మారింది.

# ఓరుగల్లు పోరులో కాంగ్రెస్ జోరు

**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** రాష్ట్రంలో హైదరాబాద్ తరువాత అతి పెద్ద నగరం వరంగల్. ఉమ్మడి వరంగల్ జిల్లాకు కేంద్రమైన వరంగల్ అనేక ఉద్యమాలకు కేంద్రం. ఒకప్పుడు బిఆర్‌ఎస్ కంచుకోటగా ఉన్న వరంగల్ ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో గత ఎన్నికలలో కాంగ్రెస్ పాగా వేసింది. గడిచిన రెండు దశాబ్దాలుగా బిఆర్‌ఎస్ తిరుగులేని శక్తిగా ఉన్న స్థానాల లోనూ నేడు కాంగ్రెస్‌దే హవా నడుస్తోంది. గత సం. చివరిన జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పూర్తి విజయం సాధించడంతో బిఆర్‌ఎస్ డీలా పడింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మెజారిటి స్థానాలలో గత ఎన్నికలలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. అసెంబ్లీ ఎన్నికలలో గెలిచి అధికారంలోకి వచ్చిన ఊపుతో కాంగ్రెస్ ప్రస్తుతం జోరుమీద ఉంది. రానున్న వరంగల్, మహబూబాబాద్ లోక్‌సభ ఎన్నికలలో దీని ప్రభావం పడనుంది.

వరంగల్, మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని అన్ని అసెంబ్లీ స్థానాలలో నేడు కాంగ్రెస్ ఎంఎల్‌ఎలే ఉండడంతో ఇక విజయం ఖాయమనే ధీమా కాంగ్రెస్‌లో వ్యక్తం అవుతున్నది. అన్ని నియోజకవర్గాలలో కాంగ్రెస్ ఎంఎల్‌ఎలే ఉన్నప్పటికీ తమ సిట్టింగ్ స్థానాలను తిరిగి దక్కించుకుంటామని బిఆర్‌ఎస్ ఆశతో ఉంది. మరోవైపు బిజెపి గడిచిన ఎన్నికలలో పెద్దగా ప్రభావం చూపక పోవడంతో కొంత వెనుక బడినా లోక్‌సభ ఎన్నికలలో గట్టి పోటీని ఇవ్వాలని చూస్తు న్నది. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధి లో వరంగల్ లోక్‌సభ ఎస్‌సి సామాజిక వర్గానికి కేటాయించారు. గత ఎన్నికలలో వరంగల్ లోక్‌సభ పరిధిలో 7 అసెంబ్లీ నియోజక వర్గాలలో 6 చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులు ఒక్క స్టేషన్ ఘన్‌పూర్‌లో బిఆర్ ఎస్ అభ్యర్థి విజయం సాధించారు. కాగా కడియం శ్రీహరి ఇటీ వల కాంగ్రెస్‌లో చేర డంతో వరంగల్ పరిధిలోని ఎంఎల్ ఎలంతా కాంగ్రెస్ పార్టీ కి చెందిన వారే కావ డం గమనార్హం. గత అసెం బ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మొత్తం 7 అసెంబ్లీ నియోజక వర్గాలలో కలిపి 6,63,556 ఓట్లు పొందగా బిఆర్‌ఎస్‌కు 4,33,368 ఓట్లు, బిజెపికి 1,56,638 ఓట్లు వచ్చాయి.



**కాంగ్రెస్, బిజెపి, బిఆర్‌ఎస్‌ల మధ్యే పోటీ**

వరంగల్ పార్లమెంటులో పోటీ చేయ నున్న కాంగ్రెస్, బిజెపి, బిఆర్‌ఎస్ అభ్యర్థు ల నామినేషన్ల ప్రక్రియ ముగియ దంతో కడియం కావ్య, ఆరూరి రమేష్, డాక్టర్ సుధీర్‌కుమార్‌ల మధ్యే పోటీ అనేది స్పష్టంగా తెలుస్తున్నది. నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో ఇక లోక్‌సభ ఎన్నికలలో ప్రచారాన్ని రాజ కీయ పార్టీలు హోరెత్తిస్తున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకోరుతూ హన్మకొండలో సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సభలో పాల్గొన్నారు. బిఆర్‌ఎస్ తరుపున మాజీ సిఎం కెసిఆర్ హన్మకొండలో రోడ్ షో నిర్వహించారు.

**గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రచారం**

రాష్ట్రంలో అత్యధిక లోక్‌సభ నియోజక వర్గాలలో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక చేపట్టింది. అలాగే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో గెలచి అధికారంలోకి వచ్చిన ఊపుతో కాంగ్రెస్ జోరు మీద ఉంది. ఇక బిజెపి అసెంబ్లీ ఎన్నికలలో వెనుకబడినా లోక్‌సభ ఎన్నికలలో గట్టి పోటీని ఇవ్వాలని చూస్తున్నది. బిఆర్‌ఎస్ మాజీ ఎంఎల్‌ఎ ఆరూరి రమేష్‌ను బిజెపిలో చేర్చుకుని టికెట్ కేటాయించింది.

ఆ రెండు పార్టీలతో పాటు బిఆర్‌ఎస్ గతంలోని తమ సిట్టింగ్ స్థానం నిలుపు కునేందుకు ప్రయత్నిస్తున్నది.

# అసెంబ్లీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పినా బుద్ధి రాలేదు

## రాష్ట్ర మంత్రి కొండా సురేఖ



**ప్రజాపక్షం/గజ్వేల్ :** పదేండ్లు పాలించిన కెసిఆర్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించగా, అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనకు ప్రజలు గుణపాఠం చెప్పినప్పటికీ ఇంకా బుద్ధి రాలేదని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి నీలం మధు ముదిరాజుకు మద్దతుగా సోమవారం కొడకండ్లలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సా రెడ్డి, రాష్ట్ర మాజీ కార్పొరేషన్ చైర్మన్లు మడుపు భూం రెడ్డి, గంగుమళ్ల ఎలక్షన్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డిలతో కలిసి ప్రచారం చేసిన సందర్భంగా ఆమె ప్రసంగించారు. కేవలం నాలుగు నెలల వ్యవధిలోనే ప్రజల అభిమానం చూరగొన్న కాంగ్రెస్ సర్కార్ కు వస్తున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేని మామ అల్లుళ్లు కెసిఆర్, హరీశ్‌రావులు ప్రజలను రాజీనామా పేరుతో మభ్యపెడుతూ రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగస్టు 15వ తేదీలోగా రూ. 2 లక్షల పంట రుణమాఫీకి కాంగ్రెస్ సర్కార్ కట్టుబడి ఉండగా, ఇప్పటికే ఆ ప్రక్రియను చేపట్టినట్లు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ఇప్పటికే ఐదు పథకాలు అమలు చేయగా, మహిళలు, పేదలు సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో రాష్ట్రాన్ని దివాళా తీయించగా, ఫోన్ ట్యాపింగ్ సర్వసాధారణమని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. ప్రజా పాలన, ఇందిరమ్మ రాజ్యం లక్ష్యంగా సిఎం రేవంత్ రెడ్డి సర్కార్ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుండగా, రాష్ట్ర ఖజానాపై భారం పడుతున్నప్పటికీ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని తెలిపారు. నిస్వార్థ సేవకుడు, పేదల పక్షపాతి నీలం మధు ముదిరాజ్ తన సొంత డబ్బును పేదల సంక్షేమానికి వెచ్చిస్తున్న ఘనత దక్కించుకున్నట్లు స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి పేరు ఎత్తితే ఊరుకునేది లేదని బిఆర్‌ఎస్ నేతలను హెచ్చరించారు. రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టి మరోసారి పబ్బం గడుపుకో చూస్తున్న మామ అల్లుళ్లకు తగిన రీతిలో ప్రజలు బుద్ధి చెబుతామని తెలిపారు. అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ పేదలకు నిస్వార్థంగా సేవలు అందించడానికి ముందుకు వచ్చినట్లు చెప్పారు. సిఎం రేవంత్ రెడ్డి సాహసోపేత నిర్ణయాలతో బడుగు, బలహీనవర్గాల ప్రజలు ఆర్థికంగా లబ్ధి పొందనుండగా, ఇందిరమ్మ రాజ్య స్థాపనలో తన వంతు పాత్ర ఉంటుందని అన్నారు.

డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు మడుపు భూం రెడ్డి, గంగుమళ్ల ఎలక్షన్ రెడ్డి మాట్లాడుతూ నమ్మిన వారిని మోసగించడం కెసిఆర్‌కు వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాయిని యాదగిరి, గోపాల్ రావు, మండల పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, నాచగిరి ట్రస్టు బోర్డ్ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంక్షారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మత విద్వేషాలతో మోదీ నీచ రాజకీయాలు

## భూపాలపల్లి ఎంఎల్‌ఎ గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** దేశానికి, రాష్ట్రానికి బిజెపి చేసిందేమీలేదని మత విద్వేషాలతో మోడీ నీచ రాజకీయాలు చేస్తున్నాడని, రిజర్వేషన్లు ఎత్తివేసేందుకు బిజెపి కుట్ర పన్నుతున్నారని, తెలంగాణలో ఓట్లు అడిగే నైతిక హక్కు టిఆర్‌ఎస్, బిజెపికి లేదని ప్రజలు మేధావులు అప్రమత్తం కావా లని భూపాలపల్లి ఎంఎల్‌ఎ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి గట్టి బుద్ధి చెప్పాలనీ, కాంగ్రెస్ పార్టీతోనే లౌకికవాదానికి రక్షణ అని వరంగల్ పార్లమెంట్ ఎంపి అభ్యర్థి కడియం కావ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సిపిఐఎం పార్టీ కార్యాలయంలో సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు, సిపిఐ జిల్లా కార్యదర్శి కొరమి రాజ్ కుమార్ లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజాస్వామ్య దేశం అని నరేంద్ర మోడీ చేసిన హామీలు అధికారంలోకి వచ్చిన ఏ ఒక్కటి అమలు కాలేదని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి పది సంవత్సరాల కాలంలో 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం దగాచేసి నిరుద్యోగుల మరణాలకు కారణం అయ్యాడని విమర్శించారు. రైతు ప్రభుత్వం అని రైతే రాజు అని చెప్పే ఎన్‌డిఎ ప్రభుత్వం నల్ల చట్టాలు తీసుకువచ్చి రైతులకు కార్మికులకు వ్యతిరేకంగా, సింగరేణి, బిఎస్‌ఎన్‌ఎల్ రైల్వేను రైతులు పండించే పంటలను అంబానీ అదానిలకు అప్పగించారని ఆరోపించారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన నల్లచట్టాలకు వ్యతిరేకంగా రైతులు 400 రోజులుగా ధర్నాలు చేపడుతున్న కనికరించకుండా 760 మంది రైతుల ప్రాణాలను పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక మైన వస్తువులపైన బుక్కులు పెన్నులు వస్త్రాలపైన పన్నులు వేసి ప్రజలపైన భారం మోపి అభివృద్ధి అంటున్నారని ఆరోపించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో దేశానికి స్వతంత్రం తెచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీని కేందంలో అధికారంలోకి తీసుకువచ్చి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని అన్నారు. నేడు రేగొండ మండలంలో జరిగే రేవంత్ రెడ్డి రాక సందర్భంగా జనజాతర మహాసభను పార్టీ నాయ కులు, కార్యకర్తలు, వామపక్షాల నాయకులు అధిక సంఖ్యలో సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సత్య నారాయణరావు కోరారు.

ఈ సమావేశంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు, సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికారిక ప్రతినిధి గాజర్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అప్పం కిషన్, బుర్ర కొమురయ్య, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ శాఖ కార్యదర్శి మూట పలుకుల రమేష్, సిపిఎం పార్టీ పట్టణ అధ్యక్షులు వెలిశెట్టి రాజయ్య, సిఐటియు సింగరేణి కాలర్స్ వర్కర్స్ యూనియన్ శాఖ కార్యదర్శి కంపేట రాజయ్య, సిపిఐ పట్టణ అధ్యక్షుడు సోతుకు ప్రవీణ్, సిపిఐ, సిపిఎం నాయకులు నాయకులు వేముల శ్రీకాంత్, ఆకుదారి రమేష్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలన కుంభ కోణాల మయం

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** దేశంలో సాగిన కాంగ్రెస్ పాలన అంతా కుంభ కోణాల మయం అని, బిజెపి పాలనలో దేశం గణనీయంగా ముందుకు సాగుతోందని బిజెపి జాతీయ అధ్యక్షులు జేసి నడ్డా అన్నారు. సోమవారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగిన ఎన్నికల బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ మండుటెండను సైతం లెక్కపెట్టకుండా సభకు హాజరైన జనాన్ని చూస్తుంటే సంతోషంగా ఉందని, దీనిని బట్టి చూస్తే ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాలు బిజెపి కైవసం చేసుకోబోతోందనే ఆశాభావం వ్యక్తం చేశారు. నరేంద్ర మోడి నాయకత్వంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని చెప్పారు. ఈ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి వినోద్ రావు, మహబూబాబాద్ అభ్యర్థి అజ్మీరా సీతారాం నాయక్ లకు ఓటువేసి గెలిపించాలని కోరారు.

**నేను పక్కా లోకల్ : ఎంపి అభ్యర్థి వినోద్ రావు**

నేను పక్కా లోకల్ అని, వియ్యంకుడి కోటాలో వచ్చిన నాన్‌లోకల్‌ని నమ్మవద్దని ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థి వినోద్ రావు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ వెంకట రమణారెడ్డి, బిజెపి నాయక్‌లు కె లక్ష్మ ణ్, పి సుధాకర్ రెడ్డి, రవీంధర్ రెడ్డి, మహబూబాబాద్ పార్లెమెంట్ అభ్యర్థిఅజ్మీరా సీతారామ్ నాయక్‌లు పాల్గొన్నారు.

**జనం లేక వెలవెల:** బిజెపి నిర్వహించిన జనసభ జనం లేక వెలవెలబోయింది. ఓ వైపు అంతా ఖాళీ కుర్చులు దర్శనమిచ్చాయి. జనాన్ని తరలించేందుకు బిజెపి చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. దీంతో నాయకుల్లో కొంత అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

ప్రజాపక్షం

మంగళవారం, ఏప్రిల్ 30

# రిజర్వేషన్‌లను బిజెపి ఎన్నడూ వ్యతిరేకించలేదా?

18వ సార్వత్రిక ఎన్నికల క్రమం నెమ్మదిగా, సజావుగా షెడ్యూలు ప్రకారం సాగుతోంది. ఇప్పటికి రెండు దశల్లో 190 నియోజకవర్గాల (అభ్యర్థి మృతి వల్ల ఒక స్థానం పోలింగ్ వాయిదా పడింది) పోలింగ్ పరిసమాప్తమైంది. అభ్యర్థుల భవితవ్యం ఓటింగ్ యంత్రాల్లో భద్రంగా ఉంది. రెండు దశల పోలింగ్‌లో ఒకట్రెండు గుర్తించదగిన లక్షణాలున్నాయి. మిగతా 5 దశలకు ఆ ధోరణులు కొనసాగితే రాజకీయ పార్టీల అంచనాలు తలకిందులయే ప్రమాదం లేకపోలేదు. రెండవ దశలో 13 రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల్లో 88 నియోజకవర్గాలకు పోలింగ్‌ను పరిశీలిస్తే తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లో (అసోం, మణిపూర్, త్రిపుర, పశ్చిమ బెంగాల్)హెచ్చుశాతం ఓట్లు (70శాతంపైగా) పోలుకాగా, బిహార్, ఉత్తరప్రదేశ్‌ల్లో 60 శాతం లోపు పోలింగ్ నమోదైంది. ఈ ధోరణి తొలిదశను ప్రతిబింబించింది. కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్‌ల్లో సైతం పోలింగ్ శాతం తగ్గింది. రాజకీయ ప్రత్యర్థులు దేశ దశ దిశ మార్చే ఎన్నికలుగా పరిగణిస్తూ ఉధృతంగా ప్రచారం సాగిస్తున్నా ఓటింగ్ శాతం తగ్గుదలకు కారణం ఏమిటి? దాని పర్యవసానాలు ఎలా ఉంటాయి? ఓటర్ల నిరుత్సాహానికి వేసవి గాడ్పులు కారణమా. లేక ఎవరు గెలిచినా ఉద్ధరించేది ఏముందిలే అనే నిర్లిప్తత కారణమా? ఎట్లాగైనా 'మనవాడు' గెలుస్తాడు – మనం పోలింగ్ కేంద్రానికి వెళ్లకపోయినా ఫరవాలేదు అన్న ధీమా కారణమా? ఈ ప్రశ్నలకు ఇప్పుడే సమాధానాలు ఊహించి ప్రయోజనం లేదు. అయితే ఎక్కువశాతం ఓట్లు పోలు అయితే ప్రభుత్వంపై వ్యతిరేకత ప్రబలంగా ఉందని ఒకప్పుడు పండితులు భావించేవారు. కాని ఇప్పుడు ఓటింగ్ శాతం తగ్గుదల పాలక బిజెపికి నష్టం చేస్తుందేమోనని సందేహిస్తున్నారు. ఎందుకంటే, 2019 ఎన్నికల్లో అధిక శాతం ఓట్లు పోలింగ్ వల్లనే బిజెపి అత్యధిక స్థానాలు గెలుచుకోగలిగింది. ఈ పర్యాయం గెలుపు మీటర్‌ను 350–400లకు (బిజెపి+ఎన్‌డిఎ) అతిశయించి ఆత్మవిశ్వాస ప్రకటనతో ఓటర్లలో భరోసా నింపి పబ్బం గడుపుకోవటం వ్యూహం. కాగా ఎండ వేడిమి అయితే నేమి, ఓటర్లలో నిర్లిప్తత అయితేనేమి ఓటింగ్ శాతం తగ్గుదలకు హేతువైంది. దీంతో బేజారుపడిన బిజెపి తమ ప్రధాన ప్రచారకర్త ప్రధానమంత్రి నరేంద్రమోదీ ద్వారా అబద్ధాలు, ఆరోపణలు దట్టించి ముస్లిం వ్యతిరేక ఫోబియాను జోడించి కాకరేపుతున్నది. దీనివల్ల లాభం, నష్టం రెండూ ఉన్నాయి. ఒకటి, తమ ప్రధాన ఓటర్లలో ఆవేశం నింపి వారిని పోలింగ్ బూత్‌లకు పరుగులు పెట్టిస్తుందనే ఆశ. రెండు, మోదీ పదేళ్ల పరిపాలన ప్రజలను ఉత్సాహపరచనందున మళ్లీ అదే బొమ్మకు ఓట్లు అర్థించటం ఆశించినంత ఆకర్షణీయంగా లేదు. మోదీ గ్యారంటీలు కూడా వెనక్కుపోయి కాంగ్రెస్‌పై, ఇతర ప్రతిపక్షాలపై అవే పాత–రోత ఆరోపణల పునరుద్ఘాటన ఓట్లు రాల్చుతుందనే భ్రమలో పడ్డారు. ప్రజల మధ్య మత విభజన, రామభజన ముచ్చటగా మూడవసారి అధికారం కట్టబెడుతుందనే నమ్మకంపై ఎక్కడో అపనమ్మకం పీడిస్తున్నట్లుంది.

అందుకే కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికపై మోదీ అండ్ కో దాడి ఉధృతం చేసింది. దానిలోని సామాజిక న్యాయం బిజెపికి ఇబ్బందికరంగా తయారైనట్లుంది. కులజనగణన, ఆర్థిక సర్వే ద్వారా సామాజిక న్యాయం సాధించటం కాంగ్రెస్ ఎజండాలో ప్రధానాంశం. జనాభా ప్రాతిపదికపై రిజర్వేషన్‌లు, వనరుల పంపిణీ వంటి భావాల్లో బిజెపివారికి కమ్యూనిస్టు వాసన కనిపించింది. దేశ సంపదలో 40.5శాతం ఒక్కశాతంగా ఉన్న కుబేరుల చేతిలోకి వెళుతుంటే బిజెపికి బాధలేదు. పేదలకు ఊకదంపుడు ఉపన్యాసాలు, సంపన్నవర్గాలకు మేళ్లు సమకూర్చే దుష్ట విధానాన్నే అభివృద్ధిగా ప్రదర్శిస్తూ ఎవరైనా ఎంతకాలం మోసం చేస్తారు? ఇవాళ ఒబిసిల మీద వల్లమాలిన ప్రేమ ఒలికిస్తున్న ఆర్‌ఎస్‌ఎస్/బిజెపిలు మండల్ కమిషన్ సిఫారసుల(విద్యాసంస్థల్లో అడ్మిషన్‌లు, ప్రభుత్వోద్యోగాల్లో ఒబిసిలకు 27శాతం రిజర్వేషన్) అమలును విపిసింగ్ ప్రభుత్వం ప్రకటించినపుడు ఆ ప్రభుత్వానికి తోడ్పాటు ఉపసంహరించుకుని దాన్ని కూల్చలేదా? మండల్ వ్యతిరేక అగ్రవర్ణ ఉద్యమాన్ని బలపరచలేదా? పోటీగా 'కమండల్' (మందిర్) ఉద్యమాన్ని ఉధృతం చేయలేదా? ఇవాళ మేము ఎప్పుడూ రిజర్వేషన్‌లు వ్యతిరేకించలేదని నంగనాచి కబుర్లు చెబితే జనాలు నమ్మాలా?

ప్రభుత్వ వ్యతిరేక ఓటర్లలో కూడా నైరాశ్యం లేకపోలేదు. మోదీ ప్రభుత్వం పట్ల ఆగ్రహం పెదవికి చేటుకాకూడదు. ఓటింగ్‌లో ప్రతిబింబించాలి. ఈ ప్రభుత్వాన్ని ఓడించాలనే కసితో ఓటు చేయాలి. అప్పుడే ఆగ్రహానికి అర్థం – పరమార్థం. అందువల్ల మిగతా పోలింగ్ దశల్లో ఓటింగ్ శాతం పెరుగుతుందని ఆశించుదాం!

గ్రామీణ భారతదేశం ఈనాడు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నది. ఎందుకంటే వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదు. వ్యవసాయం దాని అనుబంధ ఉపాధులపై ఆధారపడినవారందరూ ముఖ్యంగా రైతులు, వ్యవసాయ కూలీలు గతంలో ఎన్నడూలేని విధంగా అసాధారణమైన కష్టాలు పడుతున్నారు. వెన్నులో చలిపుట్టించే విధంగా ఈ సంక్షోభం ఈనాడు రైతుల ఆత్మహత్యల రూపంలో బయటపడుతున్నది. విపరీతమైన బాధలకు, వేధింపులకు గురికావటం వల్ల పరిష్కారం దొరకని పద్ధతుల్లో కష్టాలు వారిని చుట్టుముట్టినట్లు కనిపించడంవల్ల రైతులు దురదృష్టకరమైన నిర్ణయాలు తీసుకుని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

# భారత్‌లో కనీసం గంటకొక రైతు ఆత్మహత్య

"ప్రపంచంలోని అనేక దేశాలలో రైతులు సమరశీల పోరాటాలు చేస్తున్న పూర్వరంగంలో మనందరం ఇక్కడ సమావేశమయ్యాం. యూరప్‌లోని అనేక దేశాలలో అంటే ఫ్రాన్స్, జర్మనీ, స్పెయిన్, ఇటలీ, గ్రీస్, రొమేనియా, బల్గేరియా, పోలెండ్ దేశాలతోపాటుగా భారత్, నేపాల్, శ్రీలంక, మలేసియా, అర్జెంటీనా, వెనిజులా, మెక్సికో, కొలంబియా, కెన్యా, నైజీరియా, కామెరూన్ తదితర దేశాలలో రైతులు వ్యవసాయ సమస్యలపై ఆందోళన ఉద్యమాలు చేస్తున్నారు. ఇటీవల అంటే మార్చి 26 (2024)న బ్రస్సెల్స్‌లోని యూరోపియన్ యూనియన్ కేంద్ర కార్యాలయం చుట్టూ ఉన్న వీధులను రైతులు దిగ్బంధనం చేయటాన్ని మనం చూశాం. రైతులు వేలాది ట్రాక్టర్లలో అక్కడికి చేరుకున్నారు. పోలీసులపై కందమూలాలను, పొలాలలో సారంకోసం వేసే ఎరువు(పెంట) విసిరికొట్టారు. ఎండుగడ్డిని కుప్పలుగా పోసి దగ్ధం చేసి నినాదాలు చేశారు. తమ డిమాండ్లు పరిష్కరించాలని గొంతెత్తి అరిచారు. ప్రపంచవ్యాప్తంగా రైతులు ఇదే విధంగా తమ డిమాండ్ల కోసం పోరాటం చేస్తున్నారు. "ఈ రంగంలో మమ్మల్ని బతకనివ్వండి" అనే నినాదాలు ట్రాక్టర్లపై రాశారు. రహదారులపై ట్రాక్టర్లలో తెచ్చిన పొటాటోలు, గుడ్లను, ఎరువులను పోశారు.

ఈ విధంగా ఆందోళన ఉద్యమాలలో పాల్గొన్న రైతు సంఘాల నాయకులు ఇక్కడ ఈ సదస్సులో ప్రతినిధులుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

భారతదేశంలో 1936 నుంచి అఖిల భారత కిసాన్ సభ రైతులకు ప్రాతినిధ్యం వహించే ఒక అతిపెద్ద ప్రధాన సంఘంగా వర్ధిల్లుతోంది. గొప్ప పోరాటాలు నడిపి విజయాలు సాధించిన గొప్ప చరిత్ర అఖిల భారత కిసాన్‌సభకు ఉంది.

ఈనాడు మనం సెనిగల్ అంతర్జాతీయ సదస్సులో అనేక దేశాల ప్రతినిధులు ఒకవైపు సమావేశం అవుతున్న తరుణంలోనే మరోవైపు భారతదేశంలో రైతుల ఉద్యమం శిఖరాగ్రానికి చేరింది. దేశవ్యాప్తంగా వారంతా వీధుల్లో నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. రైతులు పండించే అన్ని పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలన్న డిమాండ్‌తోపాటుగా రైతులకు అన్ని పంట రుణాలను రద్దు చేయాలని, 60ఏళ్ల వయసు దాటిన రైతులందరికీ నెలకు రూ.10వేలు పెన్షన్ ఇవ్వాలని, 2023 నాటి విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని, 2020–21 సంవత్సరంలో జరిగిన ఆందోళన సందర్భంగా రైతులకు వ్యతిరేకంగా పెట్టిన పోలీస్ కేసులన్నింటిని ఉపసంహరించాలని వారు ప్రధానంగా ప్రభుత్వాన్ని అడుగుతున్నారు. ఆహార భద్రత కార్యక్రమాలు, ప్రజాపంపిణీ వ్యవస్థలో ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్లుటిఒ) జోక్యం చేసుకుంటున్నందువల్ల కనీసం వ్యవసాయ రంగంనుండైనా భారతప్రభుత్వం ఈ సంస్థనుండి వైదొలగాలని కూడా రైతులు ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు.

గ్రామీణ భారతదేశం ఈనాడు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నది. ఎందుకంటే వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదు. వ్యవసాయం దాని అనుబంధ ఉపాధులపై ఆధారపడినవారందరూ ముఖ్యంగా రైతులు, వ్యవసాయ కూలీలు గతంలో ఎన్నడూలేని విధంగా అసాధారణమైన కష్టాలు పడుతున్నారు. వెన్నులో చలిపుట్టించే విధంగా ఈ సంక్షోభం ఈనాడు రైతుల ఆత్మహత్యల రూపంలో బయటపడుతున్నది. విపరీతమైన బాధలకు, వేధింపులకు గురికావటం వల్ల పరిష్కారం దొరకని పద్ధతుల్లో కష్టాలు వారిని చుట్టుముట్టినట్లు కనిపించడంవల్ల రైతులు దురదృష్టకరమైన నిర్ణయాలుతీసుకుని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. భారత జాతీయ నేరాల నమోదు సంస్థ తెలియజేసిన గణాంకాల ప్రకారం 1995 నుండి 2019 వరకు వ్యవసాయవృత్తిలో ఉన్న వారిలో 3,58,164మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. 2022లో ఈ గణాంకాలను గమనిస్తే భారతదేశంలో ప్రతి 60 నిముషాలకు ఒక రైతు ఆత్మహత్యకు పాల్పడుతున్నాడు. మానవజాతి చరిత్రలో ఇలాంటి ఘటనలను చూడలేదు. దీనితో పోల్చగల ఘటన లు చరిత్రలో లేవు. 2018–19 సం.లో ఈ కింది చెప్పిన గణాంకాల ను బట్టి భారతదేశంలో రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితులను మనం అర్థం చేసుకోవచ్చు.




ఆఫ్రికాఖండ దేశం సెనెగల్ (రిపబ్లిక్ ఆఫ్ సెనెగల్)లోని దగార్ నగరంలో ఏప్రిల్ 8 నుండి 14వ తేదీ (2024) వరకు టియుఐ (ట్రేడ్ యూనియన్ ఇంటర్నేషనల్) 5వ అంతర్జాతీయ సదస్సు జరిగింది. ఈ సదస్సులో 86 దేశాలకు చెందిన వ్యవసాయ, కార్మిక, గ్రామీణ ప్రాంత కార్మిక సంఘాల జాతీయస్థాయి ప్రతినిధులు హాజరయ్యారు. మన దేశం నుండి అఖిలభారత కిసాన్ సభ (అజయ్ భవన్)అధ్యక్షులు రావుల వెంకయ్య కూడా హాజరై సదస్సులో భారతదేశ రైతుల సమస్యలు, వారి ఉద్యమం, ప్రపంచంలో రైతుల ఉద్యమం గురించి ప్రసంగించారు.

1. దేశంలో వ్యవసాయం చేసే కుటుంబాలు : 93.094 మిలియన్‌లు (గ్రామీణ కుటుంబాల్లో 54శాతం)
2. వ్యవసాయరంగంలో ఉన్న సాగు కుటుంబాలు : 89.584 మిలియన్‌లు
3. సగటున వ్యవసాయం జరుగుతున్న ప్రాంతం : 1.004 హెక్టార్లు (2015–16లో ఇది 1.08 హెక్టార్లుగా ఉండేది)
4. సగటున ఒక్కొక్క కుటుంబం వద్ద ఉన్న వ్యవసాయభూమి : 0.92 హెక్టార్లు
5. ఒక్కొక్క కుటుంబం సాగుచేసే సగటు భూమి : 0.889 హెక్టార్లు
6. 72శాతం కుటుంబాలు సన్నకారు రైతుల కేటగిరీలో ఉన్నాయి. (వీరి సగటు భూమి 0.002 నుండి 1.00 హెక్టార్లు మాత్రమే)
7. ఎక్కువ భూమిని సాగుచేసే కుటుంబాలు (10 హెక్టార్ల కంటే ఎక్కువ) : 0.03 శాతం
8. కౌలు రైతులు : 17.3శాతం.
9. ఒక్కొక్క రైతు కుటుంబానికి నెలవారీ సగటు ఆదాయం : రూ.10,218 (సుమారు 124.2 డాలర్లు)

**డబ్బు పంపిణీ ఈ కింది విధంగా ఉంది :**

ఎ. వేతన ఆదాయం : రూ.4,063 (39.8శాతం)
బి. వ్యవసాయ ఉత్పత్తులలో వచ్చే నికర ఆదాయం : రూ.3,798 (37.2శాతం)

వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా రైతులకు ఎక్కువ ఆదాయం రావడం లేదు. కనుక వారు తమ రోజువారీ జీవన భృతికోసం వేరే రైతుల భూముల్లో వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్నారు.

సి. పశువుల పెంపకం ద్వారా వచ్చే ఆదాయం: రూ.1.582 (15.5శాతం)
డి.వ్యవసాయేతర వ్యాపారం ద్వారా వచ్చే ఆదాయం : రూ.694 (6.3 శాతం)
ఈ భూమిని కౌలుకు ఇవ్వటం ద్వారా : రూ.134(1.3శాతం)

10. రుణగ్రస్థులైన రైతు కుటుంబాలు : 50.2శాతం
11. సగటున ఒక్కొక్క రైతు కుటుంబానికి ఉన్న అప్పు : రూ.74,121

ఇక్కడ మనం అర్థం చేసుకోవాల్సిన విషయం ఏమిటంటే ఒక హెక్టారుకంటే తక్కువ ఉన్న కుటుంబాలను ఆదాయంలేనివారుగా భావించాలి.భారతదేశంలో రైతులపై సమస్యలు ముప్పేట దాడి చేశాయి.

1. వ్యవసాయ ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయి. అదే సమయంలో వారికి దక్కే సబ్సిడీలు గణనీయంగా తగ్గిపోయాయి.

2. వారి పంట ఉత్పత్తికి గిట్టుబాటు ధరలు లేవు. ప్రభుత్వం 23 పంటలకు కనీస మద్దతు ధరలు ప్రకటించినప్పటికీ పంటల సేకరణ వ్యవస్థ కొన్ని ప్రాంతాలకే పరిమితమైంది. కొన్ని పంటలు పండించిన రైతులు తప్పని పరిస్థితుల్లో తమ ఉత్పత్తులను ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరలకంటే 40శాతం తక్కువగా అమ్ముకోవలసి వస్తోం ది. పంటలు కోతకొచ్చి కుప్పలుపోసి అమ్మకానికి సిద్ధంగా పెట్టిన వెంటనే వాటి ధరలు అసాధారణంగా క్షీణించిపోవటం పరిపాటిగా మారిపోయింది. దీనివల్ల రైతుల ఆదాయాలు దెబ్బతింటున్నాయి.

3. జాతీయ ఆదాయంలో వ్యవసాయ ఉత్పత్తుల వృద్ధి మందగిస్తోంది. ఈ ఫలితంగా వారి పెట్టుబడులు విపరీతంగా పెరుగుతున్నాయి. అదే సమయంలో వారి లాభాలు గణనీయంగా తగ్గిపోతున్నాయి.

భారతదేశ స్థూల జాతీయోత్పత్తిలో ఈనాడు వ్యవసాయం వాటా 18శాతం. కానీ శ్రామికుల్లో 45శాతం ఈ రంగంలోనే పనిచేశారని 2022–23 పిఎల్‌ఎఫ్‌ఎస్ సర్వే గణాంకాలు చెబుతున్నాయి.

దేశం కరోనా మహమ్మారిని ఎదుర్కొన్నప్పుడు కేంద్రం మూడు వ్యవసాయ చట్టాలు చేసింది. ఇవి రైతులకు నష్టం కలిగించేవి. అయితే రైతులు వీటిని నోరెత్తకుండా తలవంచుకుని అంగీకరిస్తారని ప్రభుత్వం అనుకుంది. ఎందుకంటే లాకౌట్‌తోపాటు కరోనా మహమ్మారికూడా ఉంది కాబట్టి రైతులు ఏం చేయలేరని ప్రభుత్వం భావించింది. కానీ రైతులు ట్రాక్టర్లతో ఢిల్లీదాకా వెళ్లారు. పోలీసులు, పారామిలిటరీ దళాలు వారిని అణచివేసే ప్రయత్నం చేశాయి. రాజధానిలోకి ప్రవేశించకుండా అడ్డుకున్నాయి . వేలాదిమంది ఢిల్లీ సరిహద్దుల్లో తిష్ట వేసుకుని కూర్చున్నారు. లక్షలాదిమంది రైతులు 13నెలల పాటు (2020, నవంబరు 25,26 నుండి 2022, జనవరి 10 వరకు) అక్కడే ఉండి ఉద్యమించారు. దాంతో ప్రభుత్వం అనివార్యంగా ఆ చట్టాలు వెనక్కితీసుకుంది. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత ఇవ్వటంతోపాటు రైతుల కొన్ని డిమాండ్లను కూడా అంగీకరించింది. దేశంలోని అన్ని రైతుసంఘాలతోపాటు కేంద్రప్రభుత్వ అనుకూల రైతు సంఘం కూడా ఈ ఉద్యమంలో చేతులు కలపటం ప్రత్యేకత.

సంయుక్త కిసాన్ మోర్చా పేరుతో రైతులు ఒక ఉమ్మడి వేదిక ఏర్పాటు చేసుకున్నారు.ఈ ఐక్యత కొనసాగుతోంది. ప్రభుత్వం మాట తప్పటంతో రైతులు మళ్లీ ఉద్యమ బాట పట్టారు. కర్షకులకు తోడుగా కార్మికులు జత కలిశారు. దీంతో ఈ మధ్య (ఫిబ్రవరి 16, 2024)న కిసాన్‌మోర్చా, కేంద్ర కార్మికసంఘాల ఐక్యవేదికల పిలుపు మేరకు జాతీయ సమ్మె జరిగింది. ఆ తరువాత నెలరోజులకి మార్చి 14న ఢిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించింది. దేశ వ్యాప్తంగా వేలాదిమంది రైతు లు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. రైతు పోరాటాలు కొనసాగించాలని ఈ ర్యాలీలో రైతులు కృతనిశ్చయం వ్యక్తం చేశారు. ఈ మేరకు దేశంలోని ప్రతి మారుమూల ప్రాంతంలోనూ రైతు పోరాటాలు కొనసాగుతున్నాయి.

ఈ అంతర్జాతీయ వేదిక మా పోరాటాలు, గుణపాఠాలు, అభిప్రాయాలను వ్యక్తం చేసుకునేందుకు, మీతో పాలుపంచుకునేందుకు అవకాశం ఇచ్చింది. భారత రైతులు మరింత చైతన్యవంతం కావటానికి పోరాటాలలో భవిష్యత్ మార్గదర్శనానికి ఈ సదస్సు ఒక చోదకశక్తిగా పనిచేస్తుందని నేను భావిస్తున్నాను.

**అంతర్జాతీయ కమిటీలో ఎఐకెఎస్, బికెఎంయు నాయకులు :**

సెనెగల్‌లో జరిగిన ఈ అంతర్జాతీయ సదస్సులో వందలాది రైతు సంఘాలకు చెందిన ప్రతినిధులు 67దేశాలనుండి పాల్గొన్నారు. ఈ సదస్సు చివరి రోజు ఏప్రిల్ 14న 35మంది సభ్యులతో ఒక కార్యవర్గాన్ని ఎన్నుకుంది. ఈ కార్యవర్గ కమిటీలో ఎఐకెఎస్ (అజయ్‌భవన్) అధ్యక్షుడు రావుల వెంకయ్య, బికెఎంయు జాతీయ ప్రధాన కార్యదర్శి గుల్జార్ సింగ్ గోరియా కూడా సభ్యులుగా ఎన్నికయ్యారు.

# మోదీ గిరిజన సంక్షేమం ఓ మిథ్య!

అసెంబ్లీ లేదా లోక్‌సభ ఎన్నికల సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన వాగ్దానాల్లో అత్యధిక శాతం అమలు కావనే విషయం చాలా సందర్భాల్లో రుజువైంది. ఈసారి సార్వత్రిక ఎన్నికల వేళ ఆయన గిరిజన సంక్షేమం, అభ్యున్నతి, అభివృద్ధిపై ఎన్నో ప్రకటనలు చేస్తున్నారు. భవిష్యత్తుపై వాగ్దానాలు కూడా కురిపిస్తున్నారు. కానీ, గత పదేళ్ల బిజెపి హయాంలో, దేశంలో గిరిజన సంక్షేమంపై బిజెపి శ్రద్ధ పెట్టిన దాఖలాలు లేవు. గత ఏడాది నవంబర్‌లో మిజోరం, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలతోపాటు, ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పలు రాష్ట్రాల్లో జరిగిన ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన ఎక్కువ శాతం గిరిజన సమాజ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పదేపదే చెప్పారు. ఆదివాసీలపై ప్రత్యేక దృష్టి సారించడంలో తప్పు లేదు. కానీ, ఆయన లేని అభివృద్ధిని ఉన్నట్టు చూపడం, గిరిజన సంక్షేమం జరిగినట్టు మభ్య పెట్టడమే తప్పు. ఆదివాసీలను కాంగ్రెస్ కేవలం ఓ టు బ్యాంకుగానే పరిగణించిందని, బిజెపి వారిని ప్రధాన స్రవంతిలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నదని ప్రధాని ఉపన్యాసాల సారాం శం. గిరిజన సంక్షేమానికి రూ.24,000 కోట్ల విలువైన పథకాలను ఆయన ఇప్పటికే ప్రకటించారు.

ఆదివాసీ స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా జయంతిని 'జాతీయ గౌరవ్ దివస్'గా ప్రకటించారు. గిరిజన సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం బడెట్‌లో ఐదు రెట్లు పెంచిందని కూడా వెల్లడించారు. గిరిజనులు ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం చేసినప్పుడు మాత్రమే వారి గురించి మాట్లాడడాన్ని గమనించాలి. 2011 జనాభా లెక్కల ప్రకారం, మధ్యప్రదేశ్‌లో 21 శాతం, ఛత్తీస్‌గడ్‌లో 30 శాతం, రాజస్థాన్‌లో 13.5 శాతం మంది ఆదివాసీలు ఉన్నారు. తెలంగాణలో గిరిజన జనాభా సుమారు పది శాతం. భారత రాష్ట్రపతిగా ద్రౌపది ముర్మును పేరును ఖరారు చేయడాన్ని మోదీ సర్కారు గిరిజనుల పట్ల తమకు ఉన్న గౌరవంగా ప్రకటించుకుంది. అయితే, అదే రాష్ట్రపతిని అయోధ్య ఆలయ ప్రతిష్టాపనకు ఆహ్వానించకుండా అవమానించింది. రాజస్థాన్‌కు వెళ్లినప్పుడు, బాన్స్‌వారాకు చెందిన గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు గోవింద్ గురు పేరును ప్రస్తావిస్తారు. చత్తీస్‌గఢ్‌లో బిర్సా ముండా, తెలంగాణలో కొమురం భీమ్.. ఇలా



ప్రచారానికి వెళ్లినప్పుడు, ఆయా ప్రాంతాల గిరిజన ప్రముఖల పేర్లను ఉపన్యాసంలో చేర్చి, వారిపై ప్రశంసలు కురిపించి, ఓట్లు రాబట్టుకునే ప్రయత్నం చేశారు... ఇప్పటికీ చేస్తునే ఉన్నారు. కానీ, ఇలాంటి ప్రశంసలు, వాగ్దానాలు ఆదివాసీల జీవితాలను మెరుగుపరచడం లేదన్నది కనిపిస్తున్న వాస్తవం. రాజ్యసభకు కేంద్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన సమాధానాన్ని గమనిస్తే, అటవీ హక్కుల చట్టం ప్రకారం ఆదివాసీలకు భూమి పట్టాలు ఇవ్వడంలో బిజెపి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత దారుణంగా వ్యవహరించాయని స్పష్టమవుతుంది. ఆంధ్రప్రదేశ్ (77 శాతం), ఒడిశా (71 శాతం) చొప్పున క్లెయిమ్స్‌ను పరిష్కరించగా, జాతీయ సగటు 50.4 శాతంగా ఉంది. కాగా, గుజరాత్ (51 శాతం), అస్సాం (38 శాతం), మధ్యప్రదేశ్ (47 శాతం), ఉత్తరాఖండ్ (3 శాతం) ), మహారాష్ట్ర (46 శాతం), ఉత్తరప్రదేశ్ (20 శాతం)తో అత్యంత పేలవమైన పనితీరును కనబరిచాయి. అదేవిధంగా, ఆదివాసీల సంక్షేమం కోసం కేంద్ర పథకాలు, కేంద్ర ప్రాయోజిత పథకాలలో 8.2 శాతం కేటాయించాలని ఆదేశించే గిరిజన ఉప ప్రణాళిక (టిఎస్‌పి) అమలులో మోదీ ప్రభుత్వ ట్రాక్ రికార్డ్ అధ్వాన్నంగా ఉంది. టిఎస్‌పి, షెడ్యూల్ కులాల సబ్‌ప్లాన్ (ఎస్‌సిఎస్‌పి) కోసం ఉద్దేశించిన నిధుల మళ్లింపు జరుగుతునే ఉంది. గత ప్రభుత్వాలన్నీ టిఎస్‌పి, ఎస్‌సిఎస్‌పి కోసం ఉద్దేశించిన నిధులను మళ్లించినప్పటికీ, మోదీ ప్రభుత్వం ఈ నిధులలో ఎక్కువ భాగాన్ని రోడ్లు, ఫ్లైఓవ ర్లు, భవనాలు మొదలైన మౌలిక సదుపాయాల పనులకు ఉపయోగించింది. ఆదివాసీల సంక్షేమాన్ని అటకెక్కించింది. ఇలావుంటే, నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) నివేదిక ప్రకారం ప్రకారం ఆదివాసీలపై నేరాలు మళ్లీ పెరుగుతున్నాయి. 2016 లో 6,573, 2017లో 7,125, 2018లో 6,528, 2019లో 8,257, 2020లో 8,272, 2021 8,802 చొప్పున నేరాలు నమోదయ్యాయి. అయితే, వెలుగు చూడని లేదా కేసులు నమోదుకాని నేరాలు కనీసం రెట్టింపు సంఖ్యలో ఉంటాయన్నది నిజం. ఆదివాసీల బతుకులు కేవలం మోదీ మాటల్లో, బిజెపి హామీల్లో మాత్రమే మెరుగుపడుతున్నాయి. వాస్తవ పరిస్థితులు మాత్రం ఆందోళనకరంగా మారుతున్నాయి. మోదీ ప్రకటిస్తున్న గిరిజన సంక్షేమం ఓ మిథ్యగా మారింది.

## సరళ జీవన విధానానికి పునాది నిజాయితీ మాత్రమే

వ్యక్తిగత జీవితంలో నిజాయితీకి అత్యధిక ప్రాధాన్యత ఉన్నందున ప్రతి ఏటా ప్రపంచ దేశాలు 30 ఏప్రిల్ రోజున 'జాతీయ నిజాయితీ దినం (నేషనల్ హానెస్టీ డే)' పాటించుట జరుగుతున్నది. 'ది బుక్ ఆఫ్ లైస్' రచయిత యం. హిర్ష్ గోంబర్గ్ చొరవతో 30 ఏప్రిల్ 1789న నిర్వహించిన జార్జ్ వాషింగ్టన్ ప్రథమ వార్షికోత్సవానికి గుర్తుగా 30 ఏప్రిల్‌న 'జాతీయ నిజాయితీ దినం' జరుపుకొనుట ఆనవాయితీ అయ్యింది. నిజాయితీ మాత్రమే మానసిక శారీరక ఆరోగ్య ప్రదాత అని నమ్ముదాం.

ఒక అబద్ధాన్ని కప్పివుంచడానికి వంద అబద్ధాలు ఆడాల్సి వస్తుంది. దీనితో మానసిక ఒత్తిడి/ఆందోళన పెరిగి నిద్ర దూరం అవుతుంది. నిజాయితీ జీవితాంతం మనల్ని కాపాడే రక్షణ కవచం వలె పని చేస్తుంది. కర్షణీయమైన వ్యక్తిత్వ ముఖ్య లక్షణాలుగా నీతి, నిజాయితీ, కరుణ, సానుభూతిసహానుభూతి, కృతజ్ఞతాభావం, వినయ సంపన్నత, ఓపిక, సహనశీలత, స్వీయ అవగాహన, సమస్యలను అధిగమించే సామర్థ్యం, సానుకూల దృక్పథం, విజ్ఞాన వివేకాలు, నిగ్రహం, నిస్వార్థత, ధైర్య సాహసాలు, నాయకత్వ లక్షణాలు, అంకితభావం, ఆత్మ విశ్వాసం మొదలగునవి ప్రముఖంగా పేర్కొనబడినవి. నిజాయితీపరులు ఆరోగ్యంగా, స్వచ్ఛమైన నవ్వులతో వర్థిల్లుతారు. నిజాయితీని సదా పాటించటానికి ప్రయత్నం చేయాలి. కొన్ని సందర్భాల్లో నిజాయితీ ప్రదర్శన కొందరి మనసులను నొప్పించే ప్రమాదం కూడా ఉంటుంది. నమ్మకం పెరగడానికి నిజాయితీ సహకరిస్తుందని మరువరాదు. బంధు మిత్రుల మనసు గెలవడానికి నిజాయితీ దోహదపడుతుంది. నిజాయితీపరుడు మరో నిజాయితీపరున్ని మాత్రమే ఆకర్షిస్తాడు. స్నేహితులను దగ్గరకు చేర్చే లక్షణం నిజాయితీకి ఉంటుంది.

# ఫెయిలైనా అవకాశాలు ఎన్నో... స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులలో చేరొచ్చు



డా.అట్ల శ్రీనివాస్‌రెడ్డి
9703935321

జీవితంలో తిరిగి పొందలేనివి రెండే రెండు అవే ఒకటి కాలం, రెండోది ప్రాణం. క్షణికావేశంలో తీసుకొనే నిర్ణయాలు జీవితాన్ని ప్రభావితం చేస్తాయి. భారతదేశ విద్యావ్యవస్థలో పదవ తరగతి ఒక మైలురాయి. తన జీవన ప్రయాణంలో మొట్టమొదటి మెట్టు పదవతరగతి ఫలితాలు. విద్యార్థి ఒక గమ్యాన్ని ఎంచుకోవడంలో ఈ పది ఫలితాలు దోహదం చేస్తాయని, ఫలితాల ఆధారంగా లక్ష్య నిర్ధారణ చేసుకోవాలి.

పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయనో, అనుత్తీర్ణులయ్యామనో బాధపడొద్దు. మార్కులు, ర్యాంకులే ప్రధానం కాదు. ప్రపంచంలో లక్ష్యాలేన్నో ఉన్నాయి. అందులో మనమూ ఒకటి సాధిద్దాం. ఒక సమిధలా వెలుగుదాం. ప్రపంచానికి ఒక వెలుగును ప్రసాదిద్దాం. గెలుపుకు తుదిమెట్టు అంటూ ఏదీ ఉండదు, ఓటమి అన్నది ఎప్పుడూ అపాయకారి కాదు. మన కు ఈ రెంటిని సాధించాల్సిన దానికి కావాల్సింది మనోధైర్యం, ఆత్మ విశ్వాసం, పట్టుదల.

**దేశంలో పెరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలు**

**మార్కులు కాదు.. విజ్ఞానం ముఖ్యం:**విద్యార్థులకు మార్కులు కాదు.. విజ్ఞానం ముఖ్యమనే విషయాన్ని తల్లిదండ్రులు గ్రహించాలి. తల్లిదండ్రులు పిల్లలపై ఒత్తిడి పెంచకూడదు. పిల్లలపై ఫలితాలు వచ్చే సమయంలో ఓ కన్నేసి ఉంచాలి. అధ్యాపకులు కూడా మార్కులు తక్కువగా వచ్చే విద్యార్థులను చిన్నచూపు చూడకూడదు. మార్కులు తక్కువవచ్చినా, ఫెయిల్ అయి నా విద్యార్థులు డిప్రెషన్‌కు గురి కాకూడ దు.

**ప్రతిభకు మార్కులు కొలమానం కాదు:** విద్యార్థుల ప్రతిభకు మార్కులు కొలమానం కానే కాదు. మార్కుల ఆధారంగా వారి తెలివితేటలను కొలవకూడదు. ప్రపంచంలోని మేధావులంతా మార్కులేమీ సాధించినవారు కాదు. పిల్లల చదువులను, మార్కులను తల్లిదండ్రులు వంశ ప్రతిష్టగా భావిస్తుంటారు. ఇది తప్పు. విద్యాసంస్థల యాజమాన్యాలు మార్కుల కోసం పిల్లలపై ఒత్తిడి పెట్టకూడదు.

**స్థాయికి మించి లక్ష్య నిర్ధారణ:** స్థాయికి మించి లక్ష్యాలను పెట్టుకోవడం వాటిని చేరుకోలేక, ఏం చేయాలో తెలియక, చెడు ఆలోచనలు మనసులో చేరడం మూలంగా ఆత్మహత్యల ఆలోచనలు పెరిగిపోతూ ఉంటాయి.

**విద్యార్థులకు ఉన్న అవకాశాలను తెలియజేయాలి:** పదవ తరగతి ఫెయిల్ అయిన వారికి ఓపెన్ స్కూల్ తెలంగాణ ద్వారా చదువుకోవడానికి మంచి అవకాశం ఉంది. పదవ తరగతి ఫెయిలైన విద్యార్థులకు విద్యాసంవత్సరం నష్టపోకుండా అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ద్వారా తిరిగి ఉత్తీర్ణత పొందే అవకాశాలున్నాయనే నమ్మకాన్ని కలిగించాలి.

పదవ తరగతి ఫలితాల ప్రకటన కంటే ముందే పాఠశాలలో ఒక రోజు తల్లిదండ్రులు, విద్యార్థులతో సమావేశం నిర్వహించి, ఏ విద్యార్థి అధైర్యపడకూడదని, నిరుత్సాహానికి గురికావద్దని, తాము అండగా ఉన్నామని ఉపాధ్యాయులు విద్యార్థులకు భరోసా ఇవ్వాలి. తల్లిదండ్రులు తమ పిల్లల గురించి అత్యధిక అంచనాలను కలిగి ఉండకూడదని, వారి వాస్తవిక స్థాయిని తల్లిదండ్రులు గుర్తించేలా అవగాహ న పర్చాలి.

**సప్లిమెంటరీ పరీక్షలకు సన్నద్ధతతో మానసిక ధైర్యం:** ఫలితాలు విడుదలైన మరుసటి రోజు నుండే సప్లిమెంటరీ పరీక్షలకు విద్యార్థిని సన్నద్ధం చేయగలిగితే విద్యార్థి లో మానసిక ధైర్యం పెరుగుతుంది. సబ్జెక్టు ల వారీగా ఫెయిలైన విద్యార్థులను గుర్తించి పాఠశాలల్లో ప్రత్యేక తరగతులను నిర్వహించాలి. ఇందుకోసం పాఠశాలలో సంబంధిత సబ్జెక్టుల ఉపాధ్యాయులు, అనుభవజ్ఞులైన పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు, ఉన్నత విద్యావంతులైన స్థానిక యువత సహకారంతో ప్రత్యేక తరగతులు నిర్వహించాలి. ఒక్కొక్క సబ్జెక్టుల్లో ఫెయిల్ కావడాని కి గల కారణాలను విశ్లేషించి, పునర్బోధన ద్వారా పునరభ్యాసం కల్పించాలి. తక్కువ గ్రేడ్ వచ్చిందని నిరుత్సాహపడే విద్యార్థుల కోసం రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ గురించి తెలియజేసి దరఖాస్తు చేయించాలి.

**స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులతో బతకగలమన్న భరోసా:** విద్యార్థతలను బట్టి స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల్లో అవకాశం ఉంటుంది. పదవ తరగతిఫెయిల్ అయిన వారికి స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల్లో చేరడానికి అవకాశాలు ఉన్నాయి. ఈ కోర్సులతో స్వతహాగా ఎవరిపై ఆధారపడకుండా బతకగలమన్న భరోసా ఉంటుంది.

**ఆందోళన, ఒత్తిడిలు దూరం కావాలి:** పాఠశాల విద్యాగమనంలో పబ్లిక్ పరీక్షలు ఒక మజిలీ వంటివి, భవిష్యత్తులో ఇలాంటి పరీక్షలు ఎన్నో రాయాల్సి ఉంటుంది. పది పరీక్షల గురించి ఏ విద్యార్థి కూడా ఒత్తిడి, ఆందోళన, కుంగుబాటులు దూరం చేసుకోవాలి. పరీక్షల కన్నా జీవితం చాలా విలువైందని, జీవితం గొప్పతనాన్ని గుర్తించాలి. విద్యార్థుల్లో సానుకూల దృక్పథాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, జీవితం పట్ల నమ్మకాన్ని పెంచుకొని భవితకు బాటలు సుగమం చేసుకోవాలి.

**పాఠశాలల్లో కౌన్సెలింగ్ కేంద్రాలు:** పాఠశాల ల్లో విద్యార్థుల కోసం కౌన్సెలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. కౌన్సెలింగ్ కేంద్రంలో ఒక్క సైకాలజిస్టును నియమించాలి. పిల్లల మానసికతత్వమును బట్టి పిల్లల్లో ఆత్మవిశ్వా సం నెలకొల్పడానికి అవకాశం ఉంటుంది. వీటిద్వారా ఉత్తీర్ణతా ప్రమాణాలను, నాణ్యతను పెంచడం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించడం, ఫెయిల్ అయిన వారిని గుర్తించి వీరిని ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్, ఓపెన్ డిగ్రీ కోర్సులలో చేర్పించడం, చదువులో వెనుకబడిన విద్యార్థులను వృత్తివిద్యా కోర్సుల వైపు ప్రేరేపించి జీవన నైపుణ్యాలను పెంపొందించడం జరుగుతుంది.

విద్యార్థులు నిరాశకు లోనుకాకుండా, మానసిక దృఢత్వంతో సాధించాలనే కసిని పెంచుకోవాలి, పరీక్షలలోని మార్కులే జీవితానికి ప్రామాణికం కాదని, మానసిక ధైర్యాన్ని కోల్పోకుండా సమస్యకు ఎదురొడ్డి నిలిచినపుడే జీవితానికి సార్థకత చేకూరి ఉన్నత శిఖరాలకు చేరుకోగలుగుతారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు



ప్రజాపక్షం/ నల్లగొండ: జిల్లా అధికారుల పేర్లు చెప్పి అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్‌పి చందనాదీప్తి హెచ్చరించారు. జిల్లాలో కొంతమంది వ్యక్తులు వడ్డీ ఆశ చూపి పెద్ద మొత్తంలో ప్రజల నుం డి డబ్బులు సేకరించి మోసాలకు పాల్పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాగే ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లాంటి వాటిలో ఫేక్ ఐడిలు క్రియే ట్ చేసి ఉన్నత అధికారుల పేర్లు చెప్పుతూ డ్యూటీ ట్రాన్స్‌ఫర్ మీద వేరే వద్దకు వెళ్తున్నామ్ ఇంట్లో ఫర్నిచర్ సామన్లు తక్కువ ధరకు ఇస్తాము అం టూ మోసాలకు పాల్పడుతున్నారు అలాంటి వాటికి స్పందిచకూడదని అ న్నారు. ఇంకా జిల్లాలో కొన్ని స్వచ్ఛంద సంస్థలుకు చెందినవారు, కుల సం ఘాలు, ఇతర ఆర్గనైజేషన్ పేర్లు చెపుతూ తమ స్వలాబాలకు, వ్యక్తి గత అ వసరాలకు వివిధ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారిని ఆసరాగా చేసుకొని వారి నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలిసింద ని, ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న మధ్య వర్తులను నమ్మి మోసపోవద్దని, ఏదైనా సమస్య ఉంటే నేరుగా సంబంధిత అధికారుల వద్దకు రావలసిందిగా కోరారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడేవారు ఎంతటి వారైనా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఇకనుంచి అలాంటి చర్యలకు పాల్పడి ఇబ్బందులకు గు రి కావద్దని పేర్కొన్నారు.

## రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం: ఎఐవైఎఫ్



ప్రజాపక్షం / వలిగొండ: భారతదేశంలో రాజ్యాంగం పునాదిలా నిలిచింది. లౌకిక విలువలు, సాహిత్యం అనే అంశంపై సెక్యులర్ రైటర్స్ ఫోరం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎబివిపి కార్యక ర్తలు చేసిన దాడిని ఖండించారు. ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ బిజెపి ప్రభుత్వం ఈ పది సంవత్సరాల కాలంలో అనేకమైన చట్టాలను మార్పులు చేస్తూ చివరికి ఈ ఎన్నికలలో బిజెపి ప్రభుత్వం మరోసారి గద్దెనెక్కి రాజ్యాంగాన్ని తీసివేయాలని కుట్ర పన్నుతు న్నారని అన్నారు. ఈ పది సంవత్సర కాలం లో మేధావులపైన, కవులపైన దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలపైన అనేకమైన దాడులు చేస్తున్నదని అన్నారు. వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయంలో జరిగిన సమూహ సదస్సుపై ఎబివిపి కార్యకర్తలు సదస్సులోకి దూసుకొచ్చి రచయితలపైన, మేధావులపైన వారి ప్రసంగాలను అడ్డుకొని, వారి వద్ద ఉన్న పుస్తకాలను గుంజుకొని వారిపై దాడులకు పాల్పడిన ఫాసిస్టు అల్లరి మూకలైన ఎబివిపి కార్యకర్తలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## యూనియన్ బ్యాంకు ఎటిఎంలో చోరీ

ప్రజాపక్షం / కోదాడ రూరల్: మండలంలోని గుడిబండ గ్రామంలోని యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎటిఎం చోరీ కలకలం శనివారం రాత్రి చోటుచేసుకుంది. సోమవారం కోదాడ రూరల్ పోలీసులు, బ్యాంకు సిబ్బంది తెలిపిన వివరాల ఆదివారం సెలవు కావడంతో ఎటిఎంలో రూ.10లక్షల నగదు పెట్టి అధికారులు వెళ్లిపోయారు. కాగా వినియోగదారుల వివిధ అవసరాల నిమిత్తం రూ.1,82,000లు నగదును డ్రా చేశారు. ఈ క్రమంలోనే శనివారం రాత్రి ఓ ఘరానా దొంగ ఎటిఎంలోకి చొరబడ్డాడు. గ్యాస్‌కట్టర్‌తో కట్‌చేసి డబ్బులు బయటకు తీసే క్రమంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా రూ.8లక్షల 12వేలు కాలి బూడిద అయిపోయాయి. కట్టర్ వినియోగించే క్రమంలోనే ఈ షార్ట్ సర్క్యూట్ ఏర్పడిందని పోలీసులు భావిస్తున్నారు. దొంగ ఎటిఎంలోకి ముందుగా ప్రవేశించిన సమయంలో అక్కడ ఉన్నటువంటి సిసి కెమెరాలపై గ్యాస్ కట్టర్‌తో కట్ చేయడంలో విజువల్స్ కనపడకుండా పోయాయి. ఎటిఎం ఓపెన్‌చేసే క్రమంలో డేంజర్ సైరన్ సైతం కట్టర్‌తో కట్ చేయడంతో డేంజర్ సౌండ్ కూడా బయటకు రాకుండా దొంగ జాగ్రత్త పడ్డాడు. బ్యాంకు అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పూర్తి స్థాయిలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నట్లు రూరల్ ఎస్ఐ అనిల్‌రెడ్డి తెలిపారు. భారీ మొత్తంలో నగదు కాలి పోవడంతో మిగతా ఎటిఎంలలో పూర్తిస్థాయిలో భద్రత కల్పించాలని బ్యాంకు ఖాతాదారులు కోరుతున్నారు.

## తనిఖీలో నార్కోటిక్ డాగ్ రోలెక్స్

ప్రజాపక్షం / సూర్యాపేట రూరల్: పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా డబ్బు, మద్యం, విలువైన వస్తువులు, డ్రగ్స్ వంటి అక్రమ రవాణా జరగకుండా నిలువరించేందుకు జిల్లా పోలీసులు మండల పరిధిలోని సమీపంలో 65వ జాతీయ రహదారిపై అంతర్ జిల్లా సరిహద్దు వద్ద జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాలతో నార్కోటిక్ డాగ్ రోలెక్స్‌తో వాహనాలను తనిఖీ చేశారు. రోలెక్స్ డాగ్ డ్రగ్స్‌ను గుర్తించడంలో నైపుణ్యం కలిగి ఉంటాయి. గతంలో ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో ప్రతిభ చూపిన నార్కోటిక్ విభాగంలో డాగ్ రోలెక్స్ బహుమతి పొందింది.

## వాడవాడనా మేడే జరపాలి



ప్రజాపక్షం / ఆలేరు : మే 1వ తేదీన ఊరురా వాడ వాడన మేడే కార్యక్రమాలు విజయవంతంగా జరపాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలో పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ వాడవాడనా మేడే జెండాలు ఎగరవేసి కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం పైన పోరాటాలను కొనసాగించి ప్రధానమంత్రి మోడీ ఎన్‌డిఏ ప్రభుత్వం కార్మిక చట్టాలను కార్మిక నాయకులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పల్లె వెంకటయ్య, కొరటూరి శీను, ఉప్పలయ్య, చంద్రయ్య, బీరయ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపు కోసం శ్రమించాలి

బూత్ కమిటీ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా



ప్రజాపక్షం/ లక్ష్మీ దేవిపల్లి: మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ మరోసారి గద్దెనెక్కేందుకు కుట్ర చేస్తున్న బిజెపికి తెలంగాణలోను, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోను స్థానం లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా అన్నారు. సిపి ఐ జిల్లా కార్యాలయం, శేషగిరిభవన్ మీటింగ్ హాల్‌లో సోమవారం జరిగిన కొత్తగూడెం పట్టణ బూత్ కమిటీ సభ్యులు, బాధ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీల పొత్తును జనం ఆదరిస్తున్నారని, కాంగ్రెస్ కమ్యూనిస్టులవైపే జిల్లా ప్రజానీకం ఉన్నారని, ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయని, అవే ఫలితాలు వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో పునరావృతం అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. బిజెపిది ఈడి, ఐటి, కార్పొరేట్ శక్తుల బలమని ఇండియా కూటమిది ప్రజా బలమన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో గద్దెనెక్కితేనే పేద, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రఘు రామిరెడ్డి గెలుపు కోసం సిపిఐ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని, బిజెపి, బిఆర్ఎస్ వైఫల్యాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగట్టి ప్రజలను చైతన్యవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, గెద్దాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్‌కుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కెమెరాలు అమర్చాలి

సూర్యాపేట జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్



ప్రజాపక్షం / సూర్యాపేట కలెక్టరేట్: లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కెమెరాలు అమర్చాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫెరెన్స్ హాల్‌లో నోడల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే, అదనపు కలెక్టర్ రెవిన్యూ బిఎస్ లత లతో కలిసి మాట్లాడారు. అభ్యర్థుల ఉపసంహరణ అనంతరం పోటీలో నిలబడే అభ్యర్థుల ఖరారు కానుండటంతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను మరింత పకడ్బందిగా చేపట్టాలని సూచించారు. సువిధ పర్మిషన్లు వెంటనే ఇవ్వాలని, అభ్యర్థుల కొన్ని వాహనాలు పర్మిషన్లు, మరికొన్ని వాహనాలు ప్రచారం చేస్తే ఆ వాహనాలపై కేసులు నమోదు చేయాలని తెలిపారు. దిన పత్రికలు, సోషల్ మీడియాలలో వచ్చే వార్తలు, ప్రకటనలు గుర్తించి తగు చర్యలు చేపట్టాలని, నియోజకవర్గాల అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎన్నికల సిబ్బందితో తరుచుగా మౌలిక వసతుల కల్పనపై సమావేశాలు నిర్వహించుకోవాలని సూచించారు. గ్రామాల పోలీస్ వలంటరీలు, పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లకు సహాయసహకరాలు అందించాలని, వేసవి దృష్ట్యా అన్ని కేంద్రాల్లో చల్లటి త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ శిబిరాలు ఉండాలన్నారు. వెబ్ క్యాస్టింగ్ నిర్దేశించిన ప్రాంతాలలో ఉండాలని, క్రిటికల్ పోలింగ్ లోకేషన్స్‌లలో ఉండాలని, పోలీసులు, రెవిన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అదే విధంగా ఎంఎల్‌సి ఎన్నికల నోటిఫికేషన్ మే 2న విడుదలతో 9న నామినేషన్ల స్వీకరణ, 27న పోలింగ్, జూన్ 5న కౌంటింగ్ ఉంటుందని అన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ పోలిస్ సెక్టార్ అధికారులు కేంద్రాలను ముందుగా పరిశీలన చేయాలని, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి బృందాలు అభ్యర్థుల సమావేశాలు, ర్యాలీలు వీడియో తీయాలని, వాహనాల అనుమతులు పరిశీలించాలని సూచించారు. ఇప్పటికే క్రిటికల్ ప్రాంతాలు, కేంద్రాల్లో గట్టి నిఘా ఉంచామని, సెక్టార్ అధికారులు, పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.

### తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

జిల్లాలో తాగునీటి ఎద్దడిపై వేసవి యాక్షన్ ప్రకారం పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో తాగునీటి ఎద్దడి, చేపట్టాల్సిన నివారణ చర్యలపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మే నెలలో అధిక ఎండ తీవ్రత దృష్ట్యా జిల్లాలో ఎక్కడ కూడా తాగునీటి ఎద్దడి కలగకుండా మున్సిపల్, మండల అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా తహసీల్దార్లు, ఎంపీడీవో, అర్‌డబ్ల్యూఎస్ ఎఇ, పంచాయతీ కార్యదర్శులు చేపట్టే వివిధ పనుల నిధుల మంజూరుకై అధికారుల సంతకాలు ఉండాలని సూచించారు. హుజూర్‌నగర్, మేళ్లచెరువు, మఠంపల్లి మండలాల ప్రత్యేక అధికారులు తాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. సూర్యాపేట పట్టణంలోని 3, 4, 5 వార్డులలో తాగునీటి సమస్య కొంత ఉన్నందున మున్సిపల్ ట్యాంకర్స్ ద్వారా నీటిని సరఫరా చేయాలన్నారు. తాగునీటిపై ప్రజల అభిప్రాయాలను తీసుకోవాలని, మండల స్పెషల్ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం లోడింగ్, ఆన్‌లోడింగ్‌లను పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్ రెవిన్యూ బిఎస్ లత, ఎఎస్‌పి నాగేశ్వరరావు, ఆర్డీవో మధుసూదన్‌రాజు, ఆర్డీవో వేణు, డిఎఫ్‌వో సతీష్‌కుమార్, సిపివో కిషన్, డిఎఫ్‌వో రూపేందర్ సింగ్, డిఇవో అశోక్, ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎవో సుదర్శన్‌రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులుశ్రీనివాసరాజు,ఇడిఎం గప్పార్ పాల్గొన్నారు.

## భూ ఆక్రమణదారుల చెరలో వేములూరి ప్రాజెక్టు

సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు



ప్రజాపక్షం / గరిడేపల్లి: ఈ సంవత్సరం కరువు వచ్చి జలాశయాలు మొత్తం ఎండిపోయి ఉన్నందున ఇదే అదునుగా ప్రజలు, నాయకులు, అధికారులు ఎన్నికలలో బిజీగా ఉండి తమను ఎవరూ గమనించరని భావించిన భూఆక్రమణదారులు పెద్ద పెద్ద ప్లొక్లైన్‌లు, డోజర్‌లు పెట్టి చెరువులో మట్టిని తీసి జిల్లాలోని అన్ని చెరువులు, కుంటలను ఆక్రమిస్తున్న పట్టించుకునే నాథుడేలేడని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల సరిహద్దులో ఉన్న వేములూరి ప్రాజెక్టును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో డిండి ప్రాజెక్టు తరువాత రెండవ అతిపెద్ద ప్రాజక్టు వేములూరి ప్రాజెక్టు అని, మొత్తం ప్రాజెక్టు విస్తీర్ణం 1600 ల ఎకరాలు ఉండగా నేడు కనీసం వెయ్యి ఎకరాలు కూడా లేదని వందల ఎకరాల భూమిని ఆక్రమించిన ఇంత వరకు ఏ ఒక్కరిపై చర్యలు తీసుకోవడం కానీ ఆక్రమించిన భూములు స్వాధీనం చేసుకోవడం కానీ జరగలేదన్నారు. ఈ ప్రాజెక్టు గరిడేపల్లి, మఠంపల్లి, హుజూర్‌నగర్ సరిహద్దులలో ఉండి ఈ ప్రాజెక్టు కింద 5వేల ఎకరాల ఆయకట్టు వున్నదని, చెరువు పైన మోటార్ల సహాయంతో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మూడు మండలాల రైతులు వేల ఎకరాలు సాగు చేస్తూ రైతులు జీవిస్తున్నారన్నారు. ఆయా మండలాల పరిధిలో మత్స్య సహకార సంఘం కలదని వారందరూ చేపల వృత్తిపై ఆధారపడి వారి కుటుంబాలను పోషిస్తున్నారని, చెరువు ఆక్రమణపాలు అయితే వారి పరిస్థితి ఘోరంగా ఉంటుందన్నారు. చెరువులో ప్లొక్లైన్‌లు, డోజర్‌లు పనిచేస్తున్నప్పుడు అడ్డుకున్న మత్స్యకారులపై కూడా భూబకాసురులు, ప్లొక్లైన్ల బ్రోకర్స్ దౌర్జన్యం చేయడం నేరమని వారిపై వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకుని మత్స్యకారులను కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం వెంటనే ఈ విషయంపై చర్యలు తీసుకుని చెరువులు, కుంటలు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకుని లేనియెడల కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ప్రజలతో ఆందోళన కార్యక్రమాలు చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో మత్స్య సంఘం మాజీ అధ్యక్షుడు ఈద నాగేశ్వరరావు, జొన్నలగడ్డ తిరపయ్య, చైర్మన్ సైదులు, ఈద సతీష్, ఈద నాగయ్య, ఈద ప్రసాద్, పంగ రామకృష్ణ, షేక్ ఆదాం పాల్గొన్నారు.

## నల్లగొండ ఎంపి బరిలో 22 మంది

నామినేషన్ ఉపసంహరించుకున్న 9 మంది అభ్యర్థులు




ప్రజాపక్షం / నల్లగొండ ప్రతినిధి: నల్లగొండ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు నియోజకవర్గానికి 31 మంది అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చే శారు. సోమవారం ఉపసంహరణ గడువు ఉండటం తో 9 మంది అభ్యర్థులు తమ తమ నామినేషన్లు ఉపసంహరించుకోగా మిగిలిన 22 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనా తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మాణిక్‌రావు సూ ర్యవంశీ, జిల్లా ఎస్‌పి చందనాదీప్తిలతో కలిసి ఏర్పా టు చేసిన మీడియా ప్రతినిధులతో ఆమె మాట్లాడా రు. పోటీలో ఉన్న అభ్యర్థులందరికీ ఎన్నికల నిబంధనల ప్రకారం గుర్తులు సైతం కేటాయించినట్లు తెలిపారు. నల్లగొండ లోకసభ నియోజకవర్గం పరిధిలో మొత్తం 17 లక్షల 25,465 మంది ఓటర్లు ఉండగా, అందులో 8,80,453 మంది మహిళా ఓటర్లు, 8,44,843 మంది పురుష ఓటర్లు ఉన్నారని, 7739 మంది సర్వీస్ ఓటర్లు, 18 నుండి 19 సంవత్సరాల మధ్య వయసు ఉన్న, మొదటిసారి ఓటు హక్కు వచ్చినవారు 61,143 మంది, 85 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్ ఓటర్లు 9,592 మంది, దివ్యాంగ ఓటర్లు 33,890 మంది నమోదయ్యారని ఆమె వెల్లడించారు. 85 సంవత్సరాలు పైబడిన వారికి, అలాగే దివ్యాంగ ఓటర్లకు మే 3వ తేదీ నుండి హోమ్ ఓటింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని, ఇందుకుగాను ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు, ఒక్కో బృందానికి సూక్ష్మ పరిశీలకులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ మీడియా ప్రతినిధుల సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిప్యూటీ రిటర్నింగ్ అధికారి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆహార పదార్థాల కల్తీ నేరం

ఫుడ్‌సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ ఎం.సుమన్ కళ్యాణ్



ప్రజాపక్షం / యాదాద్రి భువనగిరి : ఆహార పదార్థాలను విక్రయించే ప్రతిఒక్కరూ ఫుడ్ లైసెన్స్‌లను తీసుకోవాలని ఫుడ్‌సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ ఎం.సుమన్ కళ్యాణ్, ఫుడ్‌సేఫ్టీ ఆఫీసర్ స్వాతిలు అన్నారు. భువనగిరి పట్టణంలోని రహదారిలో ఉన్న పలు హోటల్స్, రెస్టారెంట్లపై వారు సోమవారం ఆకస్మికంగా దాడులు జరిపారు. హోటల్స్ అపరిశుభ్రత గమనించి శుభ్రంగా ఉంచాలని లేనిచో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్ సుమారు 10 హోటల్స్, రెస్టారెంట్లను ఆకస్మికంగా తనిఖీ చేసారని వారికి 2 లక్షల 50 వేల రూపాయల వరకు జరిమానా విధించామని చెప్పారు. ఫుడ్‌సేఫ్టీ కమిషనర్ ఆదేశాల ప్రకారం ఎఫ్ఎస్ఎస్ఎఐ చట్టం ప్రకారం తినే ఆహార పదార్థాలకు సంబంధించి అన్ని రెస్టారెంట్, హోటల్స్, టీ స్టాల్స్, కిరాణా కొట్లు, రైస్ మిల్లులు, బేకరీలు, స్వీట్ హౌస్‌లు, పాల వ్యాపారులు చిన్న, పెద్ద వ్యాపారస్తులు అందరూ విధిగా ఫుడ్ లైసెన్సు తీసుకోవాలని అన్నారు. లైసెన్సులను ఆన్‌లైన్‌లో ఫోస్కోస్ యాప్ ద్వారా పొందవచ్చని అందుకు ఎవరికి డబ్బులు ఇవ్వరాదని సూ చించారు. అలాగే అమ్మే ఆహార పదార్థాలను ఎట్టి పరిస్థితులలో కల్తీ చేయరాదని కల్తీ చేసిన ఆహార పదార్థాలు అమ్మినట్లయితే చట్టరీత్యా నేరమని వివరించారు. అమ్మే ఆహార పదార్థాల ద్వారా ప్రజలు ఆరోగ్య రీత్యా ఏమైనా ఇబ్బందులు పడితే పడినట్లయితే బాధ్యత సంబంధిత యజమానులే వహించాల్సి వస్తుందని చెప్పారు. తయారు చేసే ఆహార పదార్థాలు, బయట నుంచి తెచ్చే ఆహార పదార్థాలు ఏవీ అయినా వాటిపై తయారు చేసిన తేదీ, ఎక్స్‌పైరీ తేదీ, కంపెనీ పేరు అడ్రస్, తప్పకుండా ఉండాలని చెప్పారు. తినే ప్రతి ఆహార పదార్థం ఎఫ్ఎఫ్ఎస్ఎస్ఐ గుర్తింపు పొంది ఉండాలనే ఆదేశాలను ఉల్లంఘించి ఎవరైనా ఫుడ్ లైసెన్స్ తీసుకొనట్లయితే, ఆహార పదార్థాలు కల్తీ చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా వారి షాపును కూడా సీజ్ చేస్తామని చెప్పారు. ప్రజలకు అందించే ఆహార పదార్థాలు పరిశుభ్రతతో, నాణ్యతా ప్రమాణాలు పాటించి విక్రయాలు చేయాలని చెప్పారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్



ప్రజాపక్షం / చౌటుప్పల్: కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్ ఆరోపించారు. 138వ మే డే దినోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరుతూ గోడ పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వర్గం అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను నరేంద్ర మోదీ కార్మిక వర్గం అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను నరేంద్ర మోదీ తుంగలో తొక్కారని విమర్శించారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ పేద ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. దేశ సంపదను ఆదాని అంబానీలకు ధారాదత్తం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ పదేండ్ల పాలనలో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటాయని తెలిపారు. పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి సామాన్య జనం నడ్డి విరిచారని గుర్తు చేశారు. యావత్ కార్మికలోకం నరేంద్ర మోదీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. మే 1న నిర్వహించే మేడే కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, మున్సిపాలిటీ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, నాయకులు ఉడత రామలింగం, బద్దుల సుధాకర్, రొండి నరసింహ, కొండూరి వెంకటేశం, టంగుటూరి రాములు, బెదరకోట యాదయ్య, గుడ్డబోయిన భాస్కర్, యాదయ్య, శీను తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీకి నిలువుటద్దం సంగబత్తుల వెంకటరెడ్డి

పాడే మోసిన సిపిఐ నేతలు బాగం, పోటు, ఎఐవైఎఫ్ కార్యకర్త కవాతుతో జనసేవాదళ్ నివాళి





ప్రజాపక్షం / ఖమ్మం : నిజాయితీకి నిలువుటద్దం సంగబత్తుల వెంకటరెడ్డి అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఆయన జీవిత కాలం పేదల పక్షాన పోరాడుతూనే ఉన్నారని ఆయన సేవలు, ఆయన పోరాడిన తీరు అజరామరమన్నారు. ఆదివారం మృతి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ సంగబత్తుల వెంకటరెడ్డి మృతదేహాన్ని సోమవారం సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ధనిక కుటుంబంలో జన్మించిన వెంకటరెడ్డి 300 ఎకరాల భూమిని పేదలకు పంచారని, 12 ఏళ్ల చిరు ప్రాయంలోనే ఎర్రజెండాను ఎత్తిన ఆయన 97 ఏళ్ల వయస్సులో తుదిశ్వాస విడిచే వరకు ఎర్ర జెండాను వీడలేదన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఏ పిలుపునిచ్చినా దానిని జయప్రదం చేసేందుకు ముందు వరుసలో నిలిచేవారన్నారు. సుదీర్ఘ కా లం జైలు జీవితం గడిపిన ఆయన సర్పంచ్‌గా రికార్డు మెజార్టీతో విజయం సాధించారన్నారు. సా యుధ తెలంగాణ పోరాటంలో మూడున్నర ఏళ్లు అజ్ఞాతవాసం గడిపారన్నారు. గైగొళ్లపల్లిని కమ్యూనిస్టు కోటగా తయారు చేయంలో ఆయన మహోన్నత పాత్ర నిర్వహించారని కొనియాడారు. గైగొళ్లపల్లిలో వెంకటరెడ్డి స్వగృహం నుంచి అంతిమ యాత్ర ప్రారంభమైంది. సిపిఐ నాయకులు వెంకటరెడ్డి పాడే మోసి కృతజ్ఞతాపూర్వక నివాళి అర్పించారు. దారి పొడవునా వందలాది మంది వెంకటరెడ్డి మృతదేహాన్ని చూసి కన్నీరు కార్చారు. వెంకటరెడ్డి అమర్ హై నినాదాలతో గైగొళ్ల పల్లి ప్రతిధ్వనించింది. సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలా నా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తదితరులు సంతాప సభలో మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ వెంకటరెడ్డికి ఆరవ ప్రాణమని పార్టీతో పాటు గైగొళ్లపల్లి గ్రామాన్ని కూడా అదే రీతిలో ప్రే మించే వారన్నారు. ఈ ప్రాంత గిరిజనుల అభివృద్ధి కోసం విశేష కృషి చేశారని వారు కొనియాడా రు. ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో జనసేవాదళ్ కార్యకర్త లు కవాతు నిర్వహించి వెంకటరెడ్డికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, మిడికంటి వెంకటరెడ్డి, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, ఎఐఎస్ఎఫ్ కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, సిపిఐ జిల్లా సమితి స భ్యులు గుండెపోంగు మల్లేష్ , వెంపటి సురేందర్, బాబు, కూసుమంచి మండల కార్యదర్శి భూక్యా నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై స్పందించాలి

ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా



ప్రజాపక్షం / కరీంనగర్ ప్రతినిధి: పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో కంట్రోల్ రూం సిబ్బంది ప్రతి రోజు 24 గంటలు నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు, ఐఎఎస్ అధికారి అమిత్ కటారియా ఆదేశించారు. సోమవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కంట్రోల్‌రూం ప నితీరును నోడల్ అధికారి నాగార్జున నుంచి అడిగి తెలుసుకున్నారు. సీ–విజిల్ యాప్ ద్వారా మొత్తం 128 ఫిర్యాదులు వచ్చాయని, 70 నిమిషాల్లో ఎస్ఎస్టీ టీంలను పంపించి తగి న చర్యలు తీసుకున్నామని నోడల్ అధికారి వివరించారు. అ దే విదంగా సువిధ ద్వారా 366 అనుమతుల కోసం అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు వచ్చాయని, 255 ధరఖాస్తులకు అనుమతులు ఇచ్చామని పేర్కొన్నారు. 1950 ద్వారా ఎన్నికాల్స్ వచ్చాయి. ఎన్నింటికి సమాధానం ఇచ్చారు. అని పరిశీలకులు అడిగి తెలుసుకున్నారు. మొత్తం 700 కాల్స్ రిసీవ్ చేసుకున్నామని, వాటికి సంబంధించిన అంశాలపై సమాదా నం ఇచ్చామని, ఓటర్ కార్డు, ఓటు హక్కుపై వివరాలను ఎప్పటికప్పుడు తెలుపుతున్నామని నోడల్ అధికారి పేర్కొన్నారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికలయ్యేంత వరకు కంట్రోల్ రూం సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని, ఏ సమయంలోనైనా ఏ కంప్లైంట్ వచ్చినా వెం టనే స్పందించాలని సూచించారు. ఈ మేర కు అధికారులకు సైతం సమాచారం అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమం లో కరీంనగర్, సిరిసిల్ల అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, పూజారి గౌతమి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ, కంట్రోల్‌రూం నోడల్ అధికారి నాగార్జున తదితరులున్నారు.

### అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు: కలెక్టర్

పార్లమెంటు ఎన్నికల బరిలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థులు మినహా మిగిలిన 24 మంది అభ్యర్థులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గుర్తులను కేటాయించారు. ఈ మేరకు సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అభ్యర్థుల సమక్షంలో గుర్తుల కేటాయిం పు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా మొదట 9 మం ది రిజిస్టర్డ్, అన్ రికగ్నైజ్డ్ పొలిటికల్ పార్టీల అభ్యర్థులకు గుర్తు లు కేటాయించారు. అనంతరం 15 మంది స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులను కేటాయించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనల ప్రకారం గుర్తులను కేటాయించామని పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని అభ్యర్థులు తప్పకుండా పాటించాలని సూచించారు. అభ్యర్థులకు కేటాయించిన గుర్తుల జాబితాను కలెక్టర్ చాంబర్ ఆవరణలో ప్రదర్శించారు. కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్లు ప్ర ఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, సిరిసిల్ల అదనపు కలెక్టర్ పూజా రి గౌతమి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్‌వో పవన్ కు మార్, కరీంనగర్, హుజురాబాద్ ఆర్డీవోలు కె.మహేశ్వర్, రమేష్ బాబు, పలువురు అధికారులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 18 దరఖాస్తులు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 18 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచొద్దు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ఫిర్యాదులను పెండింగ్లో ఉంచవద్దని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పోలిసు అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ కార్యాలయంలోవివిధసమస్యలపై వచ్చిన 11మందిఫిర్యాదు దారుల నుంచి ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించారు. సివిల్ వివాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని, ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా సీఐ, ఎస్ఐలు పరిశీలించి చట్టపరంగా పరిష్కరించాలన్నారు. బాధితులకు సత్వర న్యాయం చేయడానికే ప్రజా దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్పి పేర్కొన్నారు.

## ఉపాధి పనులు సద్వినియోగం



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** గ్రామాల్లో చేపడుతున్న ఉపాధిహామీ పనులు కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రఘురామకృష్ణ సూచించారు. బచ్చన్నపేట గ్రామంలో చేపడుతున్న ఉపాధిహామీ పనులను సోమవారం ఎంపీడీవో పరిశీలించారు. పని ప్రదేశంలో కల్పిస్తున్న మౌళిక వసతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కూలీలకు పని కల్పించే విధంగా ప్రదేశంలో రెండు సార్లు ఫోటోలు తీసినపుడే వారికే డబ్బులు జమఅవుతాయనితెలిపారు. ప్రతి ఒక్కరు ఆధార్‌కార్డును బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేయాలని సూచించారు. పని ప్రదేశాలలో తాగు నీరు తప్పకుండా తీసుకెళ్లాలని తెలిపారు. అలాగే గ్రామాలలో ఏర్పాటుచేసిన నర్సరీల్లో మొక్కల పెంపకంపై జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయితి సిబ్బందికి సూచించారు. పంచాయితి కార్యదర్శి దేవి ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యలపై ప్రత్యేక దృష్టి

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వాటిని త్వరితగతిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలు రెవెన్యూశాఖకు సంబంధించినవి 20, ఇతర శాఖలకు సంబంధించినవి 8, మొత్తం 28 దరఖాస్తులను జిల్ల కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జిలతో కలిసి స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఆర్‌డిఓ సత్యపాల్‌రెడ్డి, డిఆర్‌డిఓ శ్రీనివాస్‌కుమార్, డిఎంహెచ్ఓ అప్పయ్య, డిఎం సివిల్ సప్లయి రాంపతి, ఎస్‌సి కార్పొరేషన్ ఈడి తుల రవి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి విజయ చందర్, డిడబ్ల్యూఓ స్వర్ణలత, లినినా, ఎల్‌డిఎం రాజ్‌కుమార్, డిఈఓ పాణిని, డిసిఓ సర్దార్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## చెక్‌పోస్టుల తనిఖీ



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి:** స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్(ఎస్ఎస్‌టి) చెక్ పోస్టులను ఎన్నికల వ్యయ పరిశీలకులు రామ్‌కుమార్ గోపాల్ తనిఖీ చేశారు. సోమవారం లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో 16 మహబూబాబాద్ పార్లమెంటరీ పరిధిలోని 109 ములుగు అసెంబ్లీ నియోజకవర్గంలో మల్లంపల్లి వెల్తుర్లపల్లి క్రాస్‌రోడ్‌లోని స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్(ఎస్ఎస్‌టి) చెక్ పోస్టులను ఎన్నికల వ్యయ పరిశీలకులు రామ్‌కుమార్ గోపాల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు రామ్‌కుమార్ గోపాల్ ఎస్ఎస్‌టి సిబ్బందితో మాట్లాడుతూ పార్లమెంట్ లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని తనిఖీ చేసే సమయంలో వీడియో రికార్డింగ్ తప్పనిసరిగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఆర్‌ఓ విజయభాస్కర్, సబ్ ఇన్స్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్ఎస్‌టి సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నిఘా బృందాల తనిఖీలు ముమ్మరం



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:** రానున్న పార్లమెంట్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎన్నికల నిఘా బృందాలు సమర్థవంతంగా పని చేయాలని మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు సునీల్ కుమార్ అధికారుకు సూచించారు.సోమవారం దుబ్బాక అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని బోనాల,శివాజీ నగర్,అక్బర్‌పేట,భూంపల్లి,జక్కాపూర్,అనంత సాగర్‌ల వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టి చెక్ పోస్టులను తనిఖీ చేసి భూంపల్లి చెక్ పోస్టు వద్ద అనుమతులు లేకుండా ఆర్టీసి బస్సులో అక్రమంగా తరలిస్తున్న లక్ష రూపాయాల నగదును స్వాధీనం చేసుకోని సీజ్ చేశారు. అనంతరం దుబ్బాక ఏఆర్‌వో (ఐడివోసి) కార్యాలయంలో ఎన్నికల నిఘా బృందాలకు సమావేశాన్ని నిర్వహించారు.వారు మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అక్రమంగా నగదు,మద్యం రవాణా కాకుండా ప్రతి వాహనాన్ని ఎస్ఎస్‌టి చెక్ పోస్టుల వద్ద ప్రత్యేక బృందాలచే తనిఖీలను నిర్వహించాలని అదేశించారు.దుబ్బాక ఏఆర్‌వో,జిల్లా కలెక్టర్ (లోకల్ బాడీస్) గరిమా అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్ పరిశీలన



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలోని స్ట్రాంగ్ రూమ్, క్రిటికల్ పోలింగ్ ప్రదేశాన్ని రాజకీయ పరిశీలకులు బండారి స్వాగత్ రణవీర్ చంద్ (ఐఏఎస్) సోమవారం సందర్శించారు. అనంతరం పాలకుర్తిలోని ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ కేంద్రాన్ని వారు పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికల్లో చేసిన ఏర్పాట్లను వారు అధికారులను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట అడిషనల్ కలెక్టర్, పాలకుర్తి ఏఆర్‌వో రోహిత్‌సింగ్, వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య, తహశిల్దార్ వెంకటేశం, పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్ఐ సాయి ప్రసన్నకుమార్ ఉన్నారు.

# ఎన్నికల్లో అధికారులే కీలకం

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి




**ప్రజాపక్షం / సంగారెడ్డి ప్రతినిధి:** పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో సెక్టోరియల్ అధికారులదే కీలక పాత్రని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి , సాదారణ పరిశీలకులు జి గోపాల్ జీ తివారి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిది సెక్టోరియల్ అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో సజావుగా నిర్వహించడంలో సెక్టార్ల అధికారులు కీలక వ్యక్తులన్నారు. తమ విధులను సమర్ధవంతంగా పూర్తి భాద్యతతో నిర్వర్తించాలని, సూచించారు. పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. సెక్టార్ అధికారులు నిబద్ధతతో సమర్ధవంతంగా తమ విదులు నిర్వర్తించాలని సూచించారు. సెక్టోరియల్ అధికారి తమ పరిధిలో పోలింగ్ కేంద్రాలలో మౌళిక వసతులను కల్పనతో పాటు ఈవీఎంలు , పాట్లు హ్యాండ్ బుక్ పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. బ్యాలెట్ యూనిట్లు కంట్రోల్ యూనిట్లు పోలింగ్ కేంద్రాల్లో అమర్చడం ,మాకు పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చదివి తెలుసుకొని ఉండాలని సూచించారు. ఎన్నికలు విధులు నిర్వర్తించేందుకు వచేచ సిబ్బందికి ఎన్నికల రోజున తగు సూచనలు అందించాలని, తెలిపారు. ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి పంపిణి సిబ్బంది తరలింపులో ఏలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సెక్టోరియల అధికారులు కృషి చేయాలని కలెక్టర్ క్రాంతి తెలిపారు. ఏమైన అనుమానాలు, ఉన్నట్లయితే శిక్షకులచే నివృత్తి చేసుకోవాలని, ఎన్నికలు ప్రశాంతంగా సదువుగా జరిగేందుకు కృషి చేయాలని సూచించారు. ఎన్నికల పట్ల ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యంగా ఉండరాదని తప్పులు, జరిగితే పూర్తి భాద్యత వహించాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ పూర్తి అయ్యేవరకు తీసుకోవాలసిన అన్ని జాగ్రత్తల పట్ల మాకు పోల్ ఈవీఎంలు ,వివి ప్యాట్లను ఏలా అనుసందానం చేయాలి వంటి అన్ని అంశాలపై పవర్ పాయింటట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనర్లు వివరించారు. అదనపు కలెక్టర్ మాదురి,డీఆర్‌ఓ పద్మజా, రాణి ట్రైనీ కలెక్టర్ మనోజ్, అదికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సామల మల్లేశం మృతి తీరనిలోటు



**ప్రజాపక్షం/వరంగల్‌టౌన్ :** సిరిసిల్ల వాస్తవ్యులు ప్రముఖ కార్మిక నాయకులు సిపిఐ సీనియర్ నేత కామ్రేడ్ సామల మల్లేశం మృతి కార్మికోద్యమానికి తీరని లోటని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చేనేత కార్మికుల సమస్యలపై అనేక ఉద్యమాలను నిర్వహించినారని, తెలంగాణ రాష్ట్రంలో బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించి బీడీ కార్మికులకు అనేక హక్కులను సాధించి పెట్టిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. సిరిసిల్లలో నేతన్నల చైతన్యపరిచి లాల్ బావుటా చేనేత, పవర్లూమ్ కార్మిక సంఘాన్ని నిర్మాణం చేసి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడిన మల్లేశం సేవలు మరువరానివన్నారు. జీవితాంతం కార్మికుల ప్రయోజనాల కోసం అంకితభావంతో కృషిచేసిన మల్లేశం మరణం పట్ల వెంకట్రాములు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. పాలకులవిధానాలతో కార్మిక వర్గం అనేక సమస్యలను ఎదుర్కొంటున్నదని, హక్కుల సాధన కోసం కార్మిక వర్గం సంఘటితమై సమైక్యంగా పోరాటాలు నిర్వహించడమే వారికి నిజమైన నివాళులు అర్పించినట్లు కాగలదన్నారు.

## నిబంధనల మేరకే గుర్తుల కేటాయింపు

### వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పి. ప్రావీణ్య




**ప్రజాపక్షం /వరంగల్ ప్రతినిధి :** ఎన్నికల సంఘం నిబంధనల మేరకే గుర్తులను కేటాయించినట్లు 15 వరంగల్ ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గ రిట్నంగ్ అధికారి పి.ప్రావీణ్య తెలిపారు. నామినేషన్‌ల ఉపసంహరణ గడువు సోమవారం మధ్యాహ్నం ముగిసిన అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కేంద్ర సాధారణ ఎన్నికల పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్‌చంద్ సమక్షంలో రిటర్నింగ్ అధికారి అభ్యర్థులకు సింబల్స్(గుర్తుల) కేటాయించారు. అనంతరం ఎన్నికల్లో పోటి చేయనున్న అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారి సూచనలు చేస్తూ రాష్ట్రంలో గుర్తింపు పొందిన పార్టీలకు ప్రత్యేకంగా ఎన్నికల సంఘం గుర్తులు కేటాయించిందని, ఎన్నికల సంఘంచే గుర్తింపు పొందని, ఇండిపెండెంట్ అభ్యర్థులకు ఎన్నికల సంఘం సూచించిన నిబంధనల మేరకు తెలుగు అక్షరమాల ప్రామాణికంగా అభ్యర్థులకు గుర్తులు కేటాయించడం జరిగిందనిచ ఒకే గుర్తును ప్రతిపాదించిన ఇద్దరు అభ్యర్థులకు డ్రా పద్ధతిలో సింబల్ కేటాయించడం జరిగిందని, ఎన్నికల సంఘం సూచించిన గుర్తులలో నుండి ఇండిపెండెంట్ అభ్యర్థులకు గుర్తులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఆర్ ఓ సంధ్యారాణి, సహాయ ఆర్ ఓ శ్రీనివాస్, ఏ ఆర్ ఓ లు డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, రాధిక గుప్తా, పియూష్‌కుమార్, డిఎస్ వెంకన్న, రోహిత్ సింగ్, నారాయణ, వెంకటయ్య, మంగీలాల్, సీదం దత్తు, కె. వెంకటేశ్వర్లు, జిల్లా ఎన్నికల పోలీస్ నోడల్ అధికారులు, వివిధ పార్టీల నుండి పోటీలో ఉన్న అభ్యర్థులు, ప్రతినిధులు పాల్గోన్నారు.

## ఎంఎల్‌సి ఎన్నికకు సర్వం సిద్ధం



**ప్రజాపక్షం/జనగామటౌన్:** వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాలకు నిర్వహించే గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధంగా ఉన్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ తీరుపై పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 23,320 ఓటర్లు ఉండగా పురుషులు 14,862, మహిళలు 8,457 కాగా ఇతరులు 1 ఉన్నట్లు వివరించారు. జనగామలో 17 పోలింగ్ కేంద్రాలు, ఘన్‌పూర్ స్టేషన్లో 10 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. మే 27న పోలింగ్ నిర్వహిస్తామని, జూన్ 5వ తేదీన లెక్కింపు ప్రక్రియ ఉంటుందన్నారు. పార్టీ ప్రతినిధులు గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, కలెక్టరేట్ ఏవో రవీందర్, ఎన్నికల సెక్షన్ పర్యవేక్షకులు శ్రీనివాసరావు, వివిధ పార్టీల ప్రతినిధులు, కాంగ్రెస్ ప్రతినిధులు గంధమాల కమలాకర్, గుగ్గిళ్ల శ్రీధర్, సీపీఎం ప్రతినిధి బి వెంకట మల్లయ్య, బీజేపి ప్రతినిధి విజయ భాస్కర్, ఎన్నికల సెక్షన్ సిబ్బంది శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పాలనలో తెలంగాణకు అన్యాయం

### కరీంనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్

**ప్రజాపక్షం/ కమలాపూర్:** కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ఇస్తామని ఉత్తమాటలు, ఉద్దెర మాటలు ఇస్తే నమ్మి ఇప్పటికే ప్రజలు మోసపోయి గోసపడుతున్నారని, మళ్ళీ బిజెపి మాటలు నమ్మిమరోసారి ప్రజలు మోసపోతే ఇక్కడ చోటే భాయ్... రేవంత్ రెడ్డి, ఢీల్లీలో బడే భాయ్ నరేంద్ర కలిసి హైదరాబాద్ ను కేంద్ర పాలిత ప్రాంతం చేసేందుకు కుట్రలు చేస్తారని కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలం శనిగరంలో రోడ్ షో కార్యక్రమంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. బత్తినివానిపల్లి హనుమాన్, గోపాల్ పూర్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వినోద్ కుమార్ మాట్లాడుతూ.... నదుల అనుసంధానం పేరుతో బిజెపి కేంద్ర ప్రభుత్వం కొత్త నాటకానికి తెరలేపిందని, గోదావరి నీళ్ళను కృష్ణ నది మీదుగా కావేరి నదిలో కలిపి తమిళనాడు కు తరలించే కుట్రలు చేస్తుందని అన్నారు. తెలంగాణలో గోదావరి నీళ్ళను ఎత్తుకు పోవడానికి ఏమన్నా నరేంద్ర మోడీ సొమ్ము కాదని అన్నారు. నేను ఎంపిగా ఉన్నప్పుడు జాతీయ రహదారులు కూడా తీసుకువచ్చానని పేర్కొన్నారు. కానీ ఉప్పల్ దగ్గర రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని ఐదెళ్ళలో ఎంపిగా ఉండి బండి సంజయ్ పూర్తి చేయించలేకపోయారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండేళ్ళకు ఒక్క సీఎం మారుతాడు అని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు రద్దయ్యేది తెలిదని, ఎప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పడేది తెలువదని అన్నారు.

### బిజెపివి దొంగ మాటలు... కాంగ్రెస్‌వి గారడీలు

బిజెపివిదొంగ మాటలు అని... కాంగ్రెస్ గారడీ మాయలో పడి ప్రజలు మోసపోవద్దనిఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా మాజీ జడ్పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, టిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ పర్యాటక శాఖ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, రాష్ట్ర నాయకులు పరిపాటి రవీందర్ రెడ్డి, కమలాపూర్ ఎంపిపి తడకరాణి శ్రీకాంత్, జడ్పిటిసి కళ్యాణి లక్ష్మణ్ రావు, సింగిల్ విండో చైర్మన్ పేరాల సంపత్ రావు, సింగిల్ విండో డైరెక్టర్ సత్యనారాయణరావు, మాజీ సర్పంచులు లడే గోపాల్, పెండ్యాల రవీందర్‌రెడ్డి, కట్కూరి విజయ తిరుపతి రెడ్డి, పద్మ కుమారస్వామి తదితరులున్నారు.

## మేడే పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/రామాయంపేట:** మేడే దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి అయ్యవారు లక్ష్మణ్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలో కార్మిక సంఘాల నాయకులతో కలిసి మేడే పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం అనుసరిస్తున్న కార్మిక సంఘాల వ్యతిరేక విదానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. 29 కార్మిక చట్టాల పునరుద్దరణకై బీజేపిని ఓడించాలని, దేశాన్ని రాజ్యాంగాన్ని ప్రజలను రక్షించుకుందాం అని అన్నారు. లేబర్ కోడ్ రద్దు చేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. హమాలీ , ఆటో, ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తేవాలన్నారు. అంగన్‌వాడీ, ఆశా మద్యాహ్న బోజనం, గురుకుల, మోడల్ హాస్టల్, ఐకేపి కార్మికులకు 26వేల జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో భవన నిర్మాణ, హమాలీ, ఆటోయూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

# జన జాతరలా కదులుదాం..

### జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి క్రిష్టయ్య




**ప్రజాపక్షం/చిట్యాల:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న రేగొండ జన జాతర సభకు కాంగ్రెస్ కుటుంబ సభ్యులు ప్రజలు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో సోమవారం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి క్రిష్ణయ్య మాట్లాడుతూ నేడు భూపాలపల్లి జిల్లా రేగొండలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనజాతర సభను విజయవంతం చేయాలని భూపాలపల్లి జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి మతతత్వపు మలినత్వాలను ప్రజలు తుడ్చిపెట్టే విధంగా జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని, వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను వచ్చే నెల13 న జరిగే ఎంపీ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా ప్రజలను కోరారు. భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగ గెలిచి ప్రజలకు ఎన్నో సేవలు చేస్తున్నారని అలాగే కేంద్రంలో, రాష్ట్రంలో, వరంగల్ పార్లమెంటు స్థానంలో హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీని ఇచ్చి గెలిపించాలని ఓటర్లను శరణన్నారు. ఈ కార్యక్రమంలో దళిత కాంగ్రెస్ జిల్లా కన్వీనర్ ఏకు రవీందర్, వికలాంగుల జిల్లా కన్వీనర్ కొడారి సారయ్య, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి నేరెళ్ల సమ్మయ్య, నాయకులు చిలుముల రాజమౌళి, మహమ్మద్ నాసర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ఓ వజ్రాయుధం

### జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి క్రాంతి అన్నారు. సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని సీనియర్ సిటిజన్‌లు ట్రాన్స్ జెండర్లు వికలాంగులకు ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమన్నారు. ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలుసుకుని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈవీఎంలు ,వివి ప్లాట్‌ల ద్వార ఓటు వేసే విధానంపై వృద్దులు, ట్రాన్స్ జెండర్లు వికలాంగులకు అవగాహన కల్పించారు. 40 శాతం వికలాంగత్వం నుండి నడవలేని స్థితిల ఉన్న వికలాంగులకు నడవలేని స్థితిలో ఉన్న వయోవృద్దులకు ఇంటి వద్దనే ఓటుహక్కు వినియోగించుకుని సౌకర్యం ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. మే 13 జరిగే పార్లమెంట్ ఎన్నికల కోసం జహీరాబాద్ పార్లమెంటు నియోజకవరగం పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్‌లో వీల్ చైర్ ఏర్పాటు ర్యాంపుల ఏర్పాటు తాగునీరు, ఇతర మౌళిక వసతుల ఏర్పాటు కల్పించినట్లు తెలిపారు. 80 సంవత్సరాల పై బడిన నడవలేని స్థితిలో ఉన్న సీనియర్ సిటిజన్లకు ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునేఅ ఆయా వారి ఆయా పోలింగ్ స్టేషన్లో బిఎల్వోలు, నిర్ణత ప్రోపార్మాలు ఇప్పటికి దరఖాస్తులు స్వీకరించాన్నారు. పిడబ్ల్యుడి ఓటర్ల కోసం ఎన్నికల సంఘం సాక్ష్యం అనే ఆప్‌ను ప్రవేశపెట్టిందన్నారు. అండ్రాయిడ్ ఫోన్లో ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఓటు హక్కు వినియోగం కోసం దరఖాస్తు చేసుకోవలన్నారు. ఈ నెల 25 నుండి జిల్లాలోని ఓటర్లకు ఓటర్ స్లీపులు పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సాదారణ పరిశీలకుల గోపాల్ జి.తీవారి మాట్లాడుతూ పోలింగ్ శాతం పెంచాలని సూచించారు. అనంతరం సీనియర్ సీటిజన్స్ ట్రాన్స్ జెండర్లు ,వికలాంగులు, అధికారులు ఓటర్లతో ప్రతిజ్ఞ చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిడబ్ల్యు ఎస్సీ డెవలప్మెంటట్ అధికారి అఖిలేష్ రెడ్డి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన సీనియర్ సీటిజన్‌లు,వికలాంగులు పాల్గొన్నారు.

## మెదక్‌లో తొమ్మిది నామినేషన్లు ఉపసంహరణ

### రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ రాహుల్ రాజ్




**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:** పార్లమెంట్ ఎన్నికలు 2024 లో భాగంగా మెదక్ ఎంపీ స్థానానికి నామినేషన్లు దాఖలు చేసిన 53మంది అభ్యర్థులలో సోమవారం తొమ్మిది మంది అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకున్నారని జిల్లా రిటర్నింగ్ అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. నామినేషన్లు ఉపసంహరించుకున్న వారిలో ఇండిపెండెంట్ అభ్యర్థులు బద్రేశ్, తుమ్మలపల్లీ పృథ్వీరాజ్, బంగారయ్య, వారికొలు శ్రీనివాస్, మల్లికార్జున్, శ్రీనివాస్, మంతురి బాబు ఉండగా అనిల్ మొగిలి యుగతులసి పార్టీ అభ్యర్థి, తుపాకుల మురళీ క్రాంత్ తెలంగాణ రాజ్య సమితి పార్టీ అభ్యర్థులు నామినేషన్ ఉపహరించుకున్నాని తెలియజేశారు.

## ప్రకృతి వనాలపై కదిలిన యంత్రాంగం

ప్రజాపక్షం ఎఫెక్ట్




**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలంలో 25 గ్రామ పంచాయితీలలోపల్లెప్రకృతి వనం ఎండుతున్న చోద్యంగా చూస్తున్న అధికారులు అనే శీర్షిక ప్రజాపక్షం గురువారం వెలువడిన సందర్భంగా మండల ఏంపిడిఒ కృష్ణప్రసాద్ చొరవ తీసుకొని మండలంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కారోబార్‌లతో వేసవి కాలం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పల్లె ప్రకృతి వనం ఎండకూడదని, అవసరమైతే గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంక్ ను వాడుకొని మొక్కలను కాపాడాలని హుకుం జారీ చేశారు. అధికారులు వెంటనే వనంలో ఆకులు ఏరివేత, రొట్ట తవ్వకాలు మొక్కలకు నీళ్ల ఏర్పాటు చేశారు. స్థాని కులు హర్షం వ్యక్తం చేశారు.

# కవులు, రచయితలపై ఎబివిపి భౌతిక దాడి : కెయులో నిరసన



**ప్రజాపక్షం/హన్మకొండటౌన్:** కాకతీయ యూనివర్సిటీలో ఆదివారం కవులు, రచయితలు, కళాకారులపై ఏబీవీపీ చేసిన అరాచకపు భౌతిక దాడిని వామపక్ష, బహుజన విద్యార్థి సంఘాలు తీవ్రంగా ఖండించాయి. సోమవారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ప్లకార్డులు చేతబూని, ముఖానికి నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. కాకతీయ విశ్వవిద్యాలయంలో సెక్యులర్ రైటర్స్ ఫోరం సమూహం ఆధ్వర్యంలో కవులు, కళాకారులు, రచయితలు లౌకికత్వం సాహిత్యం అనే అంశంపై సెనెట్ హాలులో సదస్సు నిర్వహిస్తుంటే ఏబీవీపీకి చెందిన వారు లోపలకువెళ్లి సభా వేదికపై ఏర్పాటు చేసిన బ్యానర్‌ను చింపి, సభను, రచయితల ప్రసంగాలను అడ్డుకున్నారు. అంతేగాక కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్, కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత ప్రొఫెసర్ పసునూరి రవీందర్, నరేశ్‌కుమార్ సూఫీ, మెర్సీ మార్గరేట్ తదితరులను అసభ్య పదజాలంతో దూషిస్తూ భౌతిక దాడికి దిగడమే కాకుండా అక్కడి మహిళా రచయితలపైఅనుచితంగావ్యవహరించారన్నారు. ఇది పూర్తిగా భావ ప్రకటన విభిన్న దృక్పథాలపై, భావజాలంపై స్వేచ్ఛాయుత చర్యలు చేయకుండా దాడులకు పూనుకోవడం ఎంత వరకు సమంజసమన్నారు. ఇది మంచి పద్ధతి కాదన్నారు. విశ్వవిద్యాలయాల్లో ప్రశాంతమైన అకాడమిక్ వాతావరణంలో భావ ప్రకటనను ధ్వంసం చేసే విధంగా పూనుకుంటున్న ఏబీవీపీ చర్యలను విద్యార్థులు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, అన్ని వర్గాల ప్రజలు సైతం ముక్తకంఠంతో ఖండించాలన్నారు. పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి వెంకట్‌రెడ్డి, యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాదం తిరుపతి, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కేయూ రీసెర్చ్ స్కాలర్ నర్సింహారావు, ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బాషబోయిన సంతోష్, యూఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు రాజేష్, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి మీశ్రీనా సుల్తాన్ తదితరులుపాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఎఐఎస్ఎఫ్ మద్దతు



**ప్రజాపక్షం/బోథ్ :** ప్రస్తు తం కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎంపి అభ్యర్థిని ఆత్రం సుగుణ చిన్న కుమారుడు ఆత్రం సాయుధను ఏఐఎస్ఎఫ్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి తమ మద్దతును ప్రకటించారు. ఆత్రం సుగుణను భారీ మెజారిటీతో గెలిపించుకునేందుకు ఎఐఎస్ఎఫ్, సిపిఐ నాయకులు కట్టుబడి ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నాయకులు ఎల్.నరేష్, మున్సిఫ్, కృష్ణ, సుమేర్ పాషా, ఎన్.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే బిజెపిని గద్దె దించాలి

మే డే పోస్టర్ ఆవిష్కరణ

ఎఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు



**ప్రజాపక్షం/కోనరావుపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో ఎఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు ఆధ్వ ర్యంలో 138వ మే డే పోస్టర్‌ను కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మి కుల చట్టాలను తుంగలో తొక్కుతూ కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, 44వ కార్మిక చట్టాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశాన్ని రాజ్యాంగాన్ని కాపాడుకోవా లంటే ప్రజలు బిజెపికి ఓటుతో బుద్ధి చెప్పి కేంద్రంలో గద్దెదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రెసిడెంట్ అధ్య క్షుడు బైండ్ల శ్రీను, కార్యదర్శి బొల్లె బాబు, తైదల చంద్రయ్య, భద్ర ఆనంద్, తాటకార్ల రవి, తమ్మిశెట్టి హజరత్, బొల్లె దేవయ్య, దొబ్బల గంగారాం, తైదల మైసయ్య, తాటకార్ల చంద్రమౌళి, తదితర భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో బిఆర్ఎస్ ప్రచారం



**ప్రజాపక్షం/బోథ్ :** ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ తరపున ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆత్రం సక్కును ఈ ఎన్నికల్లో గెలిపిం చాలని కోరుతూ బోథ్ ఎంపిపి తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయ కులు మండలంలోని, టివిటి, పరుపుల పల్లె, కుచ్చిరాళ్ళ తాండ, నాగాపూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రజలు, మహిళలు కెసిఆర్‌పై అమితమైన ప్రేమతో కెసిఆర్‌కే మద్దతు తెలుపుతున్నారని అన్నారు. కెసిఆర్ సంక్షేమ పథకాలు నాడు చేసిన లాభాలు కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు తో నష్టాలు చేకూరుస్తుందని ప్రజలను అందకారంలోకి పంపుతుందని అన్నారు. ఆదివాసులు సహితం ఆత్రం సక్కుకే మద్దతు ప్రకటిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల క న్వీనర్ నారాయణ రెడ్డి, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, నాగాపూర్ మాజీ సర్పంచ్ కోవ సుమిత్ర,నాయకులు సురేందర్ యాదవ్, స త్యనారాయణ, మల్లెపూల సుభాష్, మునేశ్వర్ సోమన్న పాల్గొన్నారు.

## ధాన్నాం కొనుగోలు కేంద్రాల తనిఖీ

అదనపు కలెక్టర్ రాంబాబు



**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలంలోని తాటి పల్లి, చల్‌గల్ గ్రామాల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ పి. రాంబాబు సోమవారం రోజున తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతుల నుండి కొనుగోలు చేసే వరి పంటను నాణ్యత గల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కేంద్రం ఇంచార్జీలను ఆదేశించారు. కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్‌లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. కొను గోలు కేంద్రంలో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వేసవిలో ఉష్ణోగ్ర తలు పెరుగుతున్న తరుణంలో నీడ ఏర్పాటు చేయాలని, త్రాగునీటి సౌకర్యం కల్పించి, ఓఆర్ఎస్ ప్యాకేట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఆయన వెంట డిబిటిఎస్ వర ప్రసాద్, కేంద్రం ఇంచార్జీలు ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన కరీంనగర్ డిఇఒకు షోకాజ్ నోటీసు

ప్రజాపక్షం ఎఫెక్ట్

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** ఎన్నికల ప్రవ ర్తనా నియమావళి ఉల్లంఘిస్తూ అక్రమ బదలీకి పాల్పడిన కరీంనగర్ డిఇఒ జనార్దన్‌రావుపై రాష్ట్ర ఎన్నికల సంఘం సిఇఒ వికాస్ రాజ్ షోకాజ్ నోటీసు జారీ చేశారు. 'పునర్నియామ కంలో సామాజిక వివక్ష' పేరిట ప్రజాపక్షం దినప త్రికలో ఈ నెల 24న ప్రచురితమైన కథనానికి స్పందన లభించింది. సస్పెండ్ అయిన ఉపాధ్యాయుల పునర్నియామకాల్లో పక్షపాతంగా సామాజిక వివక్ష చూపారని, ఎన్నికల కోడ్‌లోనూ బదిలీలు చేపట్టారని కథనంలో వివరించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎన్ని కల కోడ్‌లో అక్రమంగా బదిలీ చేసిన వైనంపై డీటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్య దర్శులు డిఇఒ వ్యవహరించిన తీరుపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు తక్షణమే డిఇఒపై చర్యలు చేపట్టాలను మెమో ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు. కరీంనగర్ జిల్లా నగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న పి.శ్రీని వాస్ అనే ఉపాధ్యాయుడిని ఎస్సెస్సీ పరీక్షలో ఇన్విజిలేటర్‌గా విధులు నిర్వ హించలేదని కారణంతో డిఇఒ మార్చి 19 వ తేదీన పాఠశాల విధుల నుంచి సస్పెండ్ చేశారు. తదనంతరం జరిగిన పరిణామాలలో భాగంగా ఆ ఉద్యో గికి పాఠశాలను మారుస్తూ వీణవంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పున ర్నియామకం చేస్తూ ఏప్రిల్ 9 ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో ఎన్నికల నిబంధనావళి అమలులో ఉండగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శిగా పని చేస్తున్న ఒక ఉద్యోగి సస్పెన్షన్, పునర్నియామకం ఎలక్షన్ కమిషన్ మార్గ నిర్దేశకాలకు విరుద్ధంగా ఉందని డిటిఎఫ్ ఆరోపిస్తూ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. నిబంధనలు అతిక్రమించి డీఈవో ఫిజికల్ డైరెక్టర్ ఉద్యో గిని బదిలీ చేశారని డీటిఎఫ్ ఆరోపించింది. తన వ్యవహార శైలితో ఇప్పటికే పలు వివాదాలకు కారణమైన డీఈవో జనార్దన్‌రావుపై ఎన్నికల కమిషన్ తీసుకోబోయే చర్య కోసం పలువురు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# "పెద్దపల్లి" బరిలో 42 మంది

ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్

స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** లోక్ సభ ఎన్నికలలో 02 పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటు స్థానంలో 7 మంది అభ్య ర్థుల నామినేషన్ విత్ డ్రా చేసుకున్న అనంతరం పార్ల మెంట్ బరిలో మొత్తం 42 మంది అభ్యర్థులు ఉన్నట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో పెద్దపల్లి ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తాతో కలిసి ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు వారి సమక్షంలో గుర్తులను కేటాయించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు 63 మంది అభ్యర్థులు 109 సెట్ల నామి నేషన్ పత్రాలు సమర్పించారని , ఏప్రిల్ 26న నిర్వహిం చిన స్క్రూటినీ లో వివరాలు అసంపూర్తిగా ఉండి, ఈసి నిబంధనలు పాటించని కారణంగా 14 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలను తిరస్కరించామని తెలిపారు.పెద్ద పల్లి పార్లమెంటు స్థానంలో నామినేషన్ పత్రాలు ఆమోదిం చిన 49 మంది అభ్యర్థులలో ఏప్రిల్ 29న సోమవారం ఉప సంహరణ గడువు ముగిసే వరకు మొత్తం 7 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను విత్ డ్రా చేసుకు న్నారని తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత మొత్తం పెద్దపల్లి పార్లమెంటు స్థానంలో 42 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసే స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ పారదర్శకంగా గుర్తుల కేటాయింపు చేశామని తెలిపారు. తెలుగు అక్షరమాల ప్రకారం బ్యాలెట్ పేపర్ లో క్రమ సంఖ్య ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలి పారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీల కులు రావీష్ గుప్తా మాట్లాడుతూ ప్రతి ఎన్నికలకు నిబంధ నలు మారుతూ ఉంటాయని, ఎన్నికల సందర్భంగా మన మంతా తప్పనిసరిగా ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నిబం ధనలు తెలుసుకొని పాటించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో సమస్యలు ఉన్నట్లయితే వెంటనే ఫీడ్ బ్యాక్ అందించాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎటు వంటి ఫిర్యాదులు సలహాలు, సూచనలు ఉన్నప్పటికీ తనకు తెలియజేయాలని అన్నారు. అభ్యర్థులంతా తప్పని సరిగా సి విజల్ యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలని, సి విజల్ యాప్ ద్వారా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన లపై నేరుగా ఫిర్యాదు చేయవచ్చని, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారని పేర్కొ న్నారు. ఈ సమావేశంలో బరిలో ఉన్న అభ్యర్థులు, సంబం ధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**కోటి 15 లక్షలకు పైగా నగదు జప్తు**

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహిం చిన తనిఖీలలో ఇప్పటి వరకు కోటి 15 లక్షల 91 వేల 792 రూపాయలను జప్తు చేసి, వీటిలో కోటి 6 లక్షల 85 వేల 42 రూపాయలను విడుదల చేసినట్లు పెద్దపల్లి పార్ల మెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ సో మవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం అసెం బ్లీ సెగ్మెంట్ పరిధిలో 14 లక్షల 33 వేల 550 రూపా యలు సీజ్ చేయగా ఆధారాలను పరిశీలించి 5 లక్షల 83 వేల 800 రూపాయలను విడుదల చేశామని, మంథని అ సెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 6 లక్షల 81 వేల 830 రూపా యలు పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 10 లక్షల 5 వేల 500 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీ లించి పూర్తి స్థాయిలో సీజ్ చేసిన సొమ్ము విడుదల చేశా మని అన్నారు .ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 25 లక్షల 66 వేల 710 రూపాయలు నగదు, 28 వేల 600 రూపాయల విలువ గల 80 చీరలు సీజ్ చేయగా, సరైన ఆధారాలు పరిశీలించి 25 లక్షల 9 వేల 710 రూపా యలు, 80 చీరలను విడుదల చేశామని తెలిపారు. చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 5 లక్షల 49 వేల 200 రూపాయలు, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 40 లక్షల 96 వేల 772 , మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 12 లక్షల 58 వేల 230 రూపాయలు సీజ్ చేయ గా, ఆధారాలు పరిశీలించిన గ్రీవెన్స్ కమిటీ పూర్తి స్థాయి లో నగదును విడుదల చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలో ఇప్పటివరకు ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న తనిఖీ లలో భాగంగా సీజ్ చేసిన నగదు కోటి 15 లక్షల 91 వేల 792 రూపాయలలో సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ కోటి 6 లక్షల 85 వేల 42 రూపాయలను విడు దల చేసినట్లు, సరైన ఆధారాలు సమర్పించని కారణంగా 9 లక్షల 6 వేల 754 రూపాయలు విడుదల చేయలేదని ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

## సమీకృత మార్కెట్ సమస్యలకు చెక్



**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో నిర్మించిన సమీకృత మార్కెట్‌లోని స మస్యలను త్వరలో పరిష్కరిస్తానని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం రోజున ఉదయపు నడకలో భాగంగా ధర్మపురి పట్టణంలో పర్యటించారు. సు మారు రూ. నాలుగున్నర కోట్ల నిధులతో నిర్మిం చిన సమీకృత మార్కెట్‌ను అడ్లూరి సందర్శించా రు. క్రయ విక్రయాలు మార్కెట్ లోపల కాకుండా ఆరుబయట నిర్వహిస్తున్న రైతులను, వ్యాపారు లను కారణం అడిగి తెలుసుకున్నారు. లోపల ఏ ర్పాటు చేసిన గద్దెలు(ఫ్లాట్‌ఫారం) వ్యాపారాలకు అనుకూలంగా లేవని, అందుకే మార్కెట్ బయట ఎండలో అమ్మకాలు జరుపుతున్నామని వారు తెలిపారు. త్వరలోనే గద్దెల్ని తొలగించి క్రయ విక్రయాలకు అనుకూలంగా మార్చుతామని తెలి పారు. అంతకుముందు కళాశాల మైదానంలో స్థా నిక క్రీడాకారులతో కలిసి వాలీబాల్ ఆడారు. రా బోవు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గ డ్డం వంశీకృష్ణను గెలిపించాలని తద్వారా ఇటు రాష్ట్రంలో,అటు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉంటేనే అన్ని రంగాలను అభివృద్ధి చేసుకోవచ్చని అడ్లూరి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నా యకులు సంగనబట్ల దినేష్, వేముల రాజేష్, చి లుముల లక్ష్మణ్, జక్కు రవీందర్, చీపిరిశెట్టి రాజేష్, సింహరాజు ప్రసాద్, ఆశెట్టి శ్రీనివాస్, జె. సుముఖ్, స్థంభంకాడి గణేష్, సీపతి సత్యనారా యణ, అప్పం తిరుపతి శ్రవణ్ పాల్గొన్నారు.

# అత్రంకు అండగా ఉందాం

డిసిసి అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఉమ్మడి ఆదిలాబాద్ లోక్‌సభ ఎన్ని కలలో కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి అత్రం సుగుణ హస్తం గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని నిర్మల్ డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటిస్తూ హస్తం గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ తరుపున నిర్మల్ డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు ఎన్నికల ప్రచారం శంఖరావం పురించారు. వార్డు నెం.33 భాగ్యనగర్(రాధాకృష్ణ మందిర్) బంగల్ పేట్, మోతి నగర్, బాగులవాడ, గాయత్రీ నగర్, అగ్ర కాలనీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పలు వార్డుల్లో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీ లను గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేసిన 4 నెలలకే 5 హామీలను అమలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని, ప్రజ లు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం, విశ్వాసం ఉంచారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చా మని,రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణని గెలిపించుకొని, రాహుల్ గాంధీని ప్రధానిగా చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావుతో పాటు నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, ఎఎంసీ మాజీ చైర్మన్ చిలుక రమణ, పట్టణ అధ్యక్షులు నందేడపు చిన్ను, మహాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ కుడుకల గంగాధర్, మాజీ కౌన్సిలర్ తోట నర్సయ్య, గాంగోని బురాజ్, అప్పాల ప్రభాకర్, పరంకుశ వంశీ నయన్న గారి మురళి, మొయిన్, తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ

అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ధాన్యం కొనుగో లు ప్రక్రియ పకడ్బందీగా జరిగేలా అధికారులు చ ర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశిం చారు. సోమవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ కమాన్ పూర్ మండల కేంద్రం, గుండారం, రామగిరి మండలంలోని నాగేపల్లి, లద్నాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ నిబంధనల ప్రకారం ధాన్యం కొను గోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటి కప్పుడు ట్యాబ్ లలో నమోదు చేసి రైతులకు సకా లంలో చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు తరలించా లని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొను గోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే వరకు పూర్తి బాధ్యత ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వ హకులకే ఉంటుందని, అకాల వర్షాల కారణం గా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడిసిపోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకో వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయం



టిపిసిసి ప్రచార కమిటీ సంయుక్త కన్వీనర్ ఎంబడి.రాజేశ్వర్

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయం అని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటీ సంయుక్త కన్వీనర్ ఎంబడి.రాజేశ్వర్ అన్నారు. సోమవారం ఆయన నిర్మల్ పట్టణంలోని బోయివాడలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిలా బాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి అత్రం సుగుణ భారీ మెజార్టీతో గెలుస్తున్నారని ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని అన్నారు. కేంద్రంలో పది సంవత్సరాల బిజెపి పాలనలో ఒక్క సాగునీటి ప్రాజెక్టును కూడా నిర్మించలే దని ఇటు రాష్ట్రంలో పది సంవత్సరాల్లో బిఆర్ ఎస్ పార్టీ ప్రజల సొమ్మును పందుకొక్కుల తిన్నారని విమర్శించారు. బిజెపి, బిఆర్ఎస్ రెండు ఒక్కటేనని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఆదిలా బాద్ ఎంపిగా అత్రం సుగుణను భారీ మెజా ర్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బాణోత్ గోవింద్,సేవాదళ్ అధ్యక్షులు కే.రాజేశ్వర్,కిసాన సెల్ జిల్లా ఉపా ధ్యక్షుడు సూర్యకాంత్ కాంబ్లీ,ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షులు రాకేష్,పట్టణ కాంగ్రెస్ నాయ కులు డి.రవి కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే రాజ్యాంగ రక్షణ సాధ్యం



తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షుడు కోదండరామ్

**ప్రజాపక్షం/చిగురుమామిడి :** భారత రాజ్యాంగ రక్షణ కాంగ్రె స్‌తో మాత్రమే సాధ్యమని, నిరుద్యోగ సమస్య తొలగిపోవాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. సోమవారం కరీంన గర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో కోదండరాం మీడి యాతో మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి, భారత రాజ్యాంగ రక్షణ కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావడంతోనే సాధ్యమని వివరించారు. మహాకూ టమిలో బాగంగా కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ అభ్యర్థుల తరపున తాము ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. బిజెపి దేశంలో మతం పేరి రాజకీయం చేస్తూ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుం దని, దీనిని నిలువరించాలంటే కేంద్రంలో కాంగ్రెస్‌ను గెలిపించా లని పిలుపునిచ్చారు. పదేళ్లలో నిత్యావసరాలు ఆకాశాన్ని అంటా యిన ఉద్యోగాలు లేక నిరుద్యోగులు అవస్థలు పడుతున్నారని కోదండరాం గుర్తు చేశారు. చిగురుమామిడి వచ్చిన సందర్భంగా కోదండరాంకు ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానిం చారు. సమావేశంలో స్వరాజ్ ఇండియా పార్టీ జాతీయ అధ్య క్షుడు యోగేంద్ర యాదవ్, తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్య దర్శి ముక్కెర రాజు, టిజెఎస్ రాష్ట్ర యువజన కార్యదర్శి మోర గణేష్, టిజెఎస్ నాయకులు నీలవేణి రమేష్, ములుగు సతీష్, కాంగ్రెస్ పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షుడు కంది తిరుప తిరెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, కాంగ్రెస్ నాయకులు కవ్వంపెల్లి సంజీవ్, జిల్లెల్ల రమేష్ తదితరు లున్నారు.

# కరీంనగర్ డిఇఒ వింత వైఖరి

ఖాళీగా లేకున్నా ఎడి పోస్టుకు బాధ్యతలు కట్టబెట్టిన వైనం

నిబంధనలను పట్టించుకోని డిఇఒ

చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ జిల్లా విద్యాధికారి సిహెచ్ వి.ఎస్ జనార్దన్ పత్రికల్లో వ్యక్తిగా నిలి చిపోతున్నారు. వివాదాస్పదాల విషయంలో తగ్గేదేలే.. అని చెప్ప కనే చెబుతున్నారు. కరీంనగర్ జిల్లాలో ఇటీవలి కాలంలో పలు వివాదాస్పద నిర్ణయాలు తీసుకుంటూ విచిత్ర వైఖరి అవలంబి స్తున్న కరీంనగర్ జిల్లా విద్యాధికారి కార్యాలయంలోని మరో అంశం వెలుగులోకి వచ్చింది. తనకో న్యాయం ఇతరులకో న్యాయం అనే విధానాన్ని తన ధర్మంగా పాటించే జిల్లా విద్యాధి కారి సిహెచ్.వి.ఎస్ జనార్దన్‌రావు కార్యాలయంలో తన తర్వాత రెండవ స్థాయి అధికారి అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టును ఖాళీగా లేకున్నా ఆ బాధ్యతలను ఒక సూపరిండెంట్‌కు కట్టబెట్టడం ఆల స్యంగా వెలుగులోకి వచ్చింది. కరీంనగర్ జిల్లా విద్యాధికారి కార్యాలయంలో డి.మాధవి 2021 సంవత్సరం నుంచి అసిస్టెంట్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆ తదనంతరం వారికి పెద్దపల్లి జిల్లా విద్యాధికారిగా అదనపు బాధ్యతలు ఇవ్వడం జరి గింది. వారు కరీంనగర్ జిల్లా విద్యాదికారి కార్యాలయంలో ఏడిగా విధులు నిర్వహిస్తూ పెద్దపల్లి డిఇఒగా అదనపు బాధ్య తలు నిర్వహిస్తూ వస్తున్నారు. తన కింది స్థాయి అధికారి తనతో సమానంగా మరో జిల్లాకు అధికారిగా వ్యవహరించడం కరీంన గర్ జిల్లా విద్యాధికారి సిహెచ్‌విఎస్ జనార్దవన్‌రావుకు రుచించి నట్లు లేదు. ఈ క్రమంలో కరీంనగర్ జిల్లా విద్యాధికారి కార్యాల యంలో ఏడి పోస్టు ఖాళీగా లేకున్నా ఆ పోస్టు బాధ్యతలను తన కార్యాలయంలో పనిచేస్తున్న సూపరిండెంట్ నరసింహస్వామికి బాధ్యతలు అప్పజెప్పారు. ప్రస్తుతం ఆ ఇంచార్జి ద్వారానే బిల్స్ చేయించడం, కార్యాలయంలో ఫైల్ ప్రాసెసింగ్ చేయడం జరుగుతోంది. ఖాళీగా లేని ఒక పోస్టుకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పజెప్పడం అనేది నిబంధనలకు విరుద్ధం. సాధారణ ఫైల్ ప్రాసె సింగ్ కూడా చేయకూడని సందర్భంలో ఏకంగా ట్రెజరీ బిల్స్ ఆథరైజ్ చేయడం, ప్రాసెస్ చేయడం అనేది పూర్తిస్థాయిలో నిబంధనలకు వ్యతిరేకం. కాగా ట్రెజరీ అధికారులు ఎలా ఆమోదిస్తున్నారనేది ప్రశ్నార్థకం?

**నిబంధనలకు విర్దుద్ధం**

ఒకవేళ ఒక అధికారి ఎప్పుడైనా సెలవులో ఉన్నప్పుడు తాత్కాలి కంగా కింది వారికి అదనపు బాధ్యతలు అప్పజెప్పినా ఆ అధికారి సెలవు నుంచి మళ్లీ విధుల్లో చేరగానే ఆటోమెటిక్‌గా ఆ అదనపు బాధ్యతలు రద్దు అవుతాయి. కరీంనగర్ జిల్లా విద్యాధికారి కార్యా లయంలో మాత్రం ఒక అధికారి రెగ్యులర్ పోస్టులో ఉండగా ఆ అధికారాలను మాత్రం నిబంధనలకు విరుద్ధంగా మరో కింది స్థాయి ఉద్యోగి నిర్వహించడం విశేషం. ఇప్పటికే సస్పెండయిన ముగ్గురు ఉపాధ్యాయుల పునర్నియామకాల్లో ఇద్దరిని యథాస్థా నికి, మరొకరిని దూర ప్రాంతానికి బదిలీ చేయడం వివాదాస్పద మయ్యింది. అందులోనూ ఎన్నికల కోడ్ ఉల్లంఘించారు. ఇదే విషయమై పలు ఉపాధ్యాయ సంఘాల ఫిర్యాదు మేరకు డీఈ వోకు తాజాగా ఎన్నికల సంఘం నుంచి షోకాజ్ నోటీసు జారీ అయ్యింది. ఇటీవలె ఇంటి అద్దె పేరుతో ఇన్‌కంట్యాక్స్‌కు చెల్లిం చాల్సిన పన్నును ఎగ్గొట్టేందుకు దొంగ రశీదులు సృష్టించిన వైనం బయటపడింది. ఓ గెజిటెడ్ హెచ్ఎం విషయంలోనూ చర్యలు తీసు కోవడంలో తాత్సారం చేసిన విషయం వెలుగులోకి వచ్చింది. ఇన్ని వివాదాస్పద అంశాలకు కేంద్ర బిందువుగా ఉన్న కరీంనగర్ జిల్లా విద్యాధికారిపై జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెక్రటరీ ఏ విధమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## వేసవి క్రీడా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** జిల్లాలో ఉచితంగా అందించనున్న వేసవి క్రీడా శిక్షణను సద్వినియోగం చేసుకోవా లని కలెక్టర్ అనురాగ్ జయంతి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మే 3వ తేదీ నుంచి జూన్ 3వ తేదీ వరకు శిక్షణ కొనసాగనుం దని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వారి ఆ దేశాలతో జిల్లా యువజన క్రీడల శాఖ వారి ఆధ్వర్యంలో, రా జన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల పట్టణ ప్రాంతములో వేసవి క్రీడా శిక్షణ శిబిరములో భాగంగా మే 03 నుంచి జూన్ 3వ తేదీ దాకా జిల్లాలో నీ బాల బాలికలకు ఈ క్రింది క్రీడాంశాలలో ఉచితముగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ విభాగాల్లో కరాటే, యోగ, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, షటిల్ బాడ్మింటన్, క్రికెట్, బాస్కెట్ బాల్, విలు విద్య ఆర్చరీ కబడ్డీ, అథ్లెటిక్స్ లో శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. ఆయా క్రీడలో ఉదయము 6:00 గంటల నుంచి 8:00 గంటల వరకు అలాగే సాయంత్రం 5:00 గంటల నుంచి 7:00 గంటట వరకు ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నాన్ రెసిడెన్సియల్ సిరిసిల్ల పట్టణములోని రాజీవ్ నగర్, మినీ స్టేడియంలో కొనసాగుతాయని సూచించారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు 90594 65889, 7569207411లో సంప్రదించాలని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఏ రాందాస్ కోరారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం



**ప్రజాపక్షం/కుంటాల :** ప్రజా సంక్షే మమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని మాజీ జెడ్‌పి చైర్మన్ జుట్టు అశోక్ అన్నారు. సోమా వారం మండలంలోని పెంచికల పాడ్, విట్టాపూర్ గ్రామలలో ఉపాధి హామీ పని ప్రదేశంలో కూలీలకు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణ గెలుపుకు ప్రతి ఒక్కరు చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజవర్గంలో మిగిలిపోయిన అన్ని గ్రామాలకు సిసి రోడ్లు, అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తామని నియోజకవర్గం లోని అన్ని సమస్యలను పరిష్కరించేందుకు ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేస్తుందని చెప్పారు. ఈ కార్య క్రమంలో డిసిసిబి డైరెక్టర్ తూర్పాటి వెంకటేష్,నాయకులు బుచ్చన్న,భోజరాం పటేల్,సవ్వి అశోక్ రెడ్డి,గజ్జరాం తదితరులు పాల్గొన్నారు.

## అంతరాలు లేని సమాజం కోసం పరితపించేది కమ్యూనిస్టులే

సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ

వివిధ పార్టీల నుంచి భారీగా సిపిఐలో చేరిక



**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** దేశంలో అంతరాలు లేని సమాజం కోసం నిరంతరం పరితపించేది కమ్యూనిస్టులేనని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ అన్నారు. సోమవారం హన్మకొండ బాల సముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వివిధ పార్టీల నుండి సిపిఐలో భారీగా చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి నారాయణ ఎర్ర కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యలపై పోరాటాలు నిర్వహించి, వాటి పరిష్కారానికి కృషి చేసేది సిపిఐ మాత్రమేనని, ఇటీవల ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వేలాది మంది నిరుపేదలను సమీకరించి వేలాది గుడిసెలను వేయించిన చరిత్ర సిపిఐకి ఉందన్నారు. సిపిఐ చేస్తున్న ఉద్యమాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం అభినందించదగిన విషయమన్నారు. రానున్న రోజులలో జిల్లాకు రావాల్సిన విభజన హామీల అమలుకు, సమస్యల సాధనకు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.విజయ సారధి, హన్మకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర నాయకులు పంజాల రమేష్, ఎన్.అశోక్ స్టాలిన్, జిల్లా సహాయకార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, కొట్టెపాక రవి, రాసమల్ల దీనా, బాషబోయిన సంతోష్, కండె నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. కెయు ఇంజనీరింగ్ కళాశాల సమీప కాలనీవాసులు, పలువేల్పుల కాలనీవాసులు, జీఎంఆర్ గార్డెన్ వెనుకాల కాలనీ వాసులు సుమారు 50 కుటుంబాలు దామెర సుదర్శన్, అనురాధ, కృష్ణ కుమార్, మల్లఖార్జున్ ఆధ్వర్యంలో సిపిఐలో చేరారు.

## రైల్వే హమాలీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు బుచ్చన్నయాదవ్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** రైల్వే హమాలీ కార్మికులను కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం కరీంనగర్ మండలం తీగలగుట్టపల్లిలోని రైల్వేస్టేషన్ వద్ద గల రైల్వే హమాలీ కార్యాలయంలో మేడే పోస్టర్లు విడుదల చేశారు. ఈసందర్భంగా బుచ్చన్న యాదవ్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశంలో పది సంవత్సరాల పాలనలో పరిశ్రమలు మూతపడి కార్మికులను బజారున పడేసిందన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు కరువయ్యాయన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా పనిచేసిన బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు ఆయుధంతో తరిమి కొట్టాలన్నారు. కార్యక్రమంలో రైల్వేగూడ్స్ ట్రాన్స్‌పోర్ట్ హమాలీ అధ్యక్షుడు కాశెట్టి లక్ష్మయ్య, కార్యదర్శి గాండ్ల రమేష్, ఉపాధ్యక్షులు దాసరి ప్రభాకర్, డైరెక్టర్లు గండు మహేందర్, ఐత రఘుపతి, జెట్టి రాజు, బొడ్డు శంకరయ్య, గాండ్ల రవీందర్, తంగెళ్లపెల్లి రాజు, కాసెట్టి శ్రీనివాస్, తంగెళ్లపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మతతత్వ బిజెపిని ఓడిద్దాం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** మతతత్వ బిజెపిని ఓడిద్దామని ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్ అన్నారు. సోమవారం సిపిఐ మండల సమితి కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని హతమారుస్తున్న బిజెపి ప్రభుత్వానికి గుణపాఠం నెర్పే సమయం ఆసన్నమైందన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రైతులు, కార్మికులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. దేశంలోని నిరుద్యోగులను నట్టేట ముంచిన ప్రభుత్వం బిజెపి అన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికులు అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాసిందన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ కార్మికులందరూ ఐక్యమత్యంతో మేడే వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, సిపిఐ మండల సమితి కన్వీనర్ కందుల వెంకటేశ్వర్లు, అమరవరం గ్రామశాఖ కార్యదర్శి పడిగేపాటి సైదిరెడ్డి, మండల రైతు సంఘం కార్యదర్శి ముడెం ధనరాజ్‌రెడ్డి పాల్గొన్నారు.

## హక్కుల రక్షణకు ఏకంకావాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** హక్కుల రక్షణకు పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిని ఓడించేందుకు కార్మికులు ఏకంకావాలని ఎఐటియుసి ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవన్‌లో ప్రాంతీయ కౌన్సిల్ సమావేశం దంతాల రాంబాబు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక సంక్షేమ చట్టాల్లో 29 చట్టాల్లో నాలుగు లేబర్ కోడ్స్‌గా విభజించి, 15 చట్టాలను అడ్రస్ లేకుండా చేశారన్నారు. ఎనిమిది గంటల పని స్థానంలో 12 గంటల పని చేయొచ్చని నిబంధన తీసుకవచ్చి అడ్డు అదుపు లేకుండా కార్మిక వర్గానికి అన్యాయం చేసిందన్నారు. దీంతో కార్మికులు సెలవులకు నోచుకోవడం లేదన్నారు. ఓ పక్కా రైతు వ్యతిరేక చట్టాలను తీసుకవచ్చి భూమి నుండి రైతులను వెళ్ళగొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలతో భవిష్యత్‌లో రైతును మ్యూజియంలో చూసే పరిస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. మేడే కార్మిక వర్గానికి చరిత్ర కలిగిన మే నెలలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కార్మిక వర్గం హక్కులు, పనిగంటలను దృష్టిలో ఉంచుకోని ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. సమావేశంలో ఎఐటియుసి ప్రాంతీయ గౌరవ అధ్యక్షులు చామల అశోక్ కుమార్, టైలరింగ్ యూనియన్ అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్, రిక్షా యూనియన్ కార్యదర్శి వాడపల్లి వెంకన్న పాల్గొన్నారు.

# మరోసారి బిజెపి అధికారంలోకి వస్తే దేశానికి తీవ్రప్రమాదం



బిజెపిని ఓడిద్దాం.. కాంగ్రెస్‌ను గెలిపిద్దాం..

సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి

**ప్రజాపక్షం/యాదాద్రి :** భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరంగా మారిన బిజెపిని ఓడించాలన్న ఉద్దేశ్యంతో పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కమ్యూనిస్టుపార్టీ మద్దతు ఇస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి తెలిపారు. సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని బాలయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములుతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా పల్లా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాలు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రతో ప్రభుత్వ వ్యవస్థలను విచ్ఛిన్నం చేస్తుందన్నారు. లౌకికవాదానికి తూట్లు పొడుస్తూ మనువాద సిద్ధాంతాన్ని దేశంలో అమలు చేయడానికి బిజెపి యోచిస్తున్నదని ఆరోపించారు. బిజెపి నరేంద్ర మోదీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందిని అన్నారు. కేంద్రంలో మూడవ సారి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే దేశానికి ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడంలో భాగంగానే మోదీని ఈ ఎన్నికల్లో గద్దె దింపడానికి లౌకికవాదానికి కట్టుబడి ఉన్న కమ్యూనిస్టు పార్టీ ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉందన్నారు. ఇండియా కూటమిని అధికారంలోకి తీసుకురావడానికి దేశంలో సిపిఐ పార్టీ శక్తివంచన లేకుండా కృషి చేస్తుందన్నారు. పార్టీ ఆలోచన, సిద్ధాంతానికి అనుగుణంగా భువనగిరిలో క్షేత్రస్థాయిలోని పార్టీ శ్రేణులు ఈ ఎన్నికలో ఇండియా కూటమి బలపర్చిన కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి విజయం కోసం పనిచేయాలని దశ, దిశ నిర్దేశం చేశారు. త్వరలోనే పార్లమెంటు నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించి, నిజాం ఏలుబడి నుంచి తెలంగాణకు విముక్తి కల్పించిన రావి నారాయణరెడ్డి పోరాట స్ఫూర్తితో భువనగిరిలో మతతత్వ పార్టీని మట్టి కరిపించి ఇండియా కూటమి అభ్యర్థి విజయం కోసం పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. బిజెపి ఓటమే లక్ష్యంగా లౌకికవాద పార్టీలన్నీ ప్రజాస్వామ్య పరిరక్షణకు భువనగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి విజయం కోసం పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపికి ఓటు వేయడం అంటే ప్రజాస్వామ్యాన్ని, భారత రాజ్యాంగాన్ని మార్చమని మనం అంగీకరించినట్లు అవుతుందన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు యానాల దామోదర్‌రెడ్డి, బొలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, సుదర్శన్, ముత్యాలు, జంగమ్మ, కళ్లెం కృష్ణ, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రమదోపిడీకి గురవుతున్న కార్మికులు



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** కార్మికుల పండుగ మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు పిలుపునిచ్చారు. సోమవారం సిపిఐ కార్యాలయంలో ఎఐటియుసి యాదగిరిగుట్ట మండల ముఖ్య నాయకుల సమావేశం మండల కార్యదర్శి గోపగాని రాజు అధ్యక్షత నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వంలో అన్నిరంగాల కార్మికులు శ్రమదోపిడీకి గురవుతున్నారన్నారు. కార్మిక చట్టాలను అమలు చేయాలని, పిఎఫ్ ఈఎస్ఐ గ్రాడ్యుటి బోనస్, పెన్షన్ చట్టాలను అమలు చేయాలని, హమాలి ఆటో ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తేవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్యాణ్ కృష్ణ, బండి జంగమ్మ, బబ్బూరి శ్రీధర్, మండల కార్యదర్శి కల్లపల్లి మహేందర్, సహాయ కార్యదర్శి ఫెడబోయిన మహేందర్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వీరబోయిన పెంటయ్య, నాయకులు గోపగాని రాజు, టాంగా యూనియన్ అధ్యక్షులు గుండు అంజయ్య, మురారి శంకర్, నాయకులు తోట రాములు, మాటూరి మల్లయ్య, అంజయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# మేధావులు ఆలోచించాలి

సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం



**ప్రజాపక్షం/చండూరు :** పది సంవత్సరాల పరిపాలనలో ప్రజా వ్యతిరేక విధాలను అవలంభిస్తున్న బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సిపిఐ నల్లగొండ జిల్లాకార్యదర్శి నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. సోమవారం చండూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం మాదగోని నర్సింహ్మా భవనంలో నిర్వహించిన మండల కార్యవర్గ సభ్యుల సమావేశానికి సత్యం హాజరై మాట్లాడుతూ మూడవ సారి బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగానే మార్చివేస్తాం అని బహిరంగంగానే మాట్లాడుతున్నారని, దీనిపై మేధావులు ఆలోచించాలన్నారు. మోదీ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. కేంద్రంలో మూడవసారి బిజెపి అధికారంలోకి వస్తే దేశానికి అత్యంత ప్రమాదకరమన్నారు. బిజెపి కులం, మతాల పేరుతో ఓట్ల రాజకీయం చేస్తు మత విద్వేశాలను రెచ్చగొడుతున్నదని విమర్శించారు. కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను హరిస్తుందన్నారు. ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూన్న బిజెపికి పార్లమెంట్ ఎన్నికల్లో కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో తెలంగాణను కెసిఆర్ ప్రభుత్వం సర్వనాశనం చేసిందన్నారు. కెసిఆర్ ఆహంకార దోరణి, నిరంకుశ పాలనతోనే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓటమి చెందిందన్నారు. అయిన కెసిఆర్‌లో మార్పు రానందున బిఆర్ఎస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో కర్రుకాల్చి వాతపెట్టాలని పిలుపునిచ్చారు. బిజెపి, బిఆర్ఎస్ రెండు ఒకటేనని, ఈ రెండు పార్టీల అభ్యర్థులను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. భువనగిరి, నల్లగొండ ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, కుందూరు రఘువీర్‌రెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించేందుకు సిపిఐ శ్రేణులు సిద్ధంగా ఉండాల న్నారు. సిపిఐ మండల కార్యవర్గ సభ్యుడు తిప్పర్తి రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్పరాజు రామలింగయ్య, సిపిఐ మండల కార్యదర్శి నల్పరాజు సతీష్‌కుమార్, మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య, కార్యవర్గ సభ్యులు కర్నాటి వెంకటేశం, బరిగెల వెంకటేష్, దోటి వెంకన్న, బండమీది వెంకన్న, జెల్ల శ్రీను, గంట రమేష్, సిహెచ్ ఊషయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేణి శంకర్



**ప్రజాపక్షం/నిర్మల్/అదిలాబాద్ :** మతతత్వ బిజెపి నుంచి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేణి శంకర్ ప్రజలను కోరారు. సిపిఐ అదిలాబాద్ జిల్లా కార్యాలయంలో జిల్లా కౌన్సిల్ సమావేశం సోమవారం జరిగింది. సమావేశానికి గుండల రాములు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి నరేంద్ర మోదీ ప్రభుత్వం అణగారిన ప్రజలకు అన్యాయం చేస్తూ, పెద్దలకు, కార్పొరేట్ శక్తులకు దేశాన్ని దోచిపెడుతుందన్నారు. మత్మోనాదాన్ని ప్రోత్సహిస్తూ ప్రజల మధ్య అలజడులు సృష్టింస్తుందన్నారు. ఇలాంటి మతోన్మాద, దేశద్రోహులు తరిమికొట్టాలని, దేశంలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పార్లమెంట్ ఎన్నికల్లో స్వచ్ఛందంగా సిపిఐ శ్రేణులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగునక్కను భారీ మెజార్టీతో గెలిపించడానికి సిపిఐ శ్రేణులు పనిచేయాలని ఆయన కోరారు. ససిపిఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా చరిత్రలో మొట్టమొదటిసారి పార్లమెంట్ ఎన్నికల్లో ఒక మహిళకు ఎంపి టికెట్ కాంగ్రెస్ పార్టీ ఇవ్వడం శుభపరిణామన్నారు. ఇది ఆదిలాబాద్ జిల్లాకు గర్వకారణమన్నారు. ఆదివాసి బిడ్డ ఆత్రం సుగునక్కను భారీమెజార్టీతో గెలిపించడానికి సిపిఐ శ్రేణులు పనిచేయాలని కోరారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు ముడుపు నళినిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గడ్డం భూపతిరెడ్డి, బి.గోవర్ధన్, ఎస్.అరుణ్, అమీనా బేగం, అర్థాంగి రమేష్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు పోచ్చరం, ప్రజానాట్య మండల జిల్లా అధ్యక్షులు కట్ట కృష్ణ స్వామి, జిల్లా కౌన్సిల్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కార్మిక రాజ్యస్థాపనకు ప్రతినబూనాలి

బికెయంయు జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే 1న ఊరూర, వాడవాడలో ఎర్రజెండాలు ఎగురవేసి, శ్రమదోపిడికి వ్యతిరేకంగా, కార్మిక రాజ్య స్థాపన కోసం పోరాడేందుకు ప్రతినబూనాలని భారతీయఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అనేక సంవత్సరాలుగా పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి పెట్టుబడిదారి వర్గాలకు ఊడిగం చేసేందుకు నాలుగు కోడ్‌లను తెచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వానికి లోక్‌సభ ఎన్నికలలో కార్మిక వర్గం తగిన గుణపాఠం చెప్పుతుందన్నారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం చికాగో అమరవీరులందించిన స్ఫూర్తితో రానున్న కాలంలో పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని శ్రమజీవులైన రైతులు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు సంఘటితమై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని వెంకట్రాములు పిలుపునిచ్చారు.

# కవులు, రచయితలపై మతోన్మాదుల దాడి హేయమైన చర్య

భౌతిక దాడులకు పాల్పడిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వలిఉల్లా ఖాద్రీ, ధర్మేంద్ర డిమాండ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** వరంగల్ కాకతీయ యూనివర్సిటీ సెనెట్ ఆడిటోరియంలో జరిగిన లౌకిక విలువలు సాహిత్యం అనే సదస్సులో ఫాసిస్టు మూకలు ఎబివిపి గూండాలు, ప్రముఖ కవులు ప్రొఫెసర్ కాత్యాయిని, డాక్టర్ పసునూరి రవీందర్, నరేష్ కుమార్ సూఫీ, మెర్సీ మార్గరెట్‌లపై దాడి చేసి, సదస్సును అడ్డుకోవడాన్ని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) రాష్ట్ర సమితి తీవ్రంగా ఖండించింది. దాడి చేసిన వారిని గుర్తించి, వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వలి ఉల్లా ఖాద్రీ, కె.ధర్మేంద్ర సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దేశంలో, రాష్ట్రంలో లౌకిక ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని, రాజ్యాంగ స్ఫూర్తితో సాహిత్య సదస్సు జరుపుతుంటే, ఫాసిస్టులు మూక దాడికి పాల్పడటం భావ ప్రకటనా స్వేచ్ఛ మీద దాడి చేయడమే అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామిక ఉద్యమాలకు కేంద్రమైన వరంగల్ గడ్డమీద కవుల మీద దాడి అప్రజాస్వామికం అన్నారు. తెలంగాణ ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఈ దాడిని ఖండించాలన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం, భావ ప్రకటన స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు. కవులు, రచయితల మీద, భౌతిక దాడులు చేయడమంటే, ప్రశ్నించే వాళ్ళ గొంతు నొక్కడమేనని, ఇది యావత్ మానవ సమాజానికి పెను ప్రమాదమన్నారు. కవులపై దాడి చేయడమే కాకుండా అక్కడ ఉన్న మహిళలను అవమానించారని, ప్రశాంత యూనివర్సిటీలను కాషాయ మూకలు కలుషితం చేస్తున్నాయని విమర్శించారు. దాడికి పాల్పడిన మతోన్మాద దుండగులపై ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మతోన్మాద శక్తులను అడ్డుకునేందుకు వామపక్ష లౌకిక సామాజిక ప్రగతిశీల శక్తులంతా ఐక్యం కావాలని కోరారు. ఈ సమావేశంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర నాయకులు కునుకుంట్ల శంకర్, సత్య ప్రసాద్, శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

### భావ ప్రకటన స్వేచ్ఛపై దాడిని ఖండించండి

డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్

కాకతీయ యూనివర్సిటీ వరంగల్ సెనెట్ ఆడిటోరియంలో ఆదివారం జరిగిన లౌకిక విలువలు సాహిత్యం అనే సదస్సులో ఫాసిస్టు మూకలు, ప్రముఖ కవులు డాక్టర్ పసునూరి రవీందర్, నరేష్ కుమార్ సూఫీ, మెర్సీ మార్గరెట్ మీద దాడి చేయడాన్ని , సదస్సును అడ్డుకోవడాన్ని దళిత హక్కుల పోరాట సమితి(డిహెచ్‌పిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ ఖండించారు. దేశంలో, రాష్ట్రంలో లౌకిక ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో సాహిత్య సదస్సు జరుపుతుంటే, ఫాసిస్టులు మూక దాడికి పాల్పడటం భావ ప్రకటనా స్వేచ్ఛ మీద దాడి చేయడమే అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామిక ఉద్యమాలకు కేంద్రమైన వరంగల్ గడ్డమీద కవులపైన దాడి ప్రజాస్వామ్యానికి పొంచి ఉన్న ప్రమాదాన్ని స్పష్టం చేస్తుందన్నారు. తెలంగాణ ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఈ దాడిని ఖండించాలని కోరారు.

### దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

సమూహ సెక్యూలర్ రైటర్స్ ఫోరం ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సును ఎబివిపి అడ్డుకోవడాన్ని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి తీవ్రంగా ఖండించింది. రచయితలు ప్రసంగిస్తున్న సమయంలో సెనెట్ హాల్‌లోకి వచ్చిన ఎబివిపి కార్యకర్తలు బ్యానర్ చింపి, సభను అడ్డుకోవడం హేయమైనచర్య అని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో అన్నారు. సమూహ కో కన్వీనర్ ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే, నరేష్ కుమార్ షూఫీ, పసునూరి రవిందర్, మెర్సి మార్గరెట్ సహ తదితరులపై అసభ్య పదజాలంతో దూషిస్తూ, దాడి చేశారని తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో, భావప్రకటనా స్వేచ్ఛకు సంకెళ్ళు వేసేలా కవులు, రచయితలపై దాడి చేయడం దారుణమన్నారు. నూరు పూలు వికసించి, వేయ్యి ఆలోచనలు సంఘర్షించే యూనివర్సిటీలను ఆర్ఎస్ఎస్, ఎబివిపి కలుషితం చేస్తున్నాయని మండిపడ్డారు. భారత మాత, భేటీ పడావో బేటీ బచావో లాంటి రాజకీయ నినాదాలు ఇస్తూనే మహిళా కవులు, రచయితలను దూషిస్తున్నారని విమర్శించారు. దేశంలో లౌకిక ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని, రాజ్యాంగ స్ఫూర్తితో సాహిత్య సదస్సు జరుపుతుంటే, ఫాసిస్టు మూక దాడికి పాల్పడటం, భావ ప్రకటనా స్వేచ్ఛ మీద దాడి చేయడమే అన్నారు. యూనివర్సిటీలలో అకడమిక్ వాతావరణానికి, ప్రజాస్వామ్యానికి పెనుప్రమాదంగా మారిన ఇటువంటి దాడులను విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణ ప్రజలు ఆర్ఎస్ఎస్ అనుబంధ ఫాసిస్టు శక్తులను ఓడించాలని లక్ష్మణ్ విజ్ఞప్తి చేశారు.

## నా ఫోటోతో మోసం

పోలీసులకు సిఎస్ శాంతికుమారి ఫిర్యాదు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** తన ఫోటో డిపిగా పెట్టుకుని మోసాలు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. నేపాల్ దేశానికి చెందిన +9779844013103 నంబర్‌తో కొందరు ఫోన్లు, మెసేజ్‌లు చేసి మోసాలు చేస్తున్నారని పోలీసులు శాంతి కుమారి దృష్టికి తీసుకురాగా, దీంతో అప్రమత్తమైన ఆమె ప్రభుత్వ ప్రధాన కార్యాలయం ప్రతినిధి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## మౌనమెందుకు?

(మొదటి పేజీ తరువాయి)

కుమారుడు హెచ్.డి.రేవణ్ణ ఇంట్లో పనిలో వంట మనిషి ఫిర్యాదు ఆధారంగా ఈ కేసు నమోదైంది. తాను పనిలో చేరిన నాలుగు నెలల తరువాత తనను రేవణ్ణ లైంగికంగా వేధించేవారని, ఆయన కుమారుడు ప్రజ్వల్ రేవణ్ణ తన కుమార్తెకు వీడియో కాల్ చేసి అసభ్యంగా మాట్లాడేవారని వంట మషి ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై ప్రియాంకగాంధీ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో స్పందించారు. పదిరోజుల క్రితం ప్రధానితో కలిసి ప్రచారం చేసిన నాయకుడు, స్వయంగా ప్రధాని పొగిడిన నాయకుడు, ఆయన భుజాలపై ప్రధాని చేతులు వేసి మరీ ఫోటోలు దిగిన కర్నాటక నాయకుడు ఇవాళ దేశం వదిల పారిపోయాడని అందులో పేర్కొన్నారు. ఆయన ఘోరమైన నేరాలను ఇప్పుడిప్పుడు వింటున్నామని, అవి హృదయాలను పిండేస్తున్నాయని, మోదీ జీ.. వందలాది మహిళల జీవితాలు నాశనమయ్యాయని, ఇప్పటికీ మీరు మౌనంగానే ఉంటారా? అని ప్రియాంక ప్రశ్నించారు. ఎంపి ప్రజ్వల్ రేవణ్ణ అరాచకాలపై 2023 డిసెంబర్‌లోనే బిజెపి నేత వారి పార్టీ దృష్టికి తీసుకెళ్ళారని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఇవన్నీ తెలిసి కూడా రేవణ్ణకు ఓటెయ్యాలని ప్రధాని కోరారని, ప్రజ్వల్‌కు పడే ప్రతి ఓటు మోదీని బలోపేతం చేస్తుందని అన్నారని చెప్పారు. ఇదేమి ఆశ్చర్యం కలిగించలేదని, బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్, కుల్దీప్ సెంగార్, తాజాగా ప్రజ్వల్ రేవణ్ణ విషయంలో ప్రధాని తన నిజస్వరూపాన్ని పదే పదే ప్రదర్శించారని ఆరోపించారు. న్యూఢిల్లీలోని కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఎఐసిసి అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనాతే మాట్లాడుతూ వివిధ వయసుల ఆడవారిని లైంగికంగా వాడుకున్న ప్రజ్వల్‌కు సంబంధించిన వేలాది వీడియోలు వెలుగులోకి వచ్చాయని, ఆయన మహిళలపై ఘోరమైన నేరాలకు పాల్పడ్డారని అన్నారు. ఇంట్లో పని చేసే వారు మొదలుకొని, పార్టీ కార్యకర్తలు, ఎంపిలు, ఇతరులపై లైంగిక దాడులకు పాల్పడ్డారని, వారి జీవితాలను ప్రజ్వల్ నాశనం చేశారని విమర్శించారు. ఒక వీడియోలో తన తల్లి లేదా అమ్మమ్మ వయస్సు కలిగిన 63 సంవత్సరాల మహిళ ఆయనను వేడుకుంటున్న ఘటన ఉన్నదన్నారు. ఇవన్నీ మోదీకి తెలుసా? అసలేమి జరగుతుందో ఆయనకు తెలుస్తుందా అని ప్రశ్నించారు. 2023 డిసెంబర్ 13న డిజెపి స్థానిక నాయకుడు దేవరాజ్ గౌడ ప్రధానికి, బిజెపి అధ్యక్షుడు, స్థానిక బిజెపి శాఖకు పెన్ డ్రైవ్‌లు, రేవణ్ణ లైంగిక వేధింపులపై లేఖ రాశారని, దీనిపై ఆయన మీడియా సమావేశం కూడా ఏర్పాటు చేసి వేలాది వీడియోలు ఉన్నాయని వెల్లడించారని శ్రీనాతే అన్నారు. ఆ తరువాతనే ఫిబ్రవరి, మార్చి నెలలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా మైసూరుకు వెళ్ళి జెడి(ఎస్)తో పొత్తు కుదుర్చుకున్నారని చెప్పారు. అనేక మంది ప్రజ్వల్‌ను అభ్యర్థిగా పెట్టవద్దని కోరారని గుర్తు చేశారు. ప్రధాని స్వయంగా ప్రజ్వల్‌తో వేదిక పంచుకొని, ఆయనను పొగడ్తలతో ముంచెత్తడమే కాకుండా ఆయనకు ఓట్లు వేయాలని అభ్యర్థించారని తెలిపారు. ప్రజ్వల్ వీడియోల అంశాన్ని కర్నాటక మహిళా కమిషన్ చేపట్టి, సిట్ ఏర్పాటు చేసిన రోజే ఆయన యూరోప్‌కు పారిపోయారని అన్నారు. ఆయనను పట్టుకొని, వెనక్కి రప్పించే పనిలో ప్రభుత్వం ఉన్నదన్నారు. ఎందుకు ఈ వ్యవహారంపై ప్రధాని, కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీ, జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రేఖా ఖర్మలు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. కాగా, ప్రజ్వల్ వీడియోలకు సంబంధించి కర్నాటక బిజెపి అధ్యక్షుడికి స్థానిక బిజెపి నేత దేవరాజ్ గౌడ రాసిన లేఖను కాంగ్రెస్ నేత పవన్ ఖేడా 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM - 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com

## ఓటుహక్కుపై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/నార్సింగి :** నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు ఓటుహక్కు పై అవగాహన సదస్సును సోమవారం మున్సిపల్ కమిషనర్ టి.ప్రవీణ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, స్విప్‌నోడల్ ఆఫీసర్ బి.శరత్‌చంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు వేసి ఒక మంచి సమాజాన్ని రూపొందించడంలో తమపాత్రను పోషించాలన్నారు. ఓటుహక్కు వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ మెంబర్స్ వెంకటేష్, నరేష్, లోకేశ్వర్‌రావు, గిరిధర్, కొండల్‌రెడ్డి, దశరథ్, వినయ్‌కుమార్, మధు పాల్గొన్నారు.

## ఓటుహక్కు వినియోగించుకోవాలి

పార్లమెంటు ఎన్నికల సెక్టార్ అధికారి సందీప్



**ప్రజాపక్షం/యాచారం :** పార్లమెంటు ఎన్నికల్లో ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకోవాలని ఎన్నికల సెకార్టర్ అధికారి సందీప్ కోరారు. సోమవారం మండల పరిధిలోని మల్కిజ్‌గూడ నుంచి మాల్ సెక్టార్‌లో ఓటర్లకు ఓటరు స్లిప్పులను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా అయన మాట్లాడుతూ ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. పార్లమెంటు నియోజకవర్గానికి ఎన్నికలో జరుగనున్నందున్న పోలింగ్ బూతులను పరిశీలించారు. ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం పని చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన గుత్తా అమిత్‌రెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** లోక్‌సభ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతున్న నేపథ్యంలో బిఆర్‌ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కుమారుడు గుత్తా అమిత్‌రెడ్డి బిఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరారు. టిపిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపా దాస్ మున్షీ సమక్షంలో గుత్తా అమిత్‌రెడ్డి హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీలో సోమవారం చేరారు. ఆయనకు రేవంత్‌రెడ్డి పార్టీ కండువ కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎఐసిసి కార్యదర్శి రోహిత్‌చౌదరి, డిసిసి అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి పాల్గొన్నారు. కాగా గుత్తా అమిత్‌రెడ్డి నల్లగొండ లోక్‌సభ స్థానం నుండి పోటీ చేయాలని భావించారు. కానీ నల్లగొండ జిల్లాకు చెందిన కొందరు బిఆర్ ఎస్ నేతలు కొందరు అభ్యంతరం వ్యక్తం చేశారు. అయితే కొందరు నేతలు తాము పార్టీ మారుతున్నామని చెప్పినట్లు స్వయంగా శాసనమండలి చైర్పర్సన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. ఈ పరిణామాల్లో పోటీ చేయకపోవడం మంచిదని గుత్తా అమిత్‌రెడ్డి ఒక నిర్ణయానికి వచ్చా రు. తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## కులగణనకు బిజెపి వ్యతిరేకం

మంత్రి పొన్నం ప్రభాకర్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కేంద్రంలో మరోసారి బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్‌లు ఎత్తివేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. కులగణనకు బిజెపి వ్యతిరేకమని విమర్శించారు. కాంగ్రెస్ మండల్ కమిషన్ తెస్తే జీర్ణించుకోలేక బిజెపి కమండల యాత్ర చేసిందని తెలిపారు. గాంధీభవన్‌లో సోమవారం మంత్రి ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ రిజర్వేషన్‌లను బిజెపి వ్యతిరేకిస్తోందన్నారు. రిజర్వేషన్‌లు ముట్టుకుంటే బిజెపి నేతలు మాడిమసై పోతారన్నారు. రిజర్వేషన్‌లు తీసేస్తే బిజెపి నేతలను తరిమి కొడతారని హెచ్చరించారు. బిజెపి నేతలు వొళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలన్నారు. రిజర్వేషన్‌లు తీసే ఆలోచన ఉన్న బిజెపి నేతలను తరిమికొట్టాలని మంత్రి ప్రజలకు పిలుపునిచ్చారు. ఎస్‌సి, ఎస్‌టిలకు బిజెపి ఏం చేసిందో కిషన్ రెడ్డి, బండి సంజయ్ చెప్పాలని డిమాండ్ చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో మోదీ 400 ఎంపి సీట్లు ఎందుకు అడుగుతున్నారని ప్రశ్నించారు. దళితులకు, బలహీన వర్గాలకు మోదీ ఏం న్యాయం చేయలేదని మండిపడ్డారు. రిజర్వేషన్‌లకు ఆర్‌ఎస్‌ఎస్ వ్యతిరేకమన్నారు. దెబ్బ తగిలిందనే ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ బయటకు వచ్చి ప్రకటన ఇచ్చారని తెలిపారు. హైదరాబాద్‌ను యూటీ చేయమని కొందరు అడిగితే సోనియా గాంధీ ఒప్పుకోలేదన్నారు. ఆత్మగౌరవం ఉన్న బిసి, ఎస్‌సి, ఎస్‌టి బిడ్డలు బిజెపి నుంచి బయటకు రావాలని కోరారు. రిజర్వేషన్‌లు అంటే ఇష్టంలేని బిజెపిని లోక్‌సభ ఎన్నికల్లో ఓడించాలని ప్రజలకు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఒక మంత్రిగా కాదు, బిసి బిడ్డగా తాను రిజర్వేషన్‌ల గురించి బిజెపిని ప్రశ్నిస్తున్నానని అన్నారు. రిజర్వేషన్‌లను కాపాడుకోవడానికి ప్రతి ఊర్లలో జెఎసిలు ఏర్పాటు చేసుకొని పోరాడుదామన్నారు. తెలంగాణ పోరాటం మాదిరిగా రిజర్వేషన్‌లను కాపాడుకునే పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రచారానికి వచ్చే బిజెపి నాయకులను గ్రామాల్లో నిలదీయాలన్నారు. నలుగురు బిజెపి ఎంపిలు తెలంగాణ గుడులకు చేసిందేంటి? అని ప్రశ్నించారు. పదేళ్లలో బిజెపి ఎన్ని గుళ్లను నిర్మించిందని నిలదీశారు. మంగళ సూత్రాలు తెంచే సంస్కృతి తమ పార్టీది కాదన్నారు. ఆస్తులు ఇచ్చిన చరిత్ర తప్పా, గుంజుకున్న చరిత్ర కాంగ్రెస్‌కు లేదన్నారు. మోదీ నైతికంగా దిగజారారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు.

## కుట్రలో భాగంగా సిఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలకు నోటీసులు

టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** అమిత్ షా ఫేక్ వీడియో పేరుతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలకు నోటీసులు జారీ చేయడాన్ని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ ఖండించారు. గాంధీభవన్‌లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బిజెపికి గెలుపు అవకాశాలు తక్కువగా ఉన్నాయని గుర్తించి, కాంగ్రెస్‌పైన నిందలు వేయడానికి పన్నిన పెద్ద కుట్రలో భాగమని ఆరోపించారు. దుర్మార్గ ఫేక్ వీడియోల ద్వారా గోబెల్ ప్రచారాన్ని వ్యాప్తి చేయడంలో బిజెపి ఛాంపియన్ అని విమర్శించారు. అమిత్ షా ఆరోపించిన ఫేక్ వీడియో బిజెపికి చెందిన నకిలీ వీడియోల ఫ్యాక్టరీ నుండి వచ్చిందేనన్నారు.

## అయిల్‌పామ్ సాగులో రైతులు మెళకువలు పాటించాలి

నీరజా గాంధీ



**ప్రజాపక్షం/యాచారం :** ఆయిల్ ఫామ్‌సాగులో రైతులు మెలకువలు పాటిస్తే అధిక దిగుబడి పొందుతారని జిల్లా ఉద్యాన వనశాఖ, పట్టుపరిశ్రమల శాఖ అధికారి నీరజా గాంధీ అన్నారు. సోమవారం యాచారం మండల పరిధిలోని మాల్, చింతపట్ల, నందివనపర్తి గ్రామాల్లో ఆమె పర్యటించారు. కార్యక్రమంలో ఉద్యాన వన సహాయ సంచాలకులు సంజయ్‌కుమార్, ఉద్యానవన శాఖ అధికారి కనకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలు ఎండిపోకుండా జాగ్రత్తలు



**ప్రజాపక్షం/యాచారం :** వేసవిలో గ్రామాల్లో ఉన్న నర్సరీలలో మొక్కలు ఎండిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండలాధికారి నరేంధర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామంలో అయన పర్యటించారు. ఈ సంధర్భంగా అయన మాట్లాడుతూ వేసవిలో ఎండ తీవ్రత బాగా ఉందని, ఉదయం వేళల్లో వెళ్లి పనులు చేయాలన్నారు.పని అడిగిన ప్రతి కూలీలకి పని కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. చేసే పనులు నాణ్యతగా ఉండాలన్నారు. వడ దెబ్బ తగులకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుందని, ఎలాంటి అవినీతీ జరిగిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎపిఒ లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్, బిజెపిల చీకటి ఒప్పందం

సిఎం రేవంత్‌రెడ్డి



**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** గత రెండు దశాబ్దాలుగా తెలంగాణా రాష్ట్ర ప్రజానీకానికి మాయ మాటలతో మోసం చేయటమే తప్ప ఏ మాత్రం అభివృద్ధి చేయలేని కేంద్ర పాలకులైన బిజెపి, రాష్ట్రాన్ని పాలించిన బిఆర్‌ఎస్ పార్టీలకు ఓట్లు అడిగే కనీస అర్హత లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థి సునీతా రెడ్డిని గెలిపించటం ద్వారా అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్రాన్ని గత నాలుగు మాసాల్లోనే ప్రగతిని చూపిస్తున్న కాంగ్రెస్ పార్టీకి గత అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే ఈ సారి సైతం మద్దతివ్వాలంటూ యాప్రాల్‌లోని కౌకూర్‌లో జరిగిన రోడ్ షోలో ఆయన పాల్గొని ఓటర్లను కోరారు. బిజెపి, బిఆర్‌ఎస్‌ల మధ్య కుదిరిన చీకటి ఒప్పందం మేరకే ఈ ఎన్నికల్లో రెండు పార్టీలు ఒక్కటై రంగంలో ఉన్నాయని, దీనిలోని భాగంగానే రెండు రోజుల క్రితం బిఆర్‌ఎస్‌కు చెందిన మాజీ మంత్రి మల్లారెడ్డి బహిరంగంగానే బిజెపి అభ్యర్థి ఈటెలను కల్సిన సందర్భంగా విజయం సాధిస్తావంటూ చెప్పాడన్నారు. పార్టీ వ్యతిరేక విధానంగా ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి గెలుస్తాడంటూ చెప్పిన మల్లారెడ్డిపై బిఆర్‌ఎస్ పార్టీ అధిష్టాన వర్గం ఎలాంటి చర్యలు తీసుకోక పోవటం ఆ రెండు పార్టీల మధ్య ఉన్న రహస్య ఒప్పందానికి నిదర్శనమన్నారు. పదేళ్ల కాలం పాటు అధికారంలో ఉంటూ ఏమీ చేయలేని బిజెపి, బిఆర్‌ఎస్‌లు మరో సారి గెలిపిస్తే అభివృద్ధి చేస్తామని ప్రచారం చేసుకోవటం హాస్యాస్పదమని రేవంత్ రెడ్డి అన్నారు. బిజెపి పార్టీ కేంద్రంలో పెత్తనం చలాయిస్తూ రాముడి పేరిట ఓట్లు అడుక్కొంటూ రాజకీయాలు చేయటం సబబు కాదని, తామందరం బతుకమ్మ, మహంకాళి, పోచమ్మ, మైసమ్మ,ఎల్లమ్మ,దుర్గమ్మ పూజల్లో నిత్యం దేవుళ్లను కొలుస్తోనే ఉంటామన్నారు. గత పదేళ్ల పాటు ప్రజలను వంచించిన కెసిఆర్‌ను రాష్ట్ర ప్రజానీకం అసహ్యించుకొనే పరిస్థితి పట్టిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని సునీతారెడ్డిని గత ఎన్నికల్లో గెలిపించిన మాదిరిగానే మరింత భారీ మెజారిటీతో పార్లమెంటుకు పంపించాలంటూ ఆయన మరో సారి కోరారు. ఈ ప్రచారంలో అభ్యర్థి సునీతారెడ్డి , మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఒయు విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా చూస్తాం

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఉస్మానియా యూనివర్సిటీలో విద్యుత్, తాగునీటి కొరత ఉన్నదని ఒయు చీఫ్ వార్డెన్ తప్పుడు ప్రకటన చేశారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. వాస్తవాలు ధ్రువీకరించుకోకుండా తప్పుడు ప్రకటన చేసిన చీఫ్ వార్డెన్‌కు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ద్వారా షోకాజ్ నోటీసు జారీచేసినట్లు సోమవారం ఒ ప్రకటనలో పేర్కొన్నారు. యూనివర్సిటీలో చదువుకునే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని స్పష్టం చేశారు. యూనివర్సిటీ విద్యార్థులు ఏమాత్రం ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, నిశ్చింతగా యూనివర్సిటీలో ఉండి స్వేచ్ఛగా చదువుకోవచ్చని, ఖాళీ చేయాల్సిన అవసరం విద్యార్థులకు ఏమాత్రం లేదని భట్టి తెలిపారు. గత ప్రభుత్వ అలవాటు మాదిరిగానే ఈ ఏడాది కూడా అధికారులు ఇటువంటి ప్రకటన చేసినట్టు తమ దృష్టికి వచ్చిందని, గత ఏడాది జారీచేసిన ప్రకటన తమ వద్ద ఉన్నదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు, నిరుద్యోగులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఒయులో విద్యుత్, తాగునీటి కొరత అని ప్రకటనలు ఇవ్వడం, దీనిని సోషల్ మీడియాలో వైరల్ చేయడంతో తాను విచారణకు ఆదేశించిగా, విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేదని అధికారులు ప్రాథమిక నివేదికలో స్పష్టం చేశారన్నారు. ఒయు క్యాంపస్‌లోని 33/11 కెవి సబ్‌స్టేషన్ నుంచి రెండు ప్రత్యేక 11కెవి ఫీడర్ల ద్వారా నిరంతరం యూనివర్సిటీ మొత్తానికి విద్యుత్ సరఫరా జరిగిందని మీటర్ రీడింగ్‌ల ద్వారా స్పష్టమైందన్నారు. విద్యుత్, తాగునీటి సదుపాయాలను వెనువెంటనే పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించినట్టు భట్టి విక్రమార్క తెలిపారు.

# హక్కుల రక్షణకు మోదీ ప్రభుత్వాన్ని గద్దెదించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి జంగయ్య



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న నరేంద్ర మోదీ ప్రభుతాన్ని గద్దెదించేందుకు ప్రజలందరూ కృషిచేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి బుద్దుల జంగయ్య కోరారు. సోమవారం కొందుర్గు మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు) జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్యల ఆధ్వర్యంలో మేడే పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను అందుబాటులోకి తీసుకువచ్చి అన్నదాతలను నట్టేట ముంచారని, ఆ రైతు చట్టాలను అమలు కాకుండా అపాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు గుర్తు చేశారు. బడుగు బలహీనవర్గాల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని అన్ని నిత్యావసర ధరలను పెంచి సామాన్యులను అనేక ఇబ్బందులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్, వంటగ్యాస్, డిజిల్ వంటి అనేక నిత్యావసర వస్తువుల ధరలను పెంచి సామాన్యుల నడ్డి విరిచిందని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. నరేంద్రమోదీ వ్యతిరేక విధానాలను ఇంటింటికి వివరించి ఓడించేందుకు కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో



గ్రామపంచాయతీ కార్మికులు భాగమ్మ, సత్యమ్మ, జంగమ్మ, అమృత, మంజుల, నర్సమ్మ, లక్ష్మ మ్మ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చంద్రయ్య, రాములు, నర్సింలు పాల్గొన్నారు.

### మేడే స్ఫూర్తితో కార్మిక హక్కులు కాపాడుకోవాలి

**తుర్కయంజాల్:** మే డేస్ఫూర్తితో కార్మిక హక్కులను కాపాడుకోవాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి యాదయ్య కార్మిక లోకానికి పిలుపునిచ్చారు.సోమవారం చెక్క యాదగిరి ఆధ్వర్యంలో తుర్కయంజాల్ కూడలి లో చేపట్టిన మేడే గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓరుగంటి యాదయ్య హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులను కాల రాస్తుందని అన్నారు. కనీస వేతనాల చట్టాన్ని కూడా అమలు చేయలేని పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. కార్మిక చట్టాలను లేబర్ కోడ్ లుగా మార్చిన తర్వాత దేశంలో కార్మిక దోపిడీ తీవ్రమైందని, అసంఘటితరంగా కార్మికులకు కనీస హక్కులు లేకుండా చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సీనియర్ నాయకులు జి.యాదయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు భాస్కర్, రామకృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్ మూడవ ర్యాంకు సాధించిన అఖిలకు సన్మానం

**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి:** ఇంటర్‌లో రాష్ట్రస్థాయి మూడవ ర్యాంకు సాధించిన అఖిల ను ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఉప్పల వెంకటేష్ సోమవారం ఘనంగా సన్మానించి, అభినందించారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం మంగళ పల్లి గ్రామానికి చెందిన బండ్ల మల్లేష్ కూతురు అఖిల చదువుకోవడానికి ఆర్థిక స్తోమత లేక మధ్యలోనే చదువు మానేయాలనే ఆలోచనలో ఉన్నప్పుడు బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,ఉప్పల చారిట బుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్‌ని సంప్రదించగా వెంటనే తమ ఉప్పల చారిట బుల్ ట్రస్ట్ ద్వారా అమ్మాయిని హైదరాబాదులోని ప్రైవేటు కళాశాలలో చదివించగా అఖిల రాష్ట్రంలోనే మూడవ ర్యాంక్ వచ్చేలా కృషి చేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్‌కి ఎంతగానో రుణపడి ఉంటామని అఖిల కుటుంబ సభ్యు లు తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తన కుటుంబ సభ్యులతో కలిసి బండ్ల అఖిలను సన్మానించి భవిష్యత్తులో అఖిల చదువుకు సంబంధించిన అంతా ఖర్చుని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ భరిస్తుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో శృతిలయ కల్చర్ అకాడమీ చైర్మన్ దాసు, అమనగల్ ప్రభుత్వ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సుశీల పాల్గొన్నారు.



## ఎంఎల్‌ఏ వీర్లపల్లి శంకర్ వాహనాన్ని తనిఖీ చేసిన పోలీసులు

**ప్రజాపక్షం/షాద్‌నగర్:** పార్లమెంట్ ఎన్నికల ప్రచార హోరు జోరందుకోవడంతో ఎంఎల్‌ఏ వీర్లపల్లి శంకర్ గ్రామాల బాట పట్టారు. సోమవారం కేశంపేట మండలం కోనాయిపల్లి గ్రామం వెళ్తుండగా పోలీసులు ఎంఎల్‌ఏ కాన్వాయిని అపి తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనల ప్రకారమే వాహనాలను తనిఖీ చేసినట్లు వివరించారు.

### దీపాదాస్ మున్షికి సన్మానం



రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షిని షాద్‌నగర్ ఎంఎల్‌ఏ వీర్లపల్లి శంకర్ సన్మానించారు. సోమవారం దీపాదాస్ మున్షిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఎంఎల్‌ఏ వీర్లపల్లితో పాటు వేం నరేందర్‌రెడ్డి, మాజీ శాసన సభ్యులు చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మహ్మద్ ఇబ్రహీంతోపాటు కాంగ్రెస్ శ్రేణులు ఉన్నారు.

# ఎంపిగా మరోసారి అవకాశం కల్పించండి

చేవెళ్ల కాంగ్రెస్‌పార్టీ ఎంపి అభ్యర్థి రంజిత్‌రెడ్డి



**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి;** అర్హులైన వారందరికీ ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని, చేయని పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలదీయండి, లేదా మాఇంటికి వచ్చి కూర్చోండని చేవెళ్ల పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ,సిట్టింగ్ ఎంపి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా సోమవారం మొయినాబాద్ మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంతో పాటు, ఎన్నికల ప్రచార సభలో చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి భీమ్ భరత్, టిపిసిసి నాయకులు షాబాద్ దర్శన్‌లతో కలిసి ఎంపి అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపి ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిస్తే బిసి,ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్లు పోతాయన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా తనను గెలిపిస్తే బిసి గణనతోపాటు ఉద్యోగ అవకాశాలు పెరగడంతో పాటు సంక్షేమ పథకాలన్నీ అర్హులైన ప్రతి కుటుంబానికి అందుతాయని రంజిత్‌రెడ్డి భరోసా కల్పించారు. బిజెపికి మూడోసారి అధికారం కట్టబెడితే రిజర్వేషన్లు ఎత్తివేస్తామని బహిరంగగా ఆ పార్టీ నాయకులు ప్రకటించడం దుర్మార్గమన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీల రిజర్వేషనలు కాంగ్రెస్ పార్టీ అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తిరిగి బిసి ఘనన చేపట్టి అందుకు అనుగుణంగా రిజర్వేషన్లను అమలు చేయడం జరుగుతుందన్నారు. చేవెళ్ల నుంచి పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి నియోజకవర్గ ప్రజలు తన ఇంటికి రావాలంటే అపాయింట్మెంట్ తీసుకుని రావాలని చెప్తాడని, అదే నా ఇంటికి ఎప్పుడైన రావచ్చని, నియోజకవర్గ ప్రజలకు వెన్నంటి ఉన్నానని రంజిత్‌రెడ్డి గుర్తు చేశారు. చేవెళ్ల లోక్‌సభ పరిధిలో అందరికీ ఆరు గ్యారెంటీలను అమలు చేయించే బాధ్యత నాదేనని, లోక్ సభ ఎన్నికలు అయిపోయాక మేం ఎక్కడికీ పోము. ఈ గడ్డ మీదనే ఉంటాం. సర్పంచ్,ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికల కోసం మళ్లీ మీ దగ్గరకే వస్తాం. మీలో ఎవరికైనా ఆరు గ్యారంటీలు అమలుకాకపోతే అప్పుడు అడగండి. వీటి తోపాటు సిఎం రేవంత్‌రెడ్డి తెలిపినట్లు ఆగస్టు 15లోపు రైతురుణమాఫీ చేసితీరతాం అని రంజిత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# మతం..గుడి పేరుతో ఓట్లు అడిగేతే తరిమికొట్టండి

ఏఐసిసి సెక్రటరీ సంపత్‌కుమార్



**ప్రజాపక్షం/షాద్‌నగర్ :** మతం, దేవుళ్ళ పేరుతో ఓట్లు అడుగుతున్న బిజెపిని తరిమికొట్టేందుకు ప్రజలంతా సిద్ధం కావాలని పాలమూరు పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి, ఏఐసిసి సెక్రటరీ, మాజీ ఎంఎల్‌ఏ సంపత్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణ సమీపంలోని చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో షాద్‌నగర్ ఎంఎల్‌ఏ వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాల కరపత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుండి షాద్‌నగర్ వరకు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున నడుచుకుంటూ వచ్చారు. బూత్ స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు, మండల స్థాయిలో ప్రచార పర్వాన్ని ముమ్మరం చేశారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు, నందిగామ, కేశంపేట, ఫరూఖ్‌నగర్, కొందుర్గు, జిల్లేడు చౌదరిగూడ మండల కేంద్రాలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో ఒకే రోజు కాంగ్రెస్ నేతలు ప్రచార పర్వాన్ని పెద్దఎత్తున చేపట్టారు. ఎంఎల్‌ఏ వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలోమాజీ ఎంఎల్‌ఏ చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి సతీమణి అశ్లేషరెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యుడు శ్యాంసుందర్‌రెడ్డి, కేశంపేట జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి, ఫరూఖ్‌నగర్ జడ్పిటిసి వెంకట్‌రాంరెడ్డితోపాటు మండల పార్టీ అధ్యక్షుడు, వివిధ అనుబంధ సంఘాల నేతల పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంపత్‌కుమార్ మాట్లాడుతూ మతాల మధ్య చిచ్చు పెట్టడంతోపాటు దేవుళ్ళ పేరతో రాజకీయం చేస్తున్న బిజెపిని తరిమికొట్టేందుకు ప్రజలంత ఏకం కావాలని పిలుపునిచ్చారు. మాయ మాటలు చెప్పి ప్రజలను మభ్య పెట్టేందుకు యత్నిస్తున్న బిఆర్‌ఎస్‌ను పార్లమెంట్ ఎన్నికల్లో పూర్తిగా బొందపెట్టాలని ఓటర్లను కోరారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రణాళిక బద్ధంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. కేశంపేట ఎన్నికల ఇన్‌చారి వెంకట్‌రాంరెడ్డి, మహ్మద్ ఇబ్రహీం, కొత్తూరు మండల ఇన్‌చార్జిగా తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి, నందిగామ ఎన్నికల ఇన్‌చార్జిగా మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్, కొందుర్గు ఉమ్మడి మండలానికి ఎన్నికల ఇన్‌చార్జిగా మామిడి శ్యాంసుందర్ రెడ్డిలను నియమించారు.



**కేశంపేట:** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు కేశంపేట మండల ఎన్నికల ఇన్‌చార్జి మహ్మద్ ఇబ్రహీం వివరించారు. సోమవారం మండల పరిధిలోని కొనాయపల్లి గ్రామంలో షాద్‌నగర్ ఎంఎల్‌ఏ వీర్లపల్లి శంకర్, మాజీ ఎంఎల్‌ఏ చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వీరేష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వెనుకబడిన పాలమూరు జిల్లా అభివృద్ధి సాధించాలంటే కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఫరూక్‌నగర్ జడ్పిటిసి వెంకట్‌రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వరప్ప, మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, భాస్కర్, మధుసూదన్‌రెడ్డి, వెంకటేష్ గౌడ్, నర్సింహ్మారెడ్డి, సురేష్‌తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేవెళ్ళ బరిలో 43మంది అభ్యర్థులు

చేవెళ్ల రిటర్నింగ్ అధికారి శశాంక వెల్లడి



**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి:** పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమవారం నాటితో ముగియడంతో చేవే(10)పార్లమెంట్ నియోజవర్గం అభ్యర్థులుగా నామినేషన్లు సమర్పించిన వారిలో ముగ్గురు అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారని చేవెళ్ళ పార్లమెంట్ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. సోమవారం రాజేందర్ నగర్ తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్‌ఓ కార్యాలయంలో అభ్యర్థుల సమక్షంలో నామినేషన్ల ఉపసంహరణ గడువు ఏప్రిల్ 29 వ రోజున 46 మంది అభ్యర్థులలో ముగ్గురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోగా చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల బరిలో 43 మంది పోటీలో ఉన్నారని రిటర్నింగ్ అధికారి శశాంక వివరించారు.ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు సాధారణ పరిశీలకులు, రాజేందర్ కుమార్ కటారియా అభ్యర్థుల సమక్షంలో గుర్తులను కేటాయించడం జరిగిందన్నారు. నామినేషన్లు ఉపసంహరించుకున్న వారు స్వతంత్ర అభ్యర్డులు దుదేకుల మహ్మద్ ఇమామ్ హుస్సేన్,మహమ్మద్ చాంద్ పాషా,బహుజన సమాజ్ పార్టీ కి చెందిన గోపి రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి లు వున్నారు. కార్యక్రమంలో చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ రాజేందర్ కుమార్ కటారియా,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, నామినేషన్లు వేసిన అభ్యర్థులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రచారం

**ప్రజాపక్షం/నర్వ :** నేడు మక్తల్ నియోజకవర్గ పరిధిలోని జిన్నారం గ్రామంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి తరపున ప్రచారంలో భాగంగా చౌరస్తాలో కార్నర్ మీటింగు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి, వంశీచంద్‌రెడ్డి ముఖ్య నాయకులు , కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు మాట్లాడుతూ గడిచిన ఈ కొంత కాలంలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన కాంగ్రెస్ పార్టీ, రాబోయే కాలంలో కూడా మరెన్నో ప్రజల పక్షాన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని తెలియజేశారు. గ్రామానికి కావాల్సిన అవసరాలలో భాగంగా చెరువుకు నీళ్లు వదలడానికి కావలసిన ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.



## తండా బిడ్డలు.. మాట ఇస్తే తప్పరు

**ప్రజాపక్షం / మహబూబ్ నగర్ ప్రతినిధి :** తండా బిడ్డలు మాట ఇస్తే తప్పరని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమావారం పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా కొత్త చెరువు తాండాలో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వచ్చే నాలుగున్నర సంవత్సరాలు నేనే మీకు అందుబాటులో ఉంటానని సమస్యలు ఏవైనా వాటన్నింటి పరిష్కారానికి కృషి చేస్తానని వెంటనే మీ సమస్యలను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు, అంగన్వాడి సెంటర్, కమ్యునిటీ భవనం, తాగునీటి సమస్య వీలైనంత త్వరగా తీరుస్తా అని ఆయన హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి వంశీచంద్ రెడ్డిని గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మారేపల్లి సురేందర్ రెడ్డి, దేవేందర్, లక్ష్మణ్ నాయక్, లక్ష్మణ్, రాజు నాయక్, నవనీత తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటుతుంది

### గిరిజన కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాల్యా నాయక్

**ప్రజాపక్షం/బాలానగర్ :** కేవలం నాలుగు నెలల కాలంలోనే కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఆ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు కాలయాపన చేస్తూ వ్యవహరిస్తున్న తీరే ఇందుకు నిదర్శనమని తెలంగాణ రాష్ట్ర గిరిజన కార్పోరేషన్ మాజీ చైర్మన్ వాల్యా నాయక్, బాలానగర్ వైస్ ఎంపీపీ వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు. సోమవారం ఈ మేరకు మాజీ మంత్రి, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డా.సి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు రాబోయే పార్లమెంటు ఎలక్షన్స్‌లో పెద్దరేవల్లి గ్రామంలో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కి ఎందుకు ఓటు వేసామో అర్థం కానీ పరిస్థితుల్లో ఉన్నామని వారు బాధపడుతున్నట్లు తెలిపారు. ఈ సారి జరగబోయే పార్లమెంట్ ఎలక్షన్స్‌లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని మళ్లీ కేసిఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రావు, వైఎస్ ఎంపీపీ వెంకటాచారి, జిల్లా గిరిజన నాయకులు లక్ష్మణ్ నాయక్, మండల నాయకులు జగన్ నాయక్, మండల యువత అధ్యక్షులు సుప్ప ప్రకాశ్, ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు కోసం పరిశీలకుల నియామకం



**ప్రజాపక్షం/జడ్చర్ల :** రాష్ట్రంలోనం కాంగ్రెస్ పార్టీ తరపున పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపు కోసం ఎఐసిసి దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఏఐసిసి కిసాన్ విభాగం తెలంగాణ రాష్ట్రంలోని పలు పార్లమెంటు సెగ్మెంట్లో అభ్యర్థుల గెలుపు కోసం ఐదు మంది సీనియర్ కాంగ్రెస్ నాయకులను అబ్జర్వర్లు ఇంచార్జిలను గా నియమించింది. ఈ మేరకు ఏఐసిసి కిసాన్ విభాగం తెలంగాణ ఇంచార్జి సకినా పటేల్ ఉత్తర్వులు జారీ చేశారు.

**మార్పడగ రమేశ్‌రెడ్డికి అగ్ర తాంబూలం**

ఏఐసిసి నియమించిన పరిశీలకులలో బాలానగర్ మండలానికి చెందిన మర్పడగ రమేశ్ రెడ్డికి అగ్రతాంబూలం దక్కింది. బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌గా, పార్టీ వ్యవహారాల్లోనూ ఆయనకు అపార అనుభవం ఉంది. సమన్వయం చేసుకుంటూ అభ్యర్థుల విజయానికి కృషి పార్లమెంటు సెగ్మెంట్లో అభ్యర్థుల గెలుపు కోసం వ్యూహాలు ప్రతి వ్యూహాలు వేస్తూ పార్టీలోని వివిధ కమిటీలను విభాగాలను సమన్వయం చేసుకుంటూ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానని మార్పడగ రమేశ్ రెడ్డి తెలిపారు. తనకి అవకాశం కల్పించిన ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కార్గే అదే విధంగా తెలంగాణ ఇంచార్జి సకినా పటేల్, టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## జిహెచ్ఎంసి బిఎంఎస్‌కు.. పలువురు నేతల రాజీనామా

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జిహెచ్ఎంసి బిఎంఎస్ యూనియన్‌కు పలువురు నేతలు గుడ్‌బై చెప్పారు. యూనియన్ అధ్యక్షుడు ఓటెద్దు పోకడలు భరించలేక యూనియన్‌కు రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నందా కిషోర్, ఉపాధ్యక్షుడు అమరేశ్వర్, ప్రధాన కార్యదర్శి సి.శ్రీనివాస్‌లు రాజీనామా చేసినట్లు తెలిపారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నందా కిషోర్ మాట్లాడుతూ రిటైర్డ్ అయిన తరువాత కూడా శంకర్ యూనియన్ అధ్యక్షునిగా కొనసాగుతున్నారని అన్నారు. రిటైర్డ్ అయిన తరువాత గౌరవంగా యూనియన్ అధ్యక్ష పదవి నుంచి వైదొలిగి, యువ తరానికి అవకాశం ఇవ్వకుండా తానే ఏకచక్రాధిపత్యం కొనసాగిస్తున్నాడని విమర్శించారు. ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారంపై అస్సలు దృష్టిసారించడం లేదన్నారు. అనేక సమస్యలతో ఉద్యోగులు, కార్మికులు ఇబ్బందులు పడుతున్న శంకర్ తనకేమి పట్టనట్టు వ్యవహరిస్తుండన్నారు. ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలు పాటిస్తున్న శంకర్ నాయకత్వాన్ని తాము భరించలేకనే యూనియన్‌కు రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. యూనియన్‌కు రాజీనామా చేసిన వారిలో కె.రామాంజనేయులు, కె.శంకర్, బి.దామోందర్, బి.దిలీప్ కుమార్, ఎం.నర్సింగ్ రావు తదితరులు ఉన్నారు.

# ఇచ్చిన మాట కోసం కట్టుబడి ఉన్న కాంగ్రెస్

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధిః** ఇచ్చిన మాట కోసం కట్టుబడి ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హన్వాడ మండలం పెద్దదర్పల్లి గ్రామంలో జరిగిన పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఆయన ఇంటింటి ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏకకాలంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేసిందని ఆయన గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ ఆగస్టు 15 లోగా రుఫమాఫీ చేస్తామని, ఆరు గ్యారెంటీలను అర్హులైన వారికి అమలు చేస్తున్నామని, ఎన్నికల కోడ్ వల్లనే కొన్ని సంక్షేమ పథకాలు ఆగిపోయాయని ఆయన స్పష్టం చేశారు. మోడీ గత పది సంవత్సరాలుగా మనకు ఏమి చేయలేదని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కూడా చల్లి గవ్వ నిధులు మంజూరు చేయలేదని, గుజరాత్ రాష్ట్రంలో అభివృద్ధి చేశారని, అలాగే కేసీఆర్‌కి రాజకీయ బిక్ష పెట్టినప్పటిన మహబూబ్‌నగర్‌కు ద్రోహం చేసి అభివృద్ధి అంతా కేసీఆర్ స్వంత జిల్లా మెదక్‌కు వేల కోట్ల రూపాయలు తరలించారు అని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ పేదలు బడుగు బలహీన వర్గాలకు, ఎస్సీ ఎస్టీల కోసం రిజర్వేషన్లు అందిస్తే, ఇప్పుడు మోడీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు తొలగిస్తామని అంటున్నారు. మీరు ఆలోచన చేయాలని ఆయన ప్రజలకు సూచించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తొల్ల మాసయ్య తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మారేపల్లి సురేందర్ రెడ్డి , ఎంపిటిసి మునెమ్మ, మహేందర్, చెన్నయ్య, రామస్వామి గౌడ్, చిన్న యాదయ్య గౌడ్, భీమేశ్, కేశవులు, ఖాదరయ్య, రవీందర్ గౌడ్, పి.వెంకటేశ్, మారుతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ భరోసా ఇస్తోంది

కాంగ్రెస్ పార్టీ మీకు భరోసా ఇస్తోంది అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమావారం ఎనిమిది తాండాలో పాల్గొని ఇంటింటి ప్రచారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లంబాడా, బంజారా, ఆదివాసీ ల వెనుకబాటు తనం నుంచి విముక్తి కోసం నాడు రిజర్వేషన్లు తీసుకొని వచ్చింది అని కానీ నరేంద్ర మోడీ రిజర్వేషన్లను తొలగిస్తానని చెప్పడం మన అభివృద్ధికి ఆటంకం కలిగించడమేనని మండిపడ్డారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి మద్దతిచ్చి మన ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి చేతి గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిందని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు సంవత్సరానికి 4000 ఇండ్లను ఇస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మారేపల్లి సురేందర్ రెడ్డి, మహేందర్, కృష్ణయ్య, నవనీత, లక్ష్మణ్ నాయక్, దేవేందర్ నాయక్, రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రజాపక్షం / వీపనగండ్ల :** మండల కేంద్రమైన వీపనగండ్ల సామాజిక ఆరోగ్యకేంద్రంలో ఈ నెల 30న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అప్తాలమిక్ అసిస్టెంట్ మురళి తెలిపారు. ఉమ్మడి వీపనగండ్ల, చిన్నంబాయి మండలంలోని కంటిరోగులు ఉదయం 9 గంటల లోగారేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలతో ఆసుపత్రి వద్దకు రావాలని సూచించారు. కంటి రోగులను పరీక్షించి ఆపరేషన్ అవసరం ఉన్న వారిని గుర్తించి పాలమూరులోని ఏనుగొండ రామిరెడ్డి కంటి ఆసుపత్రిలో ఉచిత ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి వీపనగండ్ల చిన్నంబావి మండలాల్లోని కంటి రోగులు సద్వినియోగం చేసుకోవాలని అప్తాలమిక్ అసిస్టెంట్ మురళి కోరారు.




## ఎన్నికల్లో బిజెపిని ఓడిద్దాం

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దళితులకు బద్ధశత్రువైన బిజెపిని ఓడిద్దామని డిహెచ్‌పిఎస్ రాష్ట్రప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్ అన్నారు. దళితహక్కులపోరాటసమితి సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కౌన్సిల్ సమావేశం అవుటవెంకటస్వామి అధ్యక్షతన సమావేశం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మారుపాక అనిల్‌కుమార్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం దళితులకుచేసింది శూన్యమన్నారు. బిజెపిపాలనలో దళితులకు రక్షణలేదన్నారు. రాజ్యాంగాన్ని కాపాడటంకొరకు ఇండియాకూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. బిజెపి మోడినేతృత్వంలో అధికారంలోకి వచ్చాక దేశంలో మత సామరస్యంతీవ్రంగా దెబ్బతిన్నదన్నారు. లౌకికదేశాన్ని హిందూరాజ్యంగా మార్చడానికి కేంద్రంలోని మోడిప్రభుత్వం శరవేగంగా పావులు కదుపుతుందన్నారు.నోట్లరద్దుతో దేశాన్ని అల్లకల్లోలం చేశారన్నారు. కరోన సమయంలో ప్రజలను గాలికొదిలేశారన్నారు. కార్మికచట్టాలు, రైతుచట్టాలతో రైతులను, సామాన్యులను అష్టకష్టాలుపెట్టారు అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు అందనంత ఎత్తుకి ఎదుగుతూ సామాన్యుడిబతుకు భారమైందన్నారు. ఈసమావేశంలో డిహెచ్‌పిఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి బండిలక్ష్మీపతి,నాయకులు శ్రీనివాసులు, బాలపీరు, శివశంకర్, సురేష్, బండిశ్రీను,దాసరిబాలకృష్ణ, తప్పెటకిరణ్‌కుమార్ పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం / వీపనగండ్ల :** మండల పరిధిలోని సింగినేనిపల్లిలో అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందిన మైలారం బాలయ్య కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్థిక సాయం అందించి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. మృతి చెందిన బాలయ్య కుటుంబ పరిస్థితిని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్ , గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. కుటుంబ పరిస్థితి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం పదివేల రూపాయలను ఆర్థిక సహాయంగా పంపించడంతో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్ , గ్రామ పార్టీ నాయకులు మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుఉటంబానికి ఎల్లవేళలా బీఆర్ఎస్ పార్టీ తోడుగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు, మౌలాలి, కురుమయ్య, రాజవర్ధన్‌రెడ్డి, దామోదర్ తదితరులు ఉన్నారు.



## వంశీచందర్‌రెడ్డి గెలుపు కోసం కృషి

**ప్రజాపక్షం / కొత్తకోట :** కొత్తకోట టౌన్ యూత్ నాయకులతో కొత్తకోట టౌన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ టీసీ నాగన్న , టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతులపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి గెలుపు కోసం ఏ విధంగా ముందుకువెళ్లాలని పలు సూచనలు సలహాలు చేశారు. కాంగ్రెస్ గెలుపులో మీ సహకారం అవసరమని నిరంతరం పని చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు నవీన్ కుమార్ రెడ్డి, మండల ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు సాయిరాం, టౌన్ అధ్యక్షులు శ్యాం కుమార్ , యూత్ నాయకులు డిసి శ్రీకాంత్ , గోపి, అజూ, మహేశ్వర్ రెడ్డి, నాజీమ్ , చెందు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



## గడ్డివాము బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

ప్రజాపక్షం / వనపర్తి టౌన్ : 30 గేదెలను పెంచుకుంటూ తద్వారా వచ్చే పాడిని విక్రయిస్తూ జీవనోపాధి కొనసాగించే ఆ కుటుంబం గేదెల కోసం సమకూర్చుకున్న గడ్డి పూర్తిగా కాలిపోవడంతో మూగ జీవాలకు ఆహారం ఏర్పాటు చేయలేక నానా యాతన పడుతున్నారని తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి సోమవారం బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన తక్షణ సహయంగా గేదెలకు పశుగ్రాసాన్ని ఏర్పాటు చేసుకునేందుకు ఆర్థిక సహాయం చేశారు. ఉన్నతాధికారులతో మాట్లాడి మరింత పశుగ్రాసం వారికి అందేలా చూస్తానని భరోసా కల్పించారు. ఎమ్మెల్యే ఇచ్చిన భరోసాకు బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్ , బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు ముంబై మన్నెంకొండ, శేఖర్ రెడ్డి, నందిమల్ల చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## అభివృద్ధిని గాలికి వదిలి అక్షింతలపై దృష్టిసారించిన బిజెపి

### ఎమ్మెల్యే మేఘారెడ్డి




**ప్రజాపక్షం/వనపర్తి టౌన్ :** దేశంలో , రాష్ట్రంలో, నియోజకవర్గ స్థాయిలోను అభివృద్ధి పనులను గాలికి వదిలేసిన బీజేపీ పార్టీ నేడు అక్షింతలు, రాముడు అంటూ మరోసారి ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తుందని బీజేపీ మాటలు నమ్మవద్దని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సోమవారం వనపర్తి పట్టణంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సిపిఎం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం రాష్ట్రస్థాయి నియోజకవర్గ స్థాయిలోను కార్పొరేట్ వ్యవస్థను పటిష్టపరుస్తూ నిరుపేదల నడ్డి విరుస్తోందని ఆయన విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ నిరుపేదల అకౌంట్‌లలో డబ్బులు జమ చేస్తామని , నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని ఎన్నో హామీలు ప్రకటించిన నేటికి ఏ ఒక్క హామీ కూడా అమలు కాలేదని ఆయన అన్నారు. నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని , అదేవిధంగా పార్లమెంట్ లోను తెలంగాణ రాష్ట్ర నుంచి ఎంపీ అభ్యర్థిగా మల్లు రవి ఉంటే ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి, ఎంపీ కూడా మనమే ఉండటం వల్ల గ్రామ స్థాయిలోను నిరాటంకంగా కొనసాగుతుందని ఆయన అన్నారు. మరో 13 రోజుల్లో ఎంపీ ఎన్నికలు ఉన్నాయని, ప్రతి ఒక్కరు 13 రోజులు కష్టపడి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన డాక్టర్ మల్లురవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే మేఘారెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరయ్య, రాష్ట్రకమిటీ సభ్యులు రమణ, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ , గద్వాల జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, వనపర్తి జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ , వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, కాంగ్రెస్ , సిపిఎం పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం

## ఎన్నికలబరిలో 31 మంది

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థులుగా నామినేషన్లు సమర్పించిన వారిలో 4 గురు అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకున్నారని మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ తెలిపారు. సోమవారం కలెక్టర్‌రేట్ సమావేశ మందిరంలో అభ్యర్థుల సమక్షంలో నామినేషన్ల ఉపసంహరణ గడువు ఏప్రిల్ 29 రోజున 35 మంది అభ్యర్థులలో 4 గురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోగా మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల బరిలో 31 మంది పోటీలో ఉన్నారని ఆయన తెలిపారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు సాధారణ పరిశీలకులు, షెవాంగ్ గ్యాచో భూటియా అభ్యర్థుల సమక్షంలో సింబల్‌లను కేటాయించడం జరిగిందన్నారు.

**నామినేషన్లు ఉపసంహరించుకున్న వారు :** 1. మహ్మద్ ఇంతియాజ్ ఇండిపెండెంట్ అభ్యర్థి, 2.మహ్మద్ అబ్దుల్ రహీం ఇండిపెండెంట్ అభ్యర్థి 3.శ్రీకాంత్ పిల్లెల ఇండిపెండెంట్ , 4.కె.జంగయ్య ఇండిపెండెంట్.

ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ షెవాంగ్ గ్యాచో భూటియా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, నామినేషన్లను వేసిన అభ్యర్థులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్‌లో ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్ల ఉపసంహరన



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** నాగర్‌కర్నూల్ 12(ఎస్‌సి) పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థులుగా నామినేషన్లు సమర్పించినవారిలో ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకున్నారని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో అభ్యర్థుల సమక్షంలో నామినేషన్ల ఉపసంహరణ ఏప్రిల్ 29న 21మంది అభ్యర్థులలో ఇద్దరు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలబరిలో 19మంది ఉన్నారని ఆయన తెలిపారు.

## కాంగ్రెస్ నాయకుడికి ఒబెద్దుల్లాకొత్వాల్ పరామర్శ



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్-ప్రతినిధి :** పట్టణానికిచెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహ్మద్‌గౌస్‌ను సోమవారం రాష్ట్రమైనార్టీఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెద్దుల్లాకొత్వాల్ ఆయన నివాసంలో పరామర్శించారు. మహ్మద్‌గౌస్‌కు కిడ్నీ సంబంధిత ఆపరేషన్‌కావడంతో ఆయన ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్నారు. నాగర్‌కర్నూల్‌కి వచ్చిన ఒబెద్దుల్లాకొత్వాల్ గౌస్‌ను పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్‌మైనార్టీసెల్ అధ్యక్షుడు హబీబుర్‌రహ్మన్, కౌన్సిలర్ మహ్మద్‌నిజాం, ముస్లిం మైనార్టీ నాయకులు హబీబ్‌ఖాన్, సాదిక్‌పాష, షేఖ్‌మక్సుద్, మహ్మద్‌నూర్ ఉన్నారు.

## అచ్చంపేటలో పోలీసుల కార్డెన్‌సెర్చ్

**ప్రజాపక్షం/అచ్చంపేట :** పట్టణంలో సోమవారం ఉదయం గోకుల్‌నగర్ ప్రాంతంలో ఉదయం 4గంటలనుండి కార్డెన్‌సెర్చ్ పోలీసులు నిర్వహించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విజయవంతంగా నిర్వహించడం జరిగిందని నాగర్‌కర్నూల్ జిల్లా అడిషనల్‌ఎస్‌పి సిహెచ్ రామేశ్వర్ తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకై లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటుహక్కు ఉపయోగించుకునేందుకు కార్డెన్‌సెర్చ్ ఆపరేషన్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కాలనీలలో ప్రతిఇంటిముందు అనుమానస్పద వ్యక్తులు, నిషేదిత ఆయుధాలు, వస్తువులు, అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం, నాటుసారా గురించి ఆరాతీయడం జరిగిందని తెలిపారు. ఈ ఆపరేషన్‌లో సరైన ధృవపత్రాలులేని 70 ద్విచక్రవాహనాలు , ఒకకారు, ఒక ఆటోను అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో అచ్చంపేట సీఐ రవీందర్, ఎస్ఐ రాము, 90మంది పోలీసులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి నంది పురస్కారానికి ఎంపిక

**ప్రజాపక్షం/అచ్చంపేట :** ఆదర్శ కళానిలయం హైదరాబాద్‌వారిచే స్వర్ణ నంది పురస్కారానికి ఉప్పునుంతల మండలకేంద్రానికి చెందిన కొత్త చిన్నజంగిరెడ్డిని ఎంపికచేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదర్శకళానిలయం చైర్మన్ డాక్టర్ చీరాలప్రకాష్ తెలిపినట్లు జంగిరెడ్డి తెలిపారు. కళాసాహిత్యం, విద్య, వైద్యం,సేవా, వ్యవసాయరంగాలతోపాటు సినీ,టివిరంగస్థల కళాకారులకు వివిధ సేవలు అందిచనవారికి ఈపురస్కారం ఇవ్వనున్నట్లు తెలిపారు.

## వీధికుక్కల నుండి రక్షించండి

**ప్రజాపక్షం/అచ్చంపేట :** అచ్చంపేట పట్టణంలో వీధికుక్కలబారినుండి రక్షించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రతిరోజు పదినుండి 20మందికి కుక్కలుకాటువేస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. గత పదిరోజుల నుండి కుక్కలబెడద ఎక్కువైందని ఆరోపిస్తున్నారు. ఈవిషయంపై మున్సిపల్ కమీషనర్ శ్యాంసుందర్ , చైర్మన్ నర్సింహ్మాగౌడ్‌కు స్థానికులు వినతిపత్రం అందజేయగా త్వరలో డాగ్‌క్యాచర్స్‌ను పిలిపించి పట్టణంలో కుక్కలబెడదలేకుండా చేస్తామని తెలిపారు.

## ఆర్‌టిసి డ్రైవర్ హఠాన్మరణం

**ప్రజాపక్షం/అచ్చంపేట :** స్థానిక ఆర్‌టిసి డ్రైవర్ మీనుగు రాములు(45) విధినిర్వహణలో ఉండగా ఆకస్మికంగా మృతిచెందాడు. రాములు చాతీనొప్పితో మరణించినట్లు ఆర్‌టిసి ఉద్యోగులు తెలిపారు. రాములుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిపారు. ఆదివారం చాతీనొప్పిరావడంతో జిల్లా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించినట్లు తెలిపారు.



## భరత్‌ప్రసాద్‌కి మద్దతుగా బిజెపి ప్రచారం

ప్రజాపక్షం/కల్వకుర్తి : పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి భరత్‌ప్రసాద్‌ను గెలిపించాలని కోరుతూ పట్టణంలో బిజెపి నాయకులు ప్రచారం నిర్వహించారు. గాంధీనగర్ 22వవార్డులో బిజెపిరాష్ట్రకౌన్సిల్‌సభ్యులు మొగిలిదుర్గాప్రసాద్ విద్యానగర్‌కాలనీలో 12వవార్డు మున్సిపల్ కౌన్సిలర్ నీరుకంటిమంజుల రాఘవేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు ప్రచారం నిర్వహించారు. ఎన్నికలహామీలోభాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడి అయోధ్యలో ఆలయాన్ని నిర్మించడం చరిత్రలో దేశంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతోపాటు ఎన్నో చారిత్రకనిర్ణయాలు తీసుకున్న ఘనత నరేంద్రమోడికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో బిజెపిపట్టణ అధ్యక్షుడు బోడనర్సింహ్మా, నరేష్‌గౌడ్, శ్రీకాంత్, కిరణ్, శివరామకృష్ణ,కౌశిక్, శివ,బాలకృష్ణ పాల్గొన్నారు.

## వడగాల్పులతో జాగ్రత్త

**ప్రజాపక్షం / వీపనగండ్ల :** రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల నుంచి ప్రజలు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మండల వైద్యాధికారి డా. వంశీకృష్ణ సూచించారు. సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజల ఆరోగ్యంపై ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రోజుకు ఉష్ణోగ్రత్తలు పెరుగుతుండటంతో ప్రజలు ఎండలో తిరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని ఉపాధి హామీ పథకం పనుల్లో చేస్తున్న కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించి వడదెబ్బ తగలకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కల్పించాలని తెలిపారు. గర్భిణులు, బాలింతలు క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రిలోనే సురక్షితమైన కాన్పులు జరుగుతాయని సూచించారు. గర్భిణులు ప్రతి నెల ఆరోగ్యకేంద్రానికి వచ్చి వైద్యుల సలహాలు సూచనలు తీసుకొని మందులు వాడాలని కోరారు.

## మల్కాజిగిరి బరిలో 22మంది అభ్యర్థులు

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమ వారంతో ముగిసింది. ఈ మధ్యాహ్నం 3 గంటల వరకు ఉపసంహరణలు పూర్తవటంతో మల్కాజిగిరి పార్లమెంటు స్థానానికి జరుగుతున్న ఎన్నికల బరిలో 22 మంది పోటీలో ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం తెలిపారు. ఈ నెల 18 నుండి 25 వరకు కొనసాగిన నామినేషన్ల పర్వంలో 114 మంది అభ్యర్థులు 177 నామినేషన్ పత్రాలను దాఖలు చేయగా ఆ మరుసటి రోజు జరిగిన స్క్రూటినీలో 77 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించం జరిగిందని ఆయన తెలిపారు. మిగిలిన అభ్యర్థుల్లో సోమవారం ముగిసిన ఉపసంహరణల పర్వంలో 15 మంది అభ్యర్థులు ఉపసంహరించుకోగా పోటీలో 22 మంది రంగంలో ఉన్నారన్నారు. పోటీలో ఉన్న 22 మంది అభ్యర్థులకు గుర్తులు కేటాయించామని ఆయన పేర్కొన్నారు. వీరిలో 22 మంది స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు.

## ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చట్టరీత్యా నేరం



**ప్రజాపక్షం/దుండిగల్ :** ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని దుండిగల్ మండలం ఎమ్మార్వో సయ్యద్ మతిన్ అన్నారు. సోమవారం దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలోని సర్వేనెంబర్ 120 డి.పి పల్లి లో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదులు రావడంతో కూల్చివేతలకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ భూమినీ దళారుల వద్ద కొని మోసపోవద్దని ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని ఖచ్చితంగా కూల్చివేస్తామని నిర్మాణాలు చేపట్టడం చట్టరీత్యా నేరమని అన్నారు. విఆర్ఓ మహేందర్ రెవెన్యూ అధికారులు తదితరులు కూల్చివేతల్లో పాల్గొన్నారు.

## బాపూజీ హైస్కూల్‌లో వేడుకలు




**ప్రజాపక్షం/జగద్గిరిగుట్ట:** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి వెంకటేశ్వర్ నగర్ లోని బాపూజీ హైస్కూల్లో సోమవారం నర్సరీ నుండి తొమ్మిదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఫైనల్ సెలబ్రేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్. ఎన్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం నర్సరీ నుండి 9వ తరగతి వరకు చదువుతున్న ప్రతి విద్యార్థి విద్యార్థులకు రిజల్ట్స్ సందర్భంగా పలువురు విద్యార్థులకు బహుమతులను నగదు రూపంలో అందజేస్తామని తెలియజేశారు. స్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థి విద్యార్థులు ఆటపాటలతో నృత్యాలతో స్కూల్ అంత సందడిగా కొనసాగింది.

## రాగిడికి మద్దతుగా ప్రచారం



**ప్రజాపక్షం/చర్లపల్లి:** బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి గెలుపే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు ఎంఎల్ఏ బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని శివసాయినగర్ కాలనీ,కాప్రాలో పలు కాలనీలో బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్‌గిరి పార్లమెంటు అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఆర్ఎల్ఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి చేసిందేమి లేదని ఆయన అన్నారు. ప్రతి కార్యకర్త ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేసి అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నేమూరి మహేష్ గౌడ్,నవీన్‌గౌడ్,బద్రుద్దీన్,మహేందర్‌రెడ్డి,గిరిబాబు,సారా అనిల్,శ్రీకాంత్ రెడ్డి,రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సృజనాత్మకత వెలికితీయాలి



**ప్రజాపక్షం/చర్లపల్లి:** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకశక్తిని జెవివి ఆ ధ్వర్యంలో వెలికితీస్తుందని శాస్త్ర ప్రచార రాష్ట్ర కమిటీ అధ్యక్షులు విక్రమ్ అన్నారు.జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరంలో 5వ రోజు శాస్త్ర ప్రచారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థులకు నిత్యం మనం ఉపయోగించే వాటర్ బాటిల్స్, స్ట్రాస్, బెలూన్స్,కోడిగుడ్లు, ఎలక్ట్రికల్ వైర్స్,స్విచ్చ్,బ్యాటరీ,ఎల్ఈడి బల్స్, మేకులు వంటి వస్తువులను ఉపయోగించి సైన్స్ సంబంధించిన ప్రయోగాలను ఏలా చేయాలో వివరించారు.జెవివి జిల్లా కార్యదర్శి జెన్నీ,నాయకులు పి నాగరాజు,శివప్రసాద్,శివశంకర్‌రెడ్డి,ఉజ్మాషేక్ పాల్గొన్నారు.

## మహిళల పాత్ర అమూల్యం

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ పట్టాణంలో రాజీవ్‌గృహకల్ప ,రామయ్యగూడ ,ఎఐజి లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా సంగీతరెడ్డి మాట్లాడూతు భారతీయ సంస్కృతిసాంప్రాదాయాలను కాపాడడంలో మహిళల పాత్ర అమూల్యమైనది అన్నారు. దేశాన్ని చేవేళ్లను అభివృద్ధి పథకంలో నడిపించాలి అంటే 13న జరగనున్న పోలింగ్ లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గోని కమలం పువ్వుగుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కొండ సంగీతారెడ్డి తెలిపారు. అనంతరం యువ మోర్చా సమావేశంలో మాట్లాడుతూ చేవేళ్ల ప్రాంతంలో యువతీ యువకుల అభివృద్ధి కోసం కొండ విశ్వేశ్వర్‌రెడ్డి ని గెలిపించాలని అన్నారు. మోధీని మరోసారి ప్రధనిని చేయాలని అన్నారు. చేవేళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి కుతంత్రాలతో గెలివలని చూస్తున్నారని అన్నారు. జిల్లా అధ్యక్షులు మధవరెడ్డి ,తదితరులు పాల్గోన్నారు.

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత



**ప్రజాపక్షం/తాండూరు:** దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత నెలకొంటుందని తాండూరు ఎంఎల్ఏ బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం తాండూరు మండల పరిధి జిన్ గూర్తి గ్రామంలో హనుమాన్ ఆలయం ముందు ధ్వజ స్తంభ పునర్ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో ఎంఎల్ఏ పాల్గోన్నారు. ముందుగా ఎంఎల్ఏ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక నాయకులతో కలసిన ధ్వజ స్థంభం పున్ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గోన్నారు. నాయకులు ఉత్తమ చంద్,టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్,పిఎస్‌సిఎస్ చైర్మన్ రవిందర్‌గౌడ్, కరణం పురుషోత్తమరావు, గ్రామ పెద్దలు రాంలింగారెడ్డి,తదితరులు ఉన్నారు.

## 'ఎక్కువ మొత్తంలోనే సరఫరా చేస్తున్నాం'



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఉస్మానియా యూనివర్సిటీకి జలమండలి రెండు మార్గాల ద్వారా తాగు నీరు సరఫరా చేస్తోంది. ఓ అండ్ ఎం డివిజన్ 7 పరిధిలోని తార్నాక, ఓ అండ్ ఎం డివిజన్ 5 పరిధిలోని అడిక్ మెట్ సెక్షన్‌ల నుంచి నీటి సరఫరా జరుగుతోంది. క్యాంపస్‌కు ఒప్పందం ప్రకారం 200 ఎంఎం డయా పైపులైన్ ద్వారా 455 కెఎల్‌డి నీరు సరఫరా చేయాలి కానీ, జలమండలి ప్రస్తుతం 1194 కెఎల్‌డి నీరు సరఫరా చేస్తోందని అధికారులు తెలిపారు. అడిక్ మెట్ నుంచి 100 ఎంఎం డయా పైపులైన్ నుంచి మరో 50 కెఎల్‌డి నీరు సరఫరా చేయాల్సి ఉండగా, ప్రస్తుతం 77 కెఎల్‌డి పరిమాణం గల నీటిని సరఫరా చేస్తోంది. ఒయుకు జలమండలి ఒప్పందం ప్రకారం 505 కెఎల్‌డి సరఫరా చేయాలి కానీ, అదనంగా 689 కెఎల్‌డిల నీరు సఫరా చేస్తోంది. ప్రస్తుతం మరో 77 కెఎల్‌డి కలిపి, 1271 కెఎల్‌డి నీరు సరఫరా చేస్తోంది. అంతర్గత పైపులైన్‌ల నిర్వహణ మాత్రం యూనివర్సిటీ సిబ్బంది పరిధిలోనే ఉంది. నీటి సరఫరా అంశంపై జలమండలి ఎం.డి. సుదర్శన్ రెడ్డి, యూనివర్సిటీ వైస్ చాన్సలర్ రవీందర్ తో ఫోన్‌లో మాట్లాడారు. దీనికి సంబంధించిన వివరాలపై ఆరా తీశారు. తప్పుడు వార్తలకు కారణమైన వార్డెన్‌పై వైస్ ఛాన్సలర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జలమండలి ఉన్నతాధికారులు సంబంధిత అసిస్టెంట్ ఇంజినీర్‌తో కలిసి ఒయు క్యాంపస్‌ను సందర్శించారు. ఆయన కూడా ప్రస్తుత పరిస్థితిపై జలమండలి అధికారులతో చర్చించారు. ఒప్పందం కంటే ఎక్కువే నీరు సరఫరా చేస్తున్నట్లు నిర్ధారించారు. అవసరం అయితే ఒయు అధికారుల అభ్యర్థన మేరకు మరింత నీరు సరఫరా చేసేందుకు జలమండలి సిద్ధంగా ఉందని జలమండలి అధికారులు చెప్పారు.

# కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు సంక్షేమం

మాజీ ఎంఎల్ఏ కూన శ్రీశైలంగౌడ్



**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం సాధ్యమవుతుందని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సుభాష్ నగర్ డివిజన్‌లోని నర్సింహ బస్తీ, పాండు బస్తీ, దయానంద్ నగర్, సంతోష్ నగర్, ప్రియాంక కాలనీ, కృషి కాలనీలలో మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునిత మహెందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ముమ్మరంగా ప్రచారం చేశారు. ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంచుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కూన అభ్యర్థించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఒక్కటై కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా మల్కాజ్ గిరి పార్లమెంట్ సెగ్మెంట్‌లో గెలుపు కాంగ్రెస్‌దే అని ధీమాను వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పట్ల ప్రత్యేక అభిమానం ఉందని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి మెజారిటీ ఇచ్చి కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. వేసవి కాలంలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ఎలాంటి అలసత్వం వహించినాఉపేక్షించమనిహెచ్చరించారు. మల్కాజ్‌గిరి ఎంపీగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డిని అభివృద్ధి చేయనీయకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం అడ్డంకులు సృష్టించిందని, ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినే ఉన్నారని కాబట్టి మన సెగ్మెంట్‌ని, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవడానికి సీఎం సుముఖంగా ఉన్నారని పేర్కొన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలంతా హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో కాంగ్రెస్‌ని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీధర్‌రెడ్డి,రంగారావు, గుంజ శ్రీనివాస్, రాములు, శంకర్, సంజీవ్, వాణి, వినోదమ్మ, మస్తానమ్మ, నాగరాజు, ప్రసాద్, గుబ్బల రమణ, రంగనాథ్, శ్రీనివాస్, తులసీ పాల్గొన్నారు.

## 'మేడే'కు సర్వం సిద్ధం




**ప్రజాపక్షం/జగద్గిరిగుట్ట:** 138వ మేడే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్త ంగా ఉన్న ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా సోమవారం షాపూర్ నగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో పత్రిక ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ దేశాలకు అతీతంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్ని దేశాల్లోని కార్మికులు పాల్గొనే ఏకైక కార్యక్రమం మేడే నని అందులో భాగంగానే కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కార్మికులు కూడా మేడే కార్యక్రమాల్లో పాల్గొని నాటి అమరుల త్యాగాలను గుర్తు చేసుకుంటు రాబోయే రోజుల్లో కార్మికుల హక్కులను కాపాడుకోవడానికి చేయాల్సిన కార్యక్రమాలను చర్చించుకుని కార్మిక రాజ్య స్థాపన కొరకు నడుంబిగిద్దామని అందుకోసం అన్ని శాఖల కార్యదర్శులు తగు ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. 8 గంటల పనిదినాలు కోసం, 24 వేలు కనీస వేతనాల కోసం,ప్రతి కార్మికుడికి ఉద్యోగ భద్రత కొరకు,ఈ ఎస్ ఐ, పెన్షన్ అమలు కొరకు పోరాడాలని, ఈ సదుపాయాలు కలగాలంటే కేవలం కార్మిక రాజ్యం స్థాపన ద్వారానే సాధ్యం కావున ప్రతి ఒక్కరు లక్ష్యాల కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసురత్నం, సీపీఐ కార్యదర్శి ఉమా మహేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు స్వామి, కార్యదర్శి శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షుడు హరినాథ్ రావు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు కాంగ్రెస్ అండ

**ప్రజాపక్షం/నవాబుపేట్ :** మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న పార్టీలకు చమరగీతం పాడాలని నవాబుపేట్ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య అన్నారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బి బ్లాక్ అధ్యక్షులు పోలీస్ మధుసూదన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, కొండల్ యాదవ్, కార్యకర్తలతో కలిసి తిమ్మారెడ్డి పల్లి, నాగిరెడ్డి పల్లి, కేశవపల్లి తాండ, కేశవపల్లి, మూలమాడ గ్రామాలలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలతో సంబంధం లేకుండా పిలిస్తే పలికే మంచి మనసున్న గొప్ప నాయకుడు గడ్డం రంజిత్ రెడ్డి చేవెళ్ల ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపే నాయకుడు రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని అన్నారు. ప్రతిఒక్కరూ తమ బాధ్యతగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని గ్రామ ప్రజలను కోరారు. చేవెళ్ల నుంచి అత్యధిక మెజార్టీతో రంజిత్ రెడ్డిని గెలిపించి పార్లమెంట్ కు పంపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శివప్రసాద్, సంజీవరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మహిళా అధ్యక్షులు ప్రభావతి,నాయకులు రంగారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, కర్ణంరఘు,రామకృష్ణ,శేఖర్, యాదయ్య, అశోక్, నర్సిములు,మహిళా నాయకులు మంజుల, బాలమణి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాలతో అధికారంలోకి వచ్చారు

తాండూరు మాజీ ఎంఎల్ఏ పైలెట్ రోహిత్‌రెడ్డి



**ప్రజాపక్షం/తాండూరు:** అబద్ధపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని తాండూరు మాజీ ఎంఎల్ఏ పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా సోమవారం బషీరాబాద్ మండల పరిధి మైల్వార్ ఏకాంబరి రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం మండల పరిధిలో పలు గ్రామాలలో పర్యాటించిన పైలెట్ రోహిత్‌రెడ్డి స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఏ పైలెట్ రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కేసిఆర్ పాలన పొంగనే కరెంటు కష్టాలు వచ్చాయని, సాగు, తాగునీటికి ప్రజలకు ఇబ్బందులకుగురవుతున్నారని అన్నా రు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన మోసపూర్తి హామీలను ప్రజలు గమనించాలని, తెలిసి తెలియక చీకటి రోజులు తెచ్చుకున్నామని వాపోయారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకుని వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కేసిఆర్ హయంలో చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాయని గుర్తు చేశారు. కష్ట వచ్చిన నష్టం వచ్చినా ఆదుకునేనాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ గుర్తు చేశారు. బిజెపి అభ్యర్థి కొండను ప్రజలు ఎవ్వరు గుర్తు పట్టారని, తాండూరు పది మందిని కూడ గుర్తు పట్టారని విమర్శించారు. తాండూరుకు రమ్మని పిలిచిన రాని ఎంపి రంజీత్‌రెడ్డి ఇప్పుడు తాండూరుకు వస్తున్నాడని ఎద్దేవ చేశారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బైండ్ల విజయ్‌కుమార్ మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి(రాజు) జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రాజుగౌడ్,వైస్ ఎంపిపి అన్నపూర్ణ, అనంతయ్య, పాండురంగా రెడ్డి, అశోక్ గౌతమ్ ఉన్నారు.

# మోసపూరిత వాగ్దానాలతో దోచుకున్నారు!

మూడుచింతలపల్లి వైస్ ఎంపిపి మంద శ్రీనివాస్‌రెడ్డి



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** అమాయక గిరిజన ప్రజల భూములను కబ్జా చేసిన మీ మాజి మంత్రి మల్లారెడ్డి పెద్ద దొంగ అని మా సిఎం రేవంత్‌రెడ్డిని విమర్శించే హక్కులేదని, పదేళ్ల మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి హామీలను అమలుచేయకుండా ప్రజలను మోసం చేశారని కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకుడు, మూడుచింతలపల్లి మండల వైస్ ఎంపిపి మంద శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం మూడుచింతలపల్లి మండలం కొల్తూర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం సరఫరా చేస్తున్న నిరంతర ఉచిత విద్యుత్‌పై రైతులతో మాట్లాడారు. ఇటీవల బిఆర్ఎస్ నాయకులు కొల్తూర్ గ్రామంలోని ఓ రైతు పొలం కరెంట్ లేక ఎండిపోయిందని చేసిన విమర్శలను కాంగ్రెస్ నాయకులు తిప్పికొట్టారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి మంద శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బొమ్మలపల్లి నర్సింహాయాదవ్‌లు మాట్లాడుతూ బోరు బావి చెడిపోయి పంట ఎండిపోతే బిఆర్ఎస్ నాయకులు మాత్రం విద్యుత్ లేక పొలం ఎండిపోయిందని అనడం విడ్డూరమని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అధికారులను బెదిరించి డబ్బులను దండుకున్నారని ఆరోపించారు. సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ప్రకటిస్తే బిఆర్ఎస్‌ను విలీనం చేస్తామని మాయ మాటలు చెప్పి ప్రజాదరణ చూసుకుని సిఎం కేసిఆర్ గద్దెనెక్కిండని విమర్శించారు. బిఆర్ఎస్ నాయకులు ఇప్పటికి అధికారంలో ఉన్నామని భ్రమపడుతున్నారని ప్రజలు ప్రతిపక్ష హోదాలో కూర్చోబెట్టిన ఇంకా బుద్ధి రాలేదని అన్నారు. విద్యార్థుల ఆత్మబలిదానాలతో వచ్చిన తెలంగాణను బిఆర్ఎస్ నాయకులు నిలువుదోపిడితో దోచుకున్నారని ఆగ్రహం చెందారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్‌ను నిరంతరం సరఫరా చేస్తుందని బిఆర్ఎస్ ప్రభుత్వం కంటే మెరుగైన విద్యుత్‌ను అందిస్తున్నామని లేకుంటే ఏలాంటి చర్చలకైన సిద్ధమేనని ప్రకటించారు. అనవసరంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. గ్రామశాఖ అధ్యక్షుడు నర్సారెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, విష్ణుగౌడ్, నర్సింహా, భూపాల్‌రెడ్డి, గురువయ్య, రాజేంద్రప్రసాద్, వేణుగోపాల్‌రావు, జెర్రిపోతుల నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతుల్లేని నిర్మాణాలపై స్పందించరేమి?



**ప్రజాపక్షం/దుండిగల్ :** ఇటీవలే దుండిగల్ మున్సిపల్ పరిధిలో యదేచ్ఛగా మున్సిపల్ అనుమతులు లేకుండా అతి భారీ షెడ్ల నిర్మాణ పనులు జోరందుకున్నాయి. మున్సిపల్ పరిధిలో నిర్మాణాలపై కొరాడ జులుపిస్తున్న ఉన్నతాధికారులు కొన్నిటిపై ఉదాసీనత వైఖరి అవలంబించడంతో నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. వివరాల్లోకి వెళితే బౌరంపేట్ సర్వీస్ రోడ్ పక్కనే భారీ షెడ్ నిర్మాణ పనులు జరుగుతున్నయి. డిపి పల్లి లో మరో షెడ్ నిర్మానం బాదుర్ పల్లి గ్రామానికి వెళ్లి దారిలో ప్రైమ్ మార్క్ నిర్మాణ సంస్థ పక్కనే అతిబారి షెడ్డు నిర్మాణ పనులు చకచగా జరుగుతున్న దుండిగల్ మున్సిపల్ టిపిఓ చర్యలకు వెనుకడుగు వేస్తున్నారు. మున్సిపల్ అనుమతులను తుంగలో తొక్కి యదేచగా నిర్మాణాలు జరుగుతున్న అధికారులు అటు వైపు అన్నెత్తి చూడడం లేదు నేటికైనా మున్సిపల్ అనుమతులకు విరుద్ధంగా నిర్మిస్తున్న నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుని అక్రమ నిర్మాణాలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పోకడల వల్లే రైతులకు కష్టాలు

డిసిఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** రైతులు పండించిన పంటలు ఎండిపోయి దిక్కుతోచని స్థితిలో రైతులుంటే వారిని ఓదార్చాల్సింది పోయి రైతుల దుఃఖాలను కాంగ్రెస్ నాయకులు అవమానపరుస్తున్నారని డిసిఎంఎస్ వైస్ చైర్మన్, శామీర్‌పేట వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మధుకర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మూడుచింతలపల్లి మండలం అనంతారంలో బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. అలాగే రైతుల విన్నపం మేరకు గ్రామంలో ఎండిపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎంగా కేసిఆర్ ఉన్నప్పుడు ఒక్క ఎకరా పంట ఎండిపోలేదని రైతుల జేబుల్లో కాసులు గలగలాడుతుండేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కరువు కాటకాలు తాండవిస్తున్నాయని నాలుగు నెలలు గడవక ముందే రైతులు పంటలు ఎండుముఖం పట్టాయని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో నిరంతర విద్యుత్‌తో పంటలు పండించి దాన్యన్ని విక్రయ కేంద్రాల్లో అమ్మేవారని, ప్రస్తుతం పంటలు ఎండిపోయి రైతులు బోరున విలపిస్తున్నారని వాపోయారు. కాంగ్రెస్‌కు రైతుల పట్ల చిత్తశుద్ధి లేదని రైతులను పట్టించుకోకుండా రాజకీయాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. కేసిఆర్ పాలన రావాలంటే ఎంపి ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి ఓటు వేయాలని రైతులను కోరుతున్నామని చెప్పారు. రైతుల పంటలు ఎండిపోతున్నాయని గ్రామగ్రామాన తిరిగి రైతులను ఓదార్చుతుంటే కాంగ్రెస్ నాయకులు మాత్రం అవన్ని అబద్ధాలని ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి రైతులకు న్యాయం చేయాలని, పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు మల్లేష్‌గౌడ్, మాజి సర్పంచ్‌లు నర్సింహారెడ్డి, విష్ణువర్దన్‌రెడ్డి, సింగం అంజనేయులు, బాల్‌రాజ్, నవీన్‌కుమార్, కోఆప్షన్ సభ్యుడు గౌస్‌పాషా, నాయకులు గౌటె గోపాల్, రాంరెడ్డి, ఆది రమేష్, సర్వన్, మధు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో పలువురు చేరిక



**ప్రజాపక్షం/నవాబుపేట్ :** బిఆర్ఎస్ పార్టీలో ఇమడలేక పార్టీలో పనిచేసిన వారికి సరైన గుర్తింపు లేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని రోజు రోజుకు వరుసలా పర్వం కొనసాగుతుంది. ఎమ్మెల్యే సొంత మండలంలోనే బిఆర్ఎస్ పార్టీ సగానికి పైగానే కలి అయిందని చెప్పవచ్చు. నవాబుపేట మండలంలోని గంగ్యాడ గ్రామ మాజీ ఉపసర్పంచ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సోమవారం చేవెళ్ల పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేన భీం భరత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఉప సర్పంచ్ నూలి మౌనేశ్వర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మెంతల వెంకటయ్య, నూలి శ్రీకాంత్, ఆలూరి శివప్రసాద్, వడ్ల భువనేశ్వర్ చారి, బెగరి అశోక్, శెట్టి శివకుమార్ సిఎచ్ మల్లేష్ కుమార్ చేరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భానూరి ఉపేందర్‌రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆలూరి విట్టల్, గ్రామ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు బేగరి రవి, నూలి సాయి కృష్ణ,దోసాడ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు దిశగా బిజెపి పయనం

బిజెపి అధికార ప్రతినిధి తూళ్ళ వీరేందర్‌గౌడ్



**ప్రజాపక్షం/తాండూరు:** రాష్ట్రంలో 15లేదా 16 ఎంపి స్థానాలను బిజెపి పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ళ వీరేందర్‌గౌడ్ దీమా వ్యక్తం చేశారు. సోమవారం తాండూరు తాండూరులోని దుర్గా గ్ర్యాండూర్‌లో ఏర్పాటు చేసిన బూత్ స్థాయి కార్యకర్తల సమాశాని విచ్చేసిన ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశంలో ప్రధాని మోది ప్రభంజనం వీచిందని దేశంలో 400ఎంపి స్థానాలను బిజెపి కైవసం చేసుకుందని, అలాగే రాష్ట్రంలో 15నుండి 16ఎంపి స్థానాలను కైవసం చేసుకోవడం ఖాయమని వెల్లడించారు. ఎప్పుడు ఊహించని విధంగా రాష్ట్రంలో బిజెపి గెలుపు దిశగా పయనిస్తుందని తెలిపారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణముదిరాజ్, నాయకులు బాలేశ్వర్ గుప్తా, నియోజకవర్గ కన్వీనర్ రజనీకాంత్, ఎన్నికల అసెంబ్లి ఇంచార్జీ బాల్‌రాజ్, నాయకులు, జిల్లా అధికార ప్రతినిధి వెంకటేష్, నాయకులు పటేల్ విజయ్‌కుమార్,మాజీ కౌన్సిలర్ శివకుమార్, కౌన్సిలర్‌లు అంతారం లలిత, లావణ్య తదితర నాయకులు పాల్గోన్నారు.

## 'తాగునీటి ఫిర్యాదులకు ప్రాధాన్యం'




**ప్రజాపక్షం/హైదరాబాద్:** బోర్డుదృష్టికి వచ్చి న సమస్యలను పరిష్కరించాలని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్ రెడ్డి అధికారులనుఆదేశించారు. ఖైరతాబాద్ ప్ర ధాన కార్యాలయంలో జలమండలి ఓఅండ్ఎంఅధికారులతో ఎంసిసి(మెట్రో కస్టమర్ కేర్) ఫిర్యాదులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు ప్రణాళికలు వే సుకుని ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు.తాగునీటి సరఫరా,కలుషిత నీరుసమస్యలపై వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. మరోవైపు రోడ్లపై సీవరేజీ ఓవర్ ఫ్లో కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. మ్యాన్ హోళ్లు ఉప్పొంగితే వెంటనే పూడిక తీయాలని వివరించారు. అనంతరం ఎస్‌టిపిపై సమీక్షించారు. చివరి దశలో ఉన్న ఎస్‌టిపిల పనులను పూర్తి చేసి, ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు.ఈ.డి. డాక్టర్ ఎం. సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు, ఈఎన్‌సి, ఆపరేషన్స్ డైరెక్టర్1 అజ్మీరా కృష్ణ, ఆపరేషన్స్ డైరెక్టర్2 స్వామి, ఓఅండ్ఎం, సిజిఎంలు, జిఎంలు, డిజిఎంలున్నారు.

క్రీడ



# ఢిల్లీకి షాక్..

## కోల్‌కతా ఘన విజయం

**కోల్‌కతా:** సొంతగడ్డపై కోల్‌కతా అదరగొట్టింది. ఐపిఎల్ 2024లో భాగంగా ఢిలీతో జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టు 7 వికెట్ల తేడాతో నెగ్గింది. 154 పరుగుల లక్ష్య ఛేదనలో ఫిలిప్ సాల్ట్ (68; 33 బంతుల్లో 7 ఫోర్లు, 5 సిక్స్‌లు) అర్ధశతకంతో చెలరేగాడు. శ్రేయస్ అయ్యర్ (33*), వెంకటేశ్ అయ్యర్ (26*) రాణించారు. ఢిల్లీ బౌలర్లలో అక్షర్ పటేల్ 2, విలియమ్స్ 1 వికెట్ తీశారు. తొలుత బ్యాటింగ్ చేసిన ఢిలీ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 153 పరుగులు చేసింది. కుల్‌దీప్ యాదవ్ (35) టాప్ స్కోరర్. పంత్ (27) మినహా మిగతావారు విఫలమయ్యారు. కోల్‌కతా బౌలర్లలో వరుణ్ చక్రవర్తి 3, వైభవ్ అరోరా 2, హర్షిత్ రాణా, స్టార్క్ 1, నరైన్ 1 వికెట్ తీశారు.

# 'హైదరాబాద్'కు ఏమైంది?



**హైదరాబాద్ :** ఈ ఏడాది ఐపిఎల్ టోర్నీలో హైదరాబాద్ 200+ స్కోర్‌ను నాలుగు సార్లు నమోదు చేసింది. అంతే కాకూండా మెగా లీగ్ చరిత్రలోనే అత్యధిక పరుగులను సాధించిన జట్టుగానూ చరిత్రకెక్కింది. ఇప్పటి వరకు ఐపీఎల్‌లో అత్యధిక పరుగులు చేసిన బెంగళూరు రికార్డును బ్రేక్ చేసింది. అంతే కాకుండా తమ రికార్డును తామే తిరగరాస్తూ ఏకంగా 287 పరుగులు చేసింది. ఇప్పటి వరకు ఈ స్కోర్‌ను మరే టీమ్ సాధించలేకపోయింగది. అలాంటి జట్టు ప్రత్యర్థులు నిర్దేశించిన 207, 213 పరుగుల లక్ష్యాలను ఛేదించలేకపోతోంది.

ఆ ముగ్గురి పొరపాటు వల్లనే: సన్‌రైజర్స్ తమ తొలి మ్యాచ్‌లో 209 పరుగుల టార్గెట్‌ను రీచ్ అయ్యేందుకు చివరి వరకూ పోరాడింది. అయితే ఆ మ్యాచ్‌లో కేవలం నాలుగు పరుగుల తేడాతో ఓటమిని చవిచూసింది. ఇక గత రెండు మ్యాచుల్లో అయితే సన్‌రైజర్స్ విజయానికి చేరువగా కూడా రాలేకపోయింది. అయితే ఈ మూడు మ్యాచుల్లోనూ టాప్ ఆర్డర్ ప్లేయర్లు సరైన పెర్ఫామెన్స్ ఇవ్వకపోవడం గమనార్హం. అయితే సన్‌రైజర్స్ భారీ స్కోర్లు చేయడంలో ప్రధాన పాత్ర పోషించారు ట్రావిస్ హెడ్ అభిషేక్ శర్మ, హెన్రిచ్ క్లాసెన్. కానీ ఈ ముగ్గురు ఛేజింగ్‌లో మాత్రం పూర్తిగా విఫలమవుతున్నారు. ఆ జట్టులోని మిగతా ప్లేయర్లైన నితీశ్ రెడ్డి, ఐడెన్ మార్‌క్రమ్, అబ్దుల్ సమద్ పరిస్థితి కూడా ఇంచుమించు ఇదేలా ఉంది.

యంగ్ ప్లేయర్స్ సంగతేంటి?: ఇప్పుడిప్పుడే ఆల్‌రౌండర్‌గా ఎదుగుతున్న తెలుగుతేజం నితీశ్ రెడ్డి కూడా కొన్ని మ్యాచుల్లో మంచి స్కోర్ చేసి జట్టును ఆదుకున్నాడు. ఇక మరో యంగ్ ప్లేయర్ అబ్దుల్ సమద్ కూడా తొలుత బ్యాటింగ్ చేసినప్పుడు ధనాధన్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. కానీ ఛేజింలో వీరు కూడా టాప్లే ప్లేయర్లులా డీలా పడిపోతున్నారు. షహబాజ్ ఫర్వాలేదనిపిస్తున్నా కూడా అతడి పెర్ఫామెన్స్ జట్టుకు సరిపోవడం లేదు. సీనియర్ ప్లేయర్ ఏడెన్ మార్‌క్రమ్ కూడా జట్టును గెలిపించలేకపోతున్నాడు. ఇదిలా ఉండగా, టాప్ ఆర్డర్ కష్టాల్లో ఉన్నప్పుడు మిడిలార్డర్ ప్లేయర్లు టీమ్ గెలుపుకు సహకరించాసి. కానీ, ఈ జట్టులో అది ఓ లోటులా మారిపోయింది. దీంతో సన్‌రైజర్స్ మిగిలిన ఐదు మ్యాచుల్లోనూ గెలిస్తే తప్ప ప్లేఆఫ్స్ అవకాశాలు మరింత మెరుగ్గా ఉండవంటూ విశ్లేషకుల మాట.

**బౌలర్లు కూడా సాయం చేయాలి:** తొలుత బ్యాటింగ్ చేసినప్పుడు హైదరాబాద్ భారీ స్కోర్లు చేస్తుండటం వల్ల బౌలర్లపై పెద్దగా ఒత్తిడి ఉండటం లేదు. 287 కొట్టిన సమయంలో ప్రత్యర్థి జట్టు 265 పరుగులు చేసింది. ఇక 277 స్కోరు చేసినా గెలుస్తామన్న నమ్మకం చివరి బంతి వరకూ ఉండేది కాదు. దీంతో విజయాలు సాధించినా బౌలర్లు విఫలం కావడం సన్‌రైజర్స్‌ను కాస్త ఇబ్బందికి గురి చేస్తోంది. ఈ సీజన్‌లో భారీగా పరుగులు సమర్పిస్తున్న బౌలర్ల జాబితాలో హైదరాబాద్ ప్లేయర్లు కూడా ఉన్నారు. ఫస్ట్ బౌలింగ్ చేసిన సమయంలో పెద్దగా మంచు ఎఫెక్ట్ ఉండదు. దీంతో ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేసేందుకు మన దగ్గర చాలా అవకాశాలు ఉంటాయి. కానీ, హైదరాబాద్ బౌలర్లు మాత్రం గత రెండు మ్యాచుల్లో ధారాళంగా పరుగులను ఇచ్చేశారు. స్పీడ్ ఎంత ముఖ్యమో, బ్యాటర్, పిచ్‌ను బట్టి స్లో డెలివరీలు, ఆఫ్ కట్టర్‌లను సంధించాల్సిన అవసరం కూడా అంతే ఉంది.

## వచ్చే వేలంలో అశ్విన్ అన్‌సోల్డ్

**న్యూఢిల్లీ :** టి20 ప్రపంచ కప్ జట్టులో స్థానం కోసం తీవ్రమైన పోటీ ఉంది. ఐపిఎల్‌లో రాణిస్తూ తమ అదృష్టాన్ని పరీక్షించుకొనేందుకు యువ క్రికెటర్లతోపాటు సీనియర్లూ సిద్ధంగా ఉన్నారు. కానీ, వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రదర్శన మాత్రం దారుణంగా ఉంది. రాజస్థాన్ వరుస విజయాలతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతున్నప్పటికీ.. అశ్విన్ ఆటతీరు మాత్రం నిరాశపరుస్తోంది. దీంతో అతడిని పొట్టి కప్ పరిగణనలోకి తీసుకొనే అవకాశాలు చాలా తక్కువ. స్పెషలిస్ట్ స్పిన్నర్ రేసులో చాహల్, కుల్‌దీప్ ముందున్నారు. ఇక స్పిన్ ఆల్‌రౌండర్‌గా జడేజాదే స్థానం. ఈ క్రమంలో భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ అశ్విన్ ఐపీఎల్‌లో కొనసాగే అవకాశాలపై కీలక వ్యాఖ్యలు చేశాడు. ఈ సీజన్‌లో అశ్విన్ కేవలం రెండు వికెట్లను మాత్రమే పడగొట్టాడు. 'పరుగులు చేస్తున్నప్పుడు స్ట్రైకరేట్‌తో సంబంధం లేదని కేఎల్ రాహుల్ గతంలో చెప్పాడు. అది బ్యాటింగ్ గురించి. ఇప్పుడు అశ్విన్ విషయంలోనూ ఇదే వర్తిస్తుంది. అయితే, వికెట్లు తీసినప్పుడే అలా కుదురుతుంది. ఒకవేళ అతడి గణాంకాలు సరిగ్గా లేకపోతే కనీసం వచ్చే ఏడాది జరగబోయే వేలంలో తీసుకొనేందుకు ఎవరూ ఆసక్తి కూడా చూపరు. అన్‌సోల్డ్ మిగిలిపోవడం ఖాయం. ఏ జట్టైనా ఒక బౌలర్ నుంచి 25-30 పరుగులు కంటే ఎక్కువ ఇవ్వకుండా వికెట్లు తీయాలని కోరుకుంటుంది. అలా జరగకపోతే అతడిని తీసుకోవడం వృథాగానే భావిస్తుంది. ఇప్పుడున్న స్పిన్నర్లలో యుజ్వేంద్ర చాహల్, కుల్‌దీప్ యాదవ్ వికెట్లు తీస్తూ ఆకట్టుకుంటున్నారు. అశ్విన్ ఆఫ్ స్పిన్ వర్కౌట్ కావడం లేదు. ఎందుకు అతడు క్యారమ్ బౌలింగ్ చేయడం లేదు? గతంలో చాలాసార్లు దూస్రాలు సంధించి వికెట్లు పడగొట్టాడు. తన బౌలింగ్‌పై నమ్మకం సన్నగిల్లినప్పుడే ఇలాంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. నేనే మెంటార్ అయి ఉంటే నా జట్టులో ఎవరైనా వికెట్లు తీయడం కంటే పరుగులను నియంత్రించాలనుకుంటే మాత్రం వారికి మళ్లీ జట్టులో అవకాశం కల్పించను'' అని సెహ్వాగ్ వ్యాఖ్యానించాడు.



రీల్

## నాగ చైతన్య సరసన పూజా హెగ్డే ?

అక్కినేని నాగ చైతన్య హీరోగా సాయి పల్లవి హీరోయిన్‌గా చందూ మొండేటి డైరెక్షన్‌లో చేస్తున్న భారీ చిత్రం తండేల్. ఈ చిత్రం ఈ ఏడాది డిసెంబర్ 20న రిలీజ్ కాబోతుంది. ఐతే, ఈ సినిమా నిర్మాణంలో ఉండగానే, చైతు విరూపాక్ష సినిమాతో పేరు తెచ్చుకున్న కార్తీక్ దండుతో మరో ప్రాజెక్ట్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఈ ప్రాజెక్ట్ కి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో రానుంది. ఐతే, పూజా హెగ్డే ఈ చిత్రంలో నాగ చైతన్యతో కలిసి నటించబోతోంది. కాకపోతే, పూజా హెగ్డే ఈ చిత్రంలో నటిస్తోంది అని ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. అక్టోబర్ నుంచి ఈ సినిమా చిత్రీకరణను ప్రారంభించే అవకాశం ఉంది. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర నిర్మించబోతుంది. ఈ ప్రాజెక్ట్ కి సంబంధించిన మరిన్ని అప్ డేట్ ల కోసం మా సైట్ ను చూస్తూనే ఉండండి.

## దాదాసాహెబ్‌ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్‌కు "మా ఊరి పొలిమేర-2"




మా ఊరి పొలిమేర చిత్రం ఓటిటిలో రిలీజ్ అయ్యి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ చిత్రంకి వచ్చిన రెస్పాన్స్‌తో మేకర్స్ మా ఊరి పొలిమేర 2 చిత్రాన్ని తెరకెక్కించి, గతేడాది థియేటర్లలో విడుదల చేశారు. ఈ చిత్రం భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. సత్యం రాజేష్, కామాక్షి భాస్కర్ల, దేవియాని శర్మ, గెటప్ శ్రీను ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా మళ్లీ అందరి దృష్టిలో పడింది. ఏప్రిల్ 30, 2024న భారతదేశంలోని న్యూఢిల్లీలో జరగనున్న ప్రతిష్టాత్మకమైన 14వ దాదాసాహెబ్‌ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్ 2024లో ఈ చిత్రం అధికారికంగా ఎంపిక చేయబడింది. ఈ చిత్రంకి దక్కిన గౌరవం పట్ల చిత్ర యూనిట్ సంతోషం వ్యక్తం చేస్తోంది. అనిల్ విశ్వనాథ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంను శ్రీ కృష్ణ క్రియేషన్స్ బ్యానర్పై గౌర్ కృష్ణ నిర్మించారు. గ్యాని సంగీత దర్శకుడుగా వ్యవహరిస్తున్నారు. బాలాదిత్య, చిత్రం శీను, రవివర్మ, రాకేందు మౌళి మరియు సాహితీ దాసరి ఇందులో కీలక పాత్రల్లో నటించారు.



## కన్నప్ప కోసం తమన్నా స్పెషల్ సాంగ్ ?

మంచు విష్ణు తాజాగా చేస్తున్న సినిమా కన్నప్ప. పాన్ ఇండియా సినిమాగా రాబోతున్న ఈ చిత్రం కోసం విష్ణు కఠినంగా కష్టపడుతున్నాడు. ఐతే, ఈ చిత్రంలో ఓ స్పెషల్ సాంగ్ కూడా ఉంటుందట. ఇప్పుడు ఈ సాంగ్ కోసం హీరోయిన్ తమన్నాను తీసుకోబోతున్నారని తెలుస్తోంది. 'జైలర్'లో కూడా తమన్నా స్పెషల్ సాంగ్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మంచు విష్ణు సరసన కూడా తమన్నా స్పెషల్ సాంగ్ చేయబోతుంది. ఐతే, ఈ వార్త పై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు.అన్నట్టు భక్త కన్నప్పలో మలయాళ స్టార్ హీరో మోహన్ లాల్ ఓ కీలక పాత్ర చేయనున్నాడు. ఆదివాసీ తెగకు సంబంధించిన ఒక పాత్రలో మోహన్లాల్ మెరవనున్నాడు. అలాగే, బాలీవుడ్ స్టార్ నటుడు అక్షయ్ కుమార్ కూడా నటిస్తున్నాడు. అలాగే, ఈ సినిమాలో మరిన్ని స్టార్స్ లు ఉంటాయట. ముఖ్యంగా చాలా మంది స్టార్స్ పేర్లు కూడా ఈ సినిమాలో యాడ్ కాబోతున్నాయి అని తెలుస్తుంది.

## కోటాలో నీట్ విద్యార్థి ఆత్మహత్య!

### సిట్ బృందంతో దర్యాప్తుకు పేరెంట్స్ డిమాండ్

**కోటా :** రాజస్థాన్‌లో పోటీ పరీక్షల కోచింగ్‌లకు కేంద్రంగా, విద్యార్థుల ఆత్మహత్యలకు నిలయంగా ప్రసిద్ధి చెందిన కోటాలో మరో విద్యార్థి సోమవారం ఆత్మహత్య చేసుకున్నాడు. హాస్టల్ గదిలోని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని విద్యార్థి మరణించినట్లు పోలీసులు చెప్పారు. ఈ విద్యార్థిని హర్యానాకు చెందిన సుమిత్ పాంచల్‌గా గుర్తించారు. రోహ్‌తక్ ప్రాంతం నుండి వచ్చిన సుమిత్ కోటి ఆశలతో నీట్ పరీక్షలకు సన్నద్ధమయ్యాడు. ఏడాది కాలం నుండీ కోటాలోనే కోచింగ్ సెంటర్‌లో సుమిత్ శిక్షణ పొందాడు. కోటాలో గత ఏడాదిలో కోటాలో 26 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోగా, ఈ ఏడాది జనవరి నుండీ ఇప్పటివరకూ ఎనిమిది మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని పోలీసులు చెప్పారు. ఐతే సుమిత్ తల్లితండ్రులు ఇది ముమ్మాటికీ హత్యేనని, తమ కుమారుడి మరణంపై సిట్ బృందాన్ని ఏర్పాటు చేసి సమగ్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. తన కుమారుడికి ఆత్మహత్య చేసుకునే గుణం లేదని, అతడు ధైర్యవంతుడని, ఇది ముమ్మాటికీ హత్యేననీ సుమిత్ తండ్రి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమిత్ చదువులో ఎప్పుడూ ముందంజలో ఉంటాడని ఆయన తాను టాప్ టెన్ ర్యాంకులోనేఉంటానని అతడు ఎంతో ధీమాతో ఉంటాడనీ మృతుడి బాబాయ్ సురేంద్ర పాంచల్ చెబుతున్నారు. గుర్తుతెలియని వ్యక్తులపై హత్య కేసు నమోదు చేయాలని తల్లితండ్రులు పోలీసులను డిమాండ్ చేశారు. ఐతే ఈ విషయంలో నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి దోషులను అరెస్టు చేయాలని కోరారు. తల్లితండ్రుల విజ్ఞప్తి మేరకు అధికారులు ఒక మెడికల్ బోర్డు ఏర్పాటు చేశారు. వారి సలహాల మేరకు శవపరీక్షలు జరిపించామని అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ కప్తాన్ చెప్పారు. పోస్టుమార్టం అనంతరం విద్యార్థి మృతదేహాన్ని తల్లితండ్రులకు స్వాధీనం చేశారు. సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు ముందే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడని, సిబ్బంది తర్వాత అతడి మృతదేహాన్ని కనుగొన్నారనీ కప్తాన్ చెప్పారు. సుమిత్ పాంచల్ మృతదేహం సీలింగ్ ఫ్యాన్‌కు వేలాడుతుండగా హాస్టల్ సిబ్బంది చూశారని చెప్పారు. ఐతే తమ కుమారుడి మెడపై లోతైన గాయాలు ఉన్నాయనీ, ఇది తాడు వల్ల జరిగిందికాదనీ తల్లితండ్రులు చెబుతున్నారు.

## మూడవ విడతలో మహిళా అభ్యర్థులు 9 శాతమే

### 18 శాతం మంది అభ్యర్థులపై క్రిమినల్ కేసులు

**న్యూఢిల్లీ :** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఇప్పటి వరకు రెండు దశల్లో పోలింగ్ ముగిసింది. మే 7వ తేదీన మూడవ విడత పోలింగ్ జరగనుంది. అయితే ఈ విడతలో 1352 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. అందులో 9 శాతం మంది మహిళలు ఉన్నారు. 18 శాతం మందిపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు ఎడిఆర్ ఒక నివేదికలో పేర్కొంది. అభ్యర్థులు నామినేషన్ వేసిన సమయంలో సమర్పించిన అఫిడవిట్లను అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఎడిఆర్) విశ్లేషించింది. ఏడుగురు అభ్యర్థులపై ముందస్తు నేరారోపణలు ఉన్నట్లు పేర్కొంది. 244 మందిపై నేరపూరిత కేసులు ఉండగా, ఐదుగురు హత్యారోపణలు ఎదుర్కొంటున్నారు. మరో 24 మందిపై హత్యాయత్నం కేసులు నమోదయ్యాయి. 38 మందిపై మహిళలపై నేరాలకు పాల్పడిన కేసులు ఉండగా, ఇంకో 17 మందిపై విద్వేషపూరిత ప్రసంగాలకు సంబంధించిన కేసులు దాఖలయ్యాయి. మూడవ విడత ఎన్నికల్లో బరిలో ఉన్న 1352 మంది అభ్యర్థుల నేరచరిత్రలతో పాటు సంపదను కూడా ఎడిఆర్ విశ్లేషించింది. వీరిలో 29 శాతం లేదా 392 మంది కోటీశ్వరులు. సగటున ఒక్కో అభ్యర్థి ఆస్తుల విలువ రూ. 5.66 కోట్లుగా ఉంది. మొదటి స్థానంలో నిలిచిన ముగ్గురు అభ్యర్థుల ఆస్తులు వందలాది కోట్లుగా ఉన్నాయి. వారిలో అత్యధికంగా ఒకరికి రూ. 1,361 కోట్ల ఆస్తులు ఉన్నాయి. అదే విధంగా విద్యార్హతలను కూడా ఎడిఆర్ విశ్లేషణ చేసింది. 47 శాతం లేదా 369 మంది అభ్యర్థుల విద్యార్హత 5-12 తరగతిగా ఉంది. 44 శాతం లేదా 591 మంది గ్రాడ్యుయేట్లు లేదా ఉన్నత విద్య అభ్యసించిన వారు ఉన్నారు. వయస్సు వారీగా పరిశీలిస్తే... 30 శాతం మంది లేదా 411 మంది అభ్యర్థులు 25-40 ఏళ్ల వయస్సుగల వారు కాగా, 53 శాతం లేదా 712 మంది 41-60 ఏళ్ల మధ్యవయస్కులు ఉన్నారు. అయితే కేవలం 9 శాతం లేదా 123 మంది మాత్రమే మహిళలు పోటీ చేస్తున్నారు.

# చెప్పకోడానికి ఏమీ లేకే గాంధీ కుటుంబంపై మోడీ దాడి

### మల్లికార్జున ఖర్గే విమర్శ



**గుర్మిత్‌కల్ (కర్ణాటక) :** పదేళ్ళ పాలనలో ఏమీ సాధించని ప్రధామంత్రి నరేంద్రమోడీ చెప్పకోవడానికి ప్రభుత్వ విజయాలు ఏమీ లేకపోవడంవల్లనే గాంధీ కుటుంబంపై విరుచుకుపడుతున్నారని కాంగ్రెస్‌పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. కర్ణాటక రాష్ట్రం యాద్గిరిజిల్లాలోని గుర్మిత్‌కల్ పట్టణంలో సోమవారం జరిగిన బహిరంగ సభలో మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ, ప్రధానమంత్రి తన పరిపాలనలో చెప్పకోవడానికి ఎలాంటి విజయాలూ లేవనీ అందుకే గాంధీ కుటుంబంపై విమర్శలు చేస్తూ, మోడీ పుట్టుకకు ముందూ పుట్టిన తర్వాత ఈ దేశంలో జరిగిన పరిణామాలు ఏమిటో అన్నీ దేశ ప్రజలకు బాగా తెలుసునని, ఐనాగానీ మోడీ జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రి, రాజీవ్‌గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాధీ...ఇలా వరసపెట్టి అందరిపైనా ఆరోపణలకు, అభాండాలకు దిగుతున్నారని అన్నారు. లోక్‌సభ తొలి విడత, రెండో విడత ఎన్నికల పోలింగ్‌లో కాంగ్రెస్‌పార్టీ ఆధిక్యం సాధించడంతో ఎటూ పాలుపోని నరేంద్రమోడీ దిక్కుతోచనిస్థితిలో గాంధీ కుటుంబాన్నే లక్ష్యంగా చేసుకున్నారని అన్నారు. కలబురగి లోక్‌సభ నియోజకవర్గం నుండీ ఖర్గే అల్లుడు రాధాకృష్ణ దొడ్డమణి పోటీ చేస్తున్నారు. మే ఏడవ తేదీన మూడో విడత ఈ నియోజకవర్గంలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఖర్గే ఇక్కడ బహిరంగ సభలో ప్రసంగించారు. "తీవ్ర నిరాశా నిస్పృహలకు గురైన నరేంద్రమోడీ, కాంగ్రెస్ పార్టీ అందరి ఆస్తులనూ తీసుకుపోయి ముస్లింలకు ధారాదత్తం చేస్తుందని మాట్లాడుతున్నారు. ఈ విషయం భారత రాజ్యాంగంలోగానీ, కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ప్రణాళికలోగానీ ఎక్కడా లిఖితపూర్వకంగా లేదు'' అని ఖర్గే స్పష్టం చేశారు. పేదలకు, అర్హులైనవారికి కావాల్సినవన్నీ ఇస్తామని మాత్రమే కాంగ్రెస్‌పార్టీ చెప్పిందితప్ప హిందూ-ముస్లిం అనేవిషయాలను కాంగ్రెస్ ఎన్నడూ మాట్లాడలేదని వివరణ ఇచ్చారు. కాంగ్రెస్‌పార్టీలోమాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ మొత్తం తన పరిపాలనా కాలంలో పేదల కోసమే భూ సంస్కరణలు, బ్యాంకుల జాతీయాకరణ, జీవిత భీమా సంస్థల జాతీయాకరణలు చేపట్టారనని ఖర్గే గుర్తు చేశారు. అదేవిధంగా కాంగ్రెస్‌కు చెందిన మరో మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ కూడా యుపిఎ ప్రభుత్వ హయాంలో గ్రామీణ వ్యవసాయ కూలీలకోసం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చారనిచెప్పారు. మరి నరేంద్రమోడీ దేశంలో ప్రజలకోసం ఇలాంటి పనులు ఏమైనా చేశారా? అని ఖర్గే ప్రశ్నించారు. కాంగ్రెస్‌పార్టీ ప్రజల కోసం ఆహార భద్రతా చట్టాని తెచ్చిందనీ, 35 కేజీల బియ్యం ఇచ్చిందనీ, తర్వాత మోడీ కోవిడ్ కాలంలో ఐదు కేజీలు అదనంగా ఇవ్వడం ప్రారంభించారనీ గుర్తు చేశారు. దేశంలో 80 కోట్ల మందికి తానే బియ్యం ఇచ్చానని ఆయన గొప్పలు చెప్పుకోవడం ప్రారంభించారని విమర్శించారు. "మేం ఆహార భద్రతా చట్టాన్ని తీసుకువచ్చాం గనుకనే మీరు బియ్యం ఇవ్వగలిగారు, ఈ విజయాన్ని ఎవ్వరూ లాక్కుపోలేరు, ఈ పని కాంగ్రెస్‌పార్టీ దేశంలో అధికారంలో ఉండగా సాధించింది'' అని ఖర్గే చెప్పారు. "దేశాన్ని బలోపేతం చేస్తామని మోడీ చెబుతున్నారు. మేం ఏమైనా దేశాన్ని బలహీన పరిచామా?మనమే పాకిస్థాన్ దేశాన్ని రెండుగా విభజించాం, మరి మీరు ఏం చేశారు?'' అని ప్రశ్నించారు. "మోడీ చాలా ఎక్కువ మాట్లాడతారు. తనకు 56 అంగుళాల ఛాతీ ఉందని చెప్పుకుంటారు. అంత ఛాతీ పెట్టుకుని మనం ఏ చేయగలం? మాకు మీరు చెప్పండి, పొట్టలు నింపడానికి మీ ప్రభుత్వం ఏం చేసింది? మా అందరికీ భోజనం పెట్టడంకోసం మీరు, మీ ప్రభుత్వం ఏం చేసింది?'' అని ఖర్గే ప్రశ్నించారు. "ఈనాడుధరలు పెరుగుతున్నాయి, అదే పేదలకు దేశంలో చాలా సమస్యగా, వేదన కలిగించే విషయంగా మారింది'' అని ఖర్గే అన్నారు.

## అమేథీ, రాయ్‌బరేలీలపై నిర్ణయాధికారం ఖర్గేకే

**న్యూఢిల్లీ :** అమేథీ, రాయ్‌బరేలీ నియోజకవర్గాల నుండి కాంగ్రెస్ అభ్యర్థులను నిర్ణయించే అధికారాన్ని ఎఐసిసి జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేకు ఎఐసిసి సెంట్రల్ ఎలక్షన్ కమిటీ (సిఇసి) అప్పగించింది. ఈ రెండు స్థానాల నుండి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలను పోటీలో పెట్టాలని అధిష్టానానికి ఉత్తర్‌ప్రదేశ్ కాంగ్రెస్ నేతలు విజ్ఞప్తి చేశారు. అమేథీ, రాయ్ బరేలీ నియోజకవర్గాల నుండి అభ్యర్థులను ఎప్పుడు ప్రకటిస్తారు? గాంధీ కుటుంబం బరిలో దిగుతుందా? అనే ప్రశ్నలకు ఎఐసిసి అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనాతే సమాధానమిస్తూ ఈ స్థానాలలో అభ్యర్థుల ఎంపిను పార్టీ అధ్యక్షునికి అప్పగించినట్లు వెల్లడించారు. తమ పార్టీలో ఇలాంటి నిర్ణయాలు ఇద్దరు వ్యక్తులు తలుపులు వేసుకొని నిర్ణయించబోరని, సిఇసి ఇప్పటికే తమ అభిప్రాయాలను వెల్లడించిందని, వాటిని పరిగణలోకి తీసుకొని పార్టీ అధ్యక్షులు ఆదేశాలకు అనుగుణంగా అభ్యర్థుల ప్రకటన ఉంటుందని సోమవారం నాడు న్యూఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సుప్రియా శ్రీనాతే వెల్లడించారు. అమేథీ, రాయ్‌బరేలీ నియోజకవర్గాలకు లోక్‌సభ ఎన్నికల ఐదవ దశలో మే 20న పోలింగ్ జరగనుంది.

## టీచర్ల నియామక కేసు...

## సుప్రీంలో దీదీ సర్కార్‌కు ఊరట

**న్యూఢిల్లీ :** టీచర్ల నియామక కుంభకోణం వ్యవహారంలో మమతా బెనర్జీ ప్రభుత్వానికి ఊరట లభించింది. బోధన, బోధనేతర సిబ్బంది నియామకాల కుంభకోణం కేసు పశ్చిమ బెంగాల్ రాజకీయాలను కుదిపేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వ అధికారుల పాత్రపై దర్యాప్తు చేయాలంటూ కలకత్తా హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఇటీవల ఈ కేసులో హైకోర్టు సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. 2016 నాటి స్టేట్ లెవల్ సెలక్షన్ టెస్ట్ (ఎస్‌ఎల్‌ఎస్‌టి) నియామక ప్రక్రియ చెల్లదని స్పష్టంచేసింది. ఆ పరీక్షతో జరిపిన నియామకాలను తక్షణమే రద్దు చేయాలని ఆదేశించింది. అంతేగాక, దీనికింద ఉద్యోగాలు సాధించిన టీచర్లు తమ వేతనాన్ని తిరిగి ఇచ్చేయాలని వెల్లడించింది. నాటి వ్యవహారంపై మరింత సమగ్ర దర్యాప్తు జరిపి మూడు నెలల్లోగా నివేదిక సమర్పించాలని సిబిఐకి ఆదేశాలు జారీ చేసింది. దీనిపై దీదీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఆ తీర్పును సవాల్ చేసింది. కోర్టు ఏకపక్షంగా ఆ నియామకాలను రద్దు చేసిందని తన పిటిషన్‌లో పేర్కొంది. దీనిపై విచారణ జరిపిన సుప్రీం.. 'రాష్ట్ర ప్రభుత్వంలోని అధికారులపై సిబిఐ దర్యాప్తునకు ఇచ్చిన ఆదేశాలపై స్టే విధిస్తున్నాం' అని తెలిపింది. ప్రభుత్వ ప్రాయోజిత, ఎయిడెడ్ పాఠశాలల్లో 9 నుంచి 12 తరగతులకు ఉపాధ్యాయులతో పాటు గ్రూప్ సి, గ్రూప్ డి స్టాఫ్ సిబ్బంది నియామకాల కోసం 2016లో బెంగాల్ సర్కారు రాష్ట్ర స్థాయి సెలక్షన్ పరీక్ష నిర్వహించింది. 24,650 ఖాళీల భర్తీ కోసం చేపట్టిన ఈ రిక్రూట్‌మెంట్ పరీక్షకు 23 లక్షల మందికి పైగా హాజరయ్యారు. అనంతరం ఇందులో ఎంపిక ప్రక్రియ చేపట్టి 25,753 మందికి అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేశారు. ఈ నియామక ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. దీనిపై దర్యాప్తు చేపట్టాలని న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలయ్యాయి.

# అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన, ఆర్థిక సర్వే

### కాంగ్రెస్ జాతీయనేత రాహుల్ గాంధీ



**పటాన్ :** తమ పార్టీ అధికారంలోకి వస్తే దళితులు, గిరిజనులు, అగ్రవర్ణ పేదలు, ఒబిసిల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు దేశవ్యాప్తంగా కుల, ఆర్థిక సర్వే నిర్వహిస్తామని కాంగ్రెస్ జాతీయనేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. పార్టీ లోక్‌సభ అభ్యర్థి చందన్‌జీ ఠాగూర్‌కు మద్దతుగా ఉత్తర గుజరాత్‌లోని పటాన్ పట్టణంలో సోమవారం నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో రాహుల్ పాల్గొని మాట్లాడారు. మళ్లీ అధికారంలోకి వస్తే బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రణాళికలను రచిస్తున్నాయని చెప్పారు. దేశ జనాభాలో 90 శాతం ఎస్‌సిలు, ఎస్‌టిలు, ఒబిసిలు ఉన్నారని, అయితే కార్పొరేట్, మీడియా (సెక్టార్లు), ప్రైవేటు ఆసుపత్రులు, ప్రైవేటు యూనివర్సిటీలు లేదా ప్రభుత్వంలో ఉన్నతాధికారుల్లో వారి ప్రాతినిధ్యాన్ని గుర్తించలేకపోతున్నారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే కుల, ఆర్థిక సర్వే చేపడుతామని రాహుల్ ఉద్ఘాటించారు. ఈ వర్గాలకు చెందిన రైతులుగా, కూలీలుగా, చిరు వ్యాపారులుగా లేక నిరుద్యోగులుగా పనిచేస్తున్నారని, కేంద్రంలో అధికారంలో ఉన్న 90 మంది ఐఎఎస్‌లలో ముగ్గురు మాత్రమే వెనుకబడిన తరగతులకు చెందిన వారని, వారికి కూడా అప్రాధాన్య పదవులు ఇచ్చారని మండిపడ్డారు. బిజెపి తన పదేళ్ల పాలనలో దేశంలో సంపద అసమానతలను తీసుకువచ్చిందన్నారు. జనాభాలో 70 శాతం మంది వద్ద ఉన్న సంపద కేవలం 22 మంది వద్దే ఉందన్నారు. దళితులు, ఒబిసిలు, గిరిజనులతో పాటు అగ్రవర్ణ పేదలు ఎంతమంది ఉన్నారు, వారి పరిస్థితులను తెలుసుకోవాలంటే కులగణన, ఆర్థిక సర్వే చేయడం ఒక్కటే పరిష్కారమని రాహుల్ చెప్పారు. సర్వే తర్వాత భారతదేశం జనాభాలో ప్రతి ఒక్కరి నిష్పత్తి, వారి భాగస్వామ్య వివరాలు, వారి వద్ద ఉన్న సంపద, వారు పనిచేస్తున్న సంస్థల గురించి వివరాలు తెలుస్తాయన్నారు. ఆర్‌ఎస్‌ఎస్, బిజెపిలపై విరుచుకుపడిన రాహుల్, పాలక ప్రభుత్వం రిజర్వేషన్‌ల వ్యవస్థకు విరుద్ధమని, రాజ్యాంగాన్ని కూడా మార్చాలని చూస్తున్నదన్నారు.

పేదలు, అణగారిన వర్గాల వారికి రక్షణ కల్పించే రాజ్యాంగాన్ని మారుస్తామని బిజెపి నేతలు చెబుతున్నారు. సంపద, అధికారం, సహజ వనరులను 22-25 మంది మాత్రమే తమ ఆధీనంలోకి తీసుకోవాలని ప్రధాని నరేంద్ర మోడీ కోరుకుంటున్నారని దుయ్యబట్టారు. వారి పదేళ్ల పాలనలో అదే జరిగిందన్నారు. వారికి మాత్రమే రూ. 16 లక్షల కోట్లు మాఫీ చేశారని, కానీ రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయడానికి నిరాకరించారన్నారు. భారతదేశంలో కేవలం 1 శాతం జనాభా 40 శాతం సంపదను నియంత్రిస్తుందని, రైతులు, పేదలకు ప్రయోజనకరమైన పథకాలను రద్దు చేయాలని బిజెపి యత్నిస్తోందన్నారు. ఎలాంటి అన్యాయం జరగకుండా సంపద, అధికారాన్ని పంచాలని కాంగ్రెస్ కోరుకుంటుందోని, దళితులు, పేదలు, గిరిజనులు, వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్ కల్పిస్తామని హామీనిస్తున్నామన్నారు.